ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 24-7-2019 బుధవారం సిటీ సంపుటి 45 సంచిక 345

రూ. 6-50. పేజీలు 14+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

పుర సవరణ

- పురపాలక ఎన్నికల తేదీలపై సర్కారుకు అధికారమేంటి?: గవర్నర్ అభ్యంతరం
- కొత్త చట్టంలోని నిబంధన మార్చాలని సూచన
- సవరించి ఆర్డినెన్స్ జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఈనాడు, హైదరాబాద్: పురపాలక ఎన్నికల తేదీలను నిర్ణయించే అధికారం రాష్ట్ర ఎన్నికల సంఘానికే ఉంటుంది. ఈ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి కల్పిస్తూ రూపొందించిన కొత్త పురపాలక బిల్లుకు గవర్నర్ నరసింహన్ ఆమోదం తెలిపారు. ఆయన సూచనను పరిగణలోకి తీసుకొని సవరణ చేస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. దీంతో కొత్త పురపాలక చట్టం-2019 అమల్లోకి వచ్చింది. చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విభిన్న వార్డుల ప్రక్రియను ప్రారంభించనుంది. ఈ కొత్త చట్టం ప్రకారమే పురపాలక ఎన్నికలు జరుగుతాయి. పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం కొత్త పురపాలక చట్టం తెచ్చేందుకు హడావుడిగా తెలిసింది. ఉప ఎన్నికలకు ఆమోదం తెలపడంతో బిల్లును గవర్నర్ ఆమోదానికి పంపింది. పరిశీలించిన గవర్నర్, న్యాయనిపుణుల సలహాలు తీసుకున్నారు. ...మిగతా 2లో

చకచకా పరిణామాలు

రాజ్‌భవన్‌లో గవర్నర్ కొత్త పురపాలక బిల్లులో సవరణను సూచించిన సమాచారం ముఖ్యమంత్రికి అందగా ఆయన పరిస్థితిని సమీక్షించినట్లు తెలిసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోషి, పురపాలక ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్, న్యాయశాఖ కార్యదర్శి నిరంజన్‌రావు ఇతర ఉన్నతాధికారులతో హోంలో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్త చట్టం మేరకే పురపాలక ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్లు ఇప్పటికే సీఎం ప్రకటించిన దృష్ట్యా తిరిగి చట్టసభలను సమావేశపరచి గవర్నర్ సూచనల ప్రకారం బిల్లును సవరించడానికి సమయం లేదు. ఈ పరిస్థితుల్లో స్వల్ప సవరణతో ఆర్డినెన్స్ జారీకి ప్రభుత్వం మొగ్గుచూపినట్లు తెలుస్తోంది.

సభలో విచారంలో మునిగిపోయిన కుమారస్వామి

కూటమికి ఓటమి

కర్ణాటకలో కుప్పకూలిన కుమారస్వామి సర్కారు

- ఓటింగ్‌లో సభ విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి
- 'ఆపరేషన్ కమల' విజయవంతం
- ముగిసిన కర్ణాటకం

హాజరైన సభ్యులు	204
సర్కారుకు వ్యతిరేకం	105
సర్కారుకు అనుకూలం	99

కర్ణాటకలో కొద్దిరోజులుగా సాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తాత్కాలికంగా తెరపడింది. కుమారస్వామి నేతృత్వంలోని జేడీఎస్ - కాంగ్రెస్ సంకీర్ణ సర్కారు కుప్పకూలింది. అనేక నాటకీయ పరిణామాల మధ్య నాలుగు రోజులుగా వాయిదా పడుతున్న విశ్వాసపరీక్షకు ఎట్టకేలకు మంగళవారం ముహూర్తం కుదిరింది. సభ విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి రాజీనామా చేశారు. మొత్తం మీద 'ఆపరేషన్ కమల' విజయవంతమైంది. కుమార సర్కారును కూలదోసి అసమ్మతి నేతలు పంతం నెగ్గించుకున్నారు. 6లో

సుందిళ్ల బ్యారేజీలోకి

0.5 టీఎంసీల నీరు

- మోతెక్కిస్తున్న కన్నెపల్లి.. అన్నారం పంపులు
- త్వరలోనే ఎల్లంపల్లికి నీటి ఎత్తిపోత

ఈనాడు, హైదరాబాద్: మంథని గ్రామీణం, మంథని, కాళేశ్వరం, మహదేవపూర్, సూర్యాపేట: కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు జలాశయాలు క్రమంగా జలకళను సంతరించుకుంటున్నాయి. ప్రాణహిత నది నుంచి వస్తున్న నీటితో మేడిగడ్డ బ్యారేజీ తలుపులస్తోంది. దీంతో కన్నెపల్లి పంపులను పూర్తి సామర్థ్యం మేరకు నడుపుతున్నారు. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 16.17 టీఎంసీలకు గాను ప్రస్తుతం 7 టీఎంసీలు చేరుకున్నాయి. బ్యారేజీ సమీపంలోని కన్నెపల్లి పంపుహౌస్ పదు పంపుల ద్వారా అన్నారం బ్యారేజీకి నీటిని ఎత్తిపోస్తున్నారు. 1, 2, 3, 4, 6 పంపుల నుంచి రోజుకు 11,500 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. మంగళవారం రెండో పంపును ఆటోమేషన్ ప్రక్రియలో భాగంగా గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. ఇప్పటికే పదో పంపు ఆటోమేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ...మిగతా 2లో

ట్రంప్ వ్యాఖ్యలపై దద్దరిల్లిన పార్లమెంట్

- కశ్మీర్ విషయంలో మూడో పక్షం జోక్యమేంటని విపక్షాల నిలదీత
- అమెరికా అధ్యక్షుడితో ఏం మాట్లాడారో మోదీ వివరణ ఇవ్వాలని పట్టు
- ఉభయ సభల నుంచి వాకౌట్
- తాజా పరిణామాలతో ట్రంప్ సర్కారు నష్ట నివారణ చర్యలు
- కశ్మీర్ ద్వైపాక్షిక అంశమేనని సృష్టీకరణ

2లో

ఐటీ రిటర్నుల గడువు పొడిగింపు

దిల్లీ: వ్యక్తిగత ఆదాయపు పన్ను మదింపు(ఐటీఆర్) పత్రాల దాఖలు గడువును కేంద్ర ప్రభుత్వం మరో నెల వరకు పొడిగించింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను ఐటీఆర్ పత్రాలను ఆగస్టు 31వ తేదీ వరకు సమర్పించవచ్చునని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. వ్యక్తులు, పన్నులు చెల్లించే ఉద్యోగులు, ఖాతాల ఆడిటింగ్ అవసరంలేని సంస్థలకు ఐటీఆర్‌లను దాఖలు చేయటానికి తొలుత విధించిన గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తుంది. గడువును పొడిగించాలనే డిమాండ్ష పన్నుదారులతో కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) తదనుగుణంగా నిర్ణయం తీసుకుంది.

కొద్దిరోజులు ఇన్‌ఛార్జి ఉపకులపతులే!

వీసీలకు పదవీ కాలం పొడిగింపు లేనట్లే 2లో

బాలరాజు భలే *గడుసు*వాడు

అన్నదాతకు అండగా 'స్కూటర్ యంత్రం' తయారీ

పాత స్కూటర్ ఇంజిన్, ఇతర ఇనుప పరికరాలతో అన్నదాతలకు అండగా ఉండే ఓ యంత్రాన్ని రూపొందించాడు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లికి చెందిన గడుసు బాలరాజు. దానికి మూడు నాగళ్లు, పలుగు వెట్టుకునే విధంగా తయారు చేశారు. ఈ యంత్రంతో పొలం దున్నుకోవడంతోపాటు సాళ్ల మధ్య కలుపు సైతం సులభంగా తీసుకోవచ్చని ఆయన వివరించారు. యంత్రం తయారీకి సుమారు రూ.20 వేలు ఖర్చవుతుందని చెప్పారు. నలుగురు కూలీలు చేసే పనిని ఈ యంత్రంతో ఒక్కరే చేసుకోవచ్చని పలువురు రైతులు తెలిపారు.

-స్నూడుడే, ఇబ్రహీంపట్నం

ప్రపంచ పర్యావరణ, నీటి సదస్సుకు కేటీఆర్‌కు ఆహ్వానం

- వచ్చే ఏడాది మే 17 నుంచి 21 వరకు అమెరికాలో నిర్వహణ 11లో

గ్రామీణ వైద్యాన్ని బలోపేతం చేయండి

- వైద్య మంత్రి ఈటల ఆదేశాలు
- జాతీయ ఆరోగ్య మిషన్ పథకాలపై సమీక్ష 11లో

రాయితీపై విద్యుత్ వాహనాలు

ఈఈఎస్ఎల్ ద్వారా 8 రాష్ట్రాల్లో 'ఈ-మొబిలిటీ' పథకం

- 10 వేల విద్యుత్ వాహనాలు రాయితీపై అద్దెకు
- ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు నెలకు రూ.22,500 అద్దెకు ఈ-కారు

విద్యుత్ కారు

ఈనాడు, హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు లక్ష్యంగా విద్యుత్ వాహనాలు దూసుకొస్తున్నాయి. వీటి తయారీని ఇప్పటికే దేశంలో అనేక కంపెనీలు చేపడుతున్నాయి. వీటిని రోడ్లపై ప్రభుత్వ సంస్థల ద్వారా వినియోగిస్తే సాధారణ ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని కేంద్రం కొత్త కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చింది. ...మిగతా 2లో

ఇదీ సంగతి!

మోదీజీ, కశ్మీరు సమస్యను పరిష్కరించేవా!

మొక్కే కదానని పీకేస్తే..

జరిమానా, జైలు

- నిబంధనలకు అటవీశాఖ పదును

ఈనాడు-హైదరాబాద్: హరితహారంలో భాగంగా నాటుతున్న మొక్కల సంరక్షణకు, చెట్లను కాపాడేందుకు అటవీశాఖ నిబంధనల అస్త్రాలకు పదును పెడుతోంది. మొక్కలు పీకేసినా, చెట్లను అనుమతి లేకుండా నరికినా కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. హరితహారంలో నాటే మొక్కల సంఖ్య కంటే వాటి సంరక్షణపై ఎక్కువ దృష్టి పెట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో.. నిబంధనల అమలుపై ప్రత్యేకదృష్టి ...మిగతా 2లో

వేధింపు అల్లుళ్ల పాస్‌పోర్టు రద్దు!

- రాష్ట్రవ్యాప్తంగా కేసుల వివరాల సేకరణ
- చర్యలు ప్రారంభించిన మహిళా భద్రతా విభాగం

ఈనాడు, హైదరాబాద్: వేధింపులకు పాల్పడే విదేశీ అల్లుళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు మహిళా భద్రతా విభాగం దృష్టి సారించింది. ఇందులో భాగంగా వారిపై నమోదైన కేసుల వివరాలతో భారత విదేశాంగ మంత్రిత్వశాఖను సంప్రదించి పాస్‌పోర్టులు రద్దు ...మిగతా 2లో

దద్దరిల్లిన పార్లమెంట్

ట్రంప్ వ్యాఖ్యలపై విపక్షాల నిరసన

దిల్లీ

కశ్మీర్ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మంగళవారం పార్లమెంటు ఉభయ సభలు దద్దరిల్లాయి. అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్... పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి సోమవారం వాషింగ్టన్‌లో అత్యంత వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "ఇటీవల జపాన్‌లో జీ-20 సదస్సు సందర్భంగా మోదీ నన్ను కలిశారు. కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం వహించాలని ఆడిగారు. ఉభయ దేశాలు కోరితే నేను అందుకు సిద్ధం. నేను ఏడైనా సాయం చేయగలనంటే చేస్తాను" అని అన్నారు. విషయం తెలియగానే భారతలో రగడ మొదలైంది. ఇది పూర్తిగా భారత్-పాకిస్థాన్‌లకు సంబంధించిన అంశమని, ఉభయ పక్షాల చర్చలు, సంప్రదింపుల ద్వారా దీన్ని పరిష్కరించుకోవాల్సిన ప్రజల ఆకాంక్ష అని కాంగ్రెస్ తదితర విపక్షాలు గొంతెత్తాయి. ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని ప్రధాని కోరలేదని ఖతిలమని, దీనికి మోదీ సమాధానం చెప్పాల్సిందేనని పట్టుబట్టాయి. దీంతో విపక్షాల ఆరోపణలను ఖండిస్తూ రాత్రి వేళ విదేశాంగశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. పాకిస్థాన్‌తో ఉన్న విభాదాలన్నింటిని ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న దృఢమైన వైఖరినే తమ ప్రభుత్వమూ కొనసాగిస్తుందని అందులో స్పష్టం చేసింది. అయితే దీనికి విపక్షాలు సంతృప్తి చెందలేదు. 'బలహీనమైన' విదేశీ వ్యవహారాలశాఖ సమాధానం సంతృప్తికరంగా లేదని, ట్రంప్‌తో ఏం మాట్లాడారన్నది ప్రధాని మోదీయే జాతికి స్పష్టం చేయాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ట్రంప్ చెప్పింది నిజమైతే.. భారత ప్రయోజనాలనూ, 1972 శిమ్లా ఒప్పందాన్నీ మోదీ మోసగించినట్లేనని యయ్యబట్టారు.

రెండు చోట్లా అదే రగడ

పార్లమెంటు ఉభయ సభలు మంగళవారం ప్రారంభం కాగానే ట్రంప్ వ్యాఖ్యలను విపక్షాలు ప్రస్తావించాయి. లోక్‌సభలో కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాల సభ్యులు నుంచొని మోదీ సమాధానం చెప్పాలంటూ నినాదాలు చేశారు. శూన్య గంట లోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ సభ్యుడు మనీశ్ తివారి, అన్నాడీఎంకే సభ్యుడు టి.ఆర్.బాలు మాట్లాడుతూ... మధ్యవర్తిత్వం వహించాలని మోదీ కోరినట్టు ట్రంప్ చెప్పినందున దీనికి ప్రధానే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి జయ్‌శంకర్ ప్రకటన చేసేందుకు ప్రయత్నిస్తుండగా విపక్షాలన్నీ అడ్డంతరం తెలిపాయి. "మధ్యవర్తిత్వం వహించాలని ట్రంప్‌ను మోదీ అసలు అడగనే లేదు. కశ్మీర్ విషయంలో మూడో పక్షం జోక్యానికి తావులేదు" అని మంత్రి స్పష్టం చేశారు.

తెదేపా, వైకాపా, తెరాస, బిజద మినహా...

రాజ్యసభలోనూ అధికార, విపక్షాల నడుమ మాటల తూటాలు పేలాయి. దీంతో ఛైర్మన్ వెంకయ్యనాయుడు పలుమార్లు సభను వాయిదా వేశారు. కశ్మీర్ విషయంలో జోక్యం చేసుకోవాలని మోదీ అసలు ట్రంప్‌ను అడగనే లేదని మంత్రి జయ్‌శంకర్ సమాధానమిచ్చినా విపక్షాలు శాంతించలేదు. తెదేపా, వైకాపా, తెరాస, బీజద సభ్యులు మినహా మిగతా విపక్ష సభ్యులంతా సభ నుంచి వాకౌట్ చేశారు.

ఆజాద్‌తో మంతనాలు

మరోవైపు ప్రతిపక్ష నేతలంతా రాజ్యసభ విపక్ష నేత గులాంనబీ ఆజాద్ ఛాంబర్‌లో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ ఉభయ సభలకూ వచ్చి ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. సీపీఐ, ఎన్సీ, ఆప్ నేతలు డి.రాజా, రాంగోపాల్ యాదవ్, సంజయ్‌సింగ్ తదితరులతో కలిసి ఆజాద్ మాట్లాడుతూ... ప్రధాని చెప్పే 'కథ'ను నమ్ముదానికి తాము సిద్ధంగా ఉన్నామని, అయితే ముందు ఆయన సభకు వచ్చి వివరణ ఇవ్వాల్సారు. కశ్మీర్ ముమ్మాటికి ద్వైపాక్షిక వ్యవహారమని, మధ్యవర్తిత్వం వహించాలని మోదీ కోరినట్టు పాక్ ప్రధానికి ట్రంప్ చెప్పి ఉండరని భావిస్తున్నామన్నారు. మూడో పక్షం జోక్యానికి తావులేదన్న ప్రభుత్వ వైఖరిని స్పాగతిస్తున్నామని, అయితే ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని ఎందుకు మౌనం వహిస్తున్నారని

కాంగ్రెస్ పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి రజ్‌దీప్ సూర్జేవాలా ప్రశ్నించారు. భారత ప్రధాని పార్లమెంటుకు వచ్చి ట్రంప్ వ్యాఖ్యలపై దేశానికి వివరణ ఇవ్వాలని తృణమూల్ ఎంపీ డెరెక్ ఓబ్రియన్ డిమాండ్ చేశారు. మోదీ నిజం చెబుతున్నారో, ట్రంప్ నిజం చెబుతున్నారో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కోరారు.

విపక్షాల వైఖరి అనుచితం: భాజపా

విపక్షాల విమర్శలను కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్ తిప్పికొట్టారు. ట్రంప్ వ్యాఖ్యల పట్ల మంత్రి జయ్‌శంకర్ విస్పష్టమైన సమాధానం ఇచ్చిన తర్వాత కూడా విపక్షాలు అనుచితంగా, బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయన్నారు.

సత్రాలు పట్టుపని సోనియా సాయం...

ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభలో యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ మాట్లాడకపోయినా... ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు అవసరమైన పత్రాలను మాత్రం ఆమె ఓ పోర్టరులో సిద్ధం చేసుకుని మంగళవారం సభకు తీసుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారి మాట్లాడుతున్నపుడు... తన వద్దనున్న ఓ పత్రాన్ని ఆయనకు ఇచ్చారు. అందులో ఉన్న ట్రంప్ వ్యాఖ్యలను తివారి యథాతథంగా చదివారు. అనంతరం ఆ కాగితాన్ని మళ్లీ సోనియాగాంధీకి ఇవ్వగా... ఆమె దాన్ని ఆత్మంత జాగ్రత్తగా మళ్లీ పోర్టరులో సర్దిపెట్టుకున్నారు.

ఆప్యాయించిన ఎన్సీ, పీడీపీ

ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రతిపాదనను హుర్రియత్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు మీర్వాయిజ్ ఉమర్ ఫరూఖ్ స్వాగతించారు. కశ్మీర్ సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం కనుగొనాలన్నదే తమ చిరకాల అభిమతమన్నారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొల్పేందుకు ఉభయ దేశాలు ఈ మధ్యవర్తిత్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తి అన్నారు.

మోదీ చిత్తశుద్ధికి నిదర్శనం: ఫరూక్

శ్రీనగర్: కశ్మీర్ వివాద పరిష్కారం కోసం ప్రధాని మోదీ మధ్యవర్తిత్వం కోరడం స్వాగతించదగిన విషయమని నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్ల అన్నారు. దీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్యను పరిష్కరించేందుకు మోదీ చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు ఇది నిదర్శనమంటూ ఆయన్ను అభినందించారు. భారత్, పాక్ శత్రుత్వాన్ని పక్కనపెట్టాల్సిన సమయం వచ్చేసిందన్నారు. కశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం జరపాల్సిందిగా మోదీ కోరారని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఫరూక్ ఈ మేరకు స్పందించారు.

ద్వైపాక్షిక చర్చలతో పరిష్కారం కల్ల

వాషింగ్టన్‌లో సోమవారం ట్రంప్ - ఇమ్రాన్‌ల భేటీ

- కశ్మీర్‌పై ట్రంప్ ప్రకటనను స్వాగతిస్తున్నా: ఇమ్రాన్ ఖాన్

వాషింగ్టన్: కశ్మీర్ వివాదంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనను పాకిస్థాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ స్వాగతించారు. భారత్, పాక్ ద్వైపాక్షిక చర్చలతో కశ్మీర్ సమస్యకు పరిష్కారం దొరికే అవకాశాలు లేనే లేవని పేర్కొన్నారు. 70 ఏళ్లుగా ఉపఖండాన్ని పీడిస్తున్న ఆ వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించగల సామర్థ్యం శక్తిమంతమైన అమెరికా అధ్యక్షుడికి మాత్రమే ఉందన్నారు. వాషింగ్టన్‌లో మంగళవారం ఓ వార్తాసంస్థతో ఇమ్రాన్ మాట్లాడారు. "పాక్ అధ్యక్షుడిగా ముషారఫ్, భారత ప్రధానిగా వాజ్‌పేయీ ఉన్నప్పుడు కశ్మీర్ సమస్య పరిష్కారానికి చాలా దగ్గరగా వచ్చాం. ఆ తర్వాత మళ్లీ ఆలాంటి సానుకూల పరిస్థితులు ఖనిపించలేదు. భారత్ చర్చలకు రావాలి, ఆ చర్చల్లో అమెరికా కీలక భూమిక పోషించగలదు. ట్రంప్ ఆ పని చేయగలరు" అని ఇమ్రాన్ పేర్కొన్నారు. భారత్ ఆణ్వాయుధాలను వదిలేస్తే తాము కూడా ఆణ్వాస్త్రాలను తుడ్చిపెడతామని ఆయన తెలిపారు. ట్రంప్ ప్రకటనపై భారత్ స్పందన తనకు ఆశ్చర్యం కలిగించిందని ఇమ్రాన్ ట్విటర్‌లో పేర్కొన్నారు.

భారత్‌కు అమెరికా చట్టసభ సభ్యుల మద్దతు

వాషింగ్టన్: ట్రంప్ వ్యాఖ్యలను అమెరికాలో పలువురు చట్టసభ సభ్యులు ఖండించారు. భారత్ తమ మిత్రదేశమని ప్రకటించారు. డెమొక్రటిక్ పార్టీ కీలక నేత బ్రాడ్ షెర్మాన్ ఏకంగా ట్రంప్ వ్యాఖ్యలపై భారత రాయబారికి క్షమాపణలు తెలిపారు. "కశ్మీర్ వివాదంలో తృతీయ పక్షం జోక్యానికి భారత్ వ్యతిరేకమని దక్షిణాసియాలో విదేశాంగ విధానం గురించి అవగాహన ఉన్నవారందరికీ తెలుసు. మోదీ మధ్యవర్తిత్వాన్ని కోరలేదని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఫరూక్ ఈ మేరకు స్పందించారు.

ట్రంప్ వ్యాఖ్యలపై మాజీ దౌత్యవేత్తల ఆందోళన

వాషింగ్టన్: ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలతో భారత్-అమెరికా సంబంధాలు దెబ్బతినే ముప్పందని పలువురు మాజీ దౌత్యవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కశ్మీర్ విషయంలో ట్రంప్ సరైన అవగాహన లేకుండా మాట్లాడారని అమెరికా విదేశాంగ శాఖ మాజీ దౌత్యవేత్త అల్రిచ్ ఏరోస్ పేర్కొన్నారు. "ట్రంప్ సరైన సన్నద్ధత లేకుండా సమావేశాలకు హజరవుతున్నారు. ఏది తోస్తే అది మాట్లాడుతున్నారు. దౌత్యపరమైన వ్యవహారాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. సరైన భావ వాదాలి. వాస్తవాలను పక్కికరించకూడదు. కానీ అవేమీ ట్రంప్ ఈరోజు పాటించలేదు" అని అమె వ్యాఖ్యానించారు. 'భారత్‌తో సంబంధాలు ట్రంప్ చాలా నష్టం చేశారు. కశ్మీర్, ఆఫ్గానిస్థాన్ విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు సరికావు' అని భారత్‌లో అమెరికా మాజీ రాయబారి రిచర్డ్ వర్మ అన్నారు. అమెరికాలో పాకిస్థాన్ మాజీ రాయబారి హుస్సేన్ హక్కాని స్పందిస్తూ.. "ఆఫ్గాన్ విషయంలో ఒప్పందం కోసం పాక్ సహాయాన్ని ట్రంప్ కోరుకుంటున్నారు. అదే జీవలో పాకిస్థాన్ కూడా కశ్మీర్ విషయంలో తన సహాయం కోరుకుంటున్నట్లు ఆయన భ్రమపడుతున్నారు" అని పేర్కొన్నారు.

అఫ్గాన్‌ను పూర్తిగా తుడిచిపెట్టేయగలను: ట్రంప్

కాబుల్: కశ్మీర్‌పై వ్యాఖ్యలతో కలకలం సృష్టించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆఫ్గాన్ విషయంలోనూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను తల్చుకుంటే ఆఫ్గాన్ యుద్ధంలో సులభంగా గెలవగలనని.. అయితే, కోటీమంది ని చంపాలని తాను కోరుకోవడం లేదని పేర్కొన్నారు. పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌తో సోమవారం భేటీ అయిన ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆఫ్గాన్ సంక్షోభానికి త్వరగా తెరదించగల ప్రణాళికలు తన వద్ద ఉన్నాయని ట్రంప్ అన్నారు. కానీ అవి కేవలం 10 రోజుల్లో భూమిపై నుంచి ఆ దేశాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తాయని వ్యాఖ్యానించారు. అందుకే ఆ మార్గాన్ని ఎంచుకోవడం లేదని తెలిపారు.

దిద్దుబాటు బాటలో ట్రంప్ సర్కారు

'కశ్మీర్ ద్వైపాక్షిక అంశమేనని సృష్టీకరణ

వాషింగ్టన్: ట్రంప్ వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి తెరతీయడంతో ఆయన ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టింది. కశ్మీర్ సమస్య భారత్, పాక్ మధ్య ద్వైపాక్షిక అంశమని మంగళవారం ప్రకటించింది. వివాదాన్ని పరిష్కరించుకునేందుకు ఇరుదేశాలు కూర్చొని మాట్లాడుకోవడాన్ని తాము స్వాగతిస్తామని తెలిపింది. ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఒకరు ఈ మేరకు స్పందించారు. "పాక్ తమ భూభాగంలోని ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపితే.. భారత్‌తో ద్వైపాక్షిక చర్చలకు బీజం పడుతుంది. ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఇవ్వదుల ఆ దిశగా పని ప్రారంభించాం" అని కూడా ఆయన పేర్కొన్నారు. భారత్, పాక్ కోరితే కశ్మీర్ వివాద పరిష్కార ప్రక్రియలో సహాయం చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని శ్వేతసౌధం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

రాయితీపై విద్యుత్ వాహనాలు

(ముదిడి పేజీ తరువాయి)

పీటి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు రాయితీలతో వాహనాలు సమకూర్చే 'ఈ-మొబిలిటీ' పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకాన్ని గతేడాది ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించగా ఇప్పుడు ఈ పథకం అమలుకు తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ 'ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్'(ఈఈఎస్ఎల్) పెద్దయెత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా 10 వేల విద్యుత్ వాహనాలను రాయితీపై సమకూర్చనుంది. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రైవేటు సంస్థలకు ఈ వాహనాలను అద్దెకు ఇవ్వనుంది. విద్యుత్ కారును అద్దెకు తీసుకుంటే నెలకు రూ.22,500 చొప్పున చెల్లించాలి. ఆరేళ్ల అనంతరం వాహనాన్ని అదే సంస్థకు పూర్తిగా ఇచ్చేస్తారు. అంటే కారు విని యోగించుకునే సంస్థ లేదా ప్రభుత్వ శాఖ ముందుగా పైసా చెల్లించకుండా నెలకు రూ.22,500 చొప్పున కిస్తీ కడుతూ వెళితే ఆరేళ్లకు సదరు కారు సొంతమవుతుంది. అవసరమైతే డ్రైవర్‌తో సహా వాహనాన్ని సమకూర్చడానికి సిద్ధమని ఈఈఎస్ఎల్ స్పష్టం చేసింది. ఇలా అయితే నెలకు రూ.40 వేలు చెల్లించాలి. ఇప్పటికే హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జీహెచ్ఎంసీ)కు 22 విద్యుత్ కార్లు సమకూర్చింది. కానీ ఈ సంస్థ ఈ వాహనాలను ఇంకా రహదారులపై వినియోగంలోకి తీసుకురాకుండా పక్కన పెట్టింది. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ 'ఈ-మొబిలిటీ' పథకం అమలుకు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ కార్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వాహన రిజిస్ట్రేషన్ రుసుంను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఈఈఎస్ఎల్ కోరింది. తెలంగాణలో ఈ రుసుం ఎక్కువగా ఉండని, రద్దు చేస్తే ఉపయోగం ఆని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలు వందలాది సాదారణ కార్లను అద్దెకు తీసుకుని అధికారిక కార్యక్రమాలకు వినియోగిస్తోంది. కొన్ని శాఖల్లో వీటికి నెలకు రూ.30 వేలకు పైగా అద్దె చెల్లిస్తున్నారు. వీటి స్థానంలో విద్యుత్ కార్లను ఈ సంస్థ నుంచి తీసుకుంటే ఆరేళ్లకు సదరు శాఖకు కారు సొంతమవడంతోపాటు అద్దె

దేశానికి ఎంతో ప్రయోజనం

దేశాన్ని కాలుష్యం, చమురు ఆర్థిక భారాల నుంచి రక్షించడానికి ప్రతీ ఒక్కరు విద్యుత్ కార్లే వినియోగానికి ముందుకు రావాలి. డీజిల్, పెట్రోలు ధరలు పెరుగుతున్నందున ఆర్థిక భారం పడుతోంది. పైగా వాటిని విదేశాల నుంచి కొనాలి. విద్యుత్ వాహనాల వల్ల ఈ సమస్య తప్పుతుంది. వీటిని వినియోగిస్తే దేశానికి ఎంతో ప్రయోజనం అని అందరూ గుర్తించాలి.

– సాయిప్రసాద్,
అదనపు జనరల్ మేనేజర్, ఈఈఎస్ఎల్

వేధింపు అల్లుళ్ల పాస్‌పోర్టు రద్దు!

(ముదిడి పేజీ తరువాయి)

చేయించేందుకు ప్రణాళిక సిద్ధ చేసింది. పాస్‌పోర్టు రద్దయితే తప్పనిసరి పరిస్థితుల్లో వారు స్వదేశానికి తిరిగి రావాల్సి ఉంటుంది. చట్టంలో ఉన్న ఈ మొలబూజాను ఆధారంగా ఇప్పుడు ఐజీ స్థాయిలోనే అధ్యక్షతన ఏర్పాటు కానున్న ప్రత్యేక కార్యక్రమాలకు ఆ శాఖ భద్రతా విభాగం దీనిపై కసరత్తు మొదలుపెట్టింది. కొత్తగా ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఐ మహిళా భద్రతా విభాగం అధికారులు ఇప్పటికే ఈ పనిలో నిమగ్నమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా విదేశీ అల్లుళ్లపై నమోదైన కేసుల వివరాలను తెప్పిస్తున్నారు. మరోవైపు విదేశీ సంబంధాలు చూసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమ్మాయి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏటా వందలాది వరకట్న వేధింపుల కేసులు నమోదవుతున్నాయి. వీటిలో విదేశీ అల్లుళ్లకు సంబంధించినవీ ఉంటున్నాయి.

కొద్దిరోజులు ఇన్‌ఛార్జి ఉపకులపతులే!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని మరో ఏడు విశ్వవిద్యాలయాల ఉపకులపతుల పదవీకాలం బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో వారి స్థానంలో కొత్త వారిని నియమించే వరకు ఇన్‌ఛార్జి ఉపకులపతులను నియమించనున్నారని తెలిసింది. రాష్ట్రంలో 2016లో ఉపకులపతులను నియమించినప్పుడు కొందరు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఆ సమయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రస్తుత ఉపకులపతుల పదవీకాలం పొడిగించడానికి వీల్లేదు. అనాటి తీర్పును క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం ప్రస్తుత వీసీలకు పదవీకాలం పొడిగించరాదని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం శాతవాహన విశ్వవిద్యాలయానికి స్పెషల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న నవీన్‌మిత్తల్ ఇన్‌ఛార్జి వీసీగా ఉన్నారు. మిగిలిన ఎనిమిది వర్సిటీలకు ఇన్‌ఛార్జులుగా ఐఏఎస్‌లను నియమించనున్నారని సమాచారం. ఒకవేళ అంతమంది ఉపకులపతులు లేకుంటే ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులకు కూడా బాధ్యతలు అప్పగించనున్నారని తెలుస్తోంది.

సాగిలపడటంలో సందేశం లేదు!

పాశ్చాత్య దేశాల ముందర సాగిలపడితే భారతదేశం ఈ ప్రపంచానికి ఏ రకమైన అకాశాన్ని పంచలేదు. ఆత్మిక చైతన్యంతో, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జాగృతమైన భారతం.. రరరకాల ఈతి బాధలతో మూల్యుతున్న ఈ ప్రపంచానికి నిస్సందేహంగా శాంతిసౌభాగ్య సందేశాన్నిస్తుంది!

– మహాత్మా గాంధీ

గ్రహం అనుగ్రహం

24-7-2019 బుధవారం

శ్రీ వికారి నామ సంవత్సరం దక్షిణాయనం
వ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం; బహుళ పక్షం
సప్తమి: మ. 1.47 తదుపరి అష్టమి
రేవతి నక్షత్రం: మ. 12.43 తదుపరి అశ్విని
అమృత ఘడియలు: ఉ. 10.06 నుంచి 11.50
వర్జ్యం: లేదు
దుర్ముహూర్తం: మ.11.40 నుంచి 12.31 వరకు
రాహుకాలం: మ. 12.00 నుంచి 1.30 వరకు
సూర్యోదయం: ఉ.5.40, సూర్యాస్తమయం: సా.6.32

మొక్కే కదానీ పీకేస్తే..

(ముదిడి పేజీ తరువాయి)

సారించినట్లు అటవీశాఖ వర్గాలు చెబుతున్నాయి. కేవలం జరిమానాలతోనే సరిపెట్టకుండా జైలుశిక్ష పడేలా తమ విజ్ఞప్తిమేరకు ఉపయోగించాలని అటవీశాఖ జిల్లా అధికారులకు తాజాగా స్పష్టంచేసింది. అనుమతి లేకుండా చెట్టు నరికితే ఆ చెట్టు విలువకు రెండున్నర రెట్లు జరిమానా మాములుచేస్తారు. దీంతోపాటు 15 రోజుల జైలుశిక్ష పడేలా కేసు పెట్టే అవకాశం ఉందని అటవీశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అదే మొక్కను పీకేస్తే ఒకటికి రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. తలోగా 'సెక్యూరిటీ డిపాజిట్' కింద మొక్కకు రూ.450 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని అటవీశాఖ వర్గాలు చెబుతున్నాయి. సిద్ధేపేట కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలో ఓ వ్యక్తి చెట్టు నరికితే పురపాలక సంఘం అధికారులు రూ.వెయ్యి జరిమానా విధించిన విషయం తెలిసిందే.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు

చెట్టు నరికేందుకు అనుమతులకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన వ్యయప్రయాసలు లేకుండా అటవీశాఖ ఏడాదిక్రితమే పూర్తిగా ఆన్‌లైన్ విధానం తెచ్చింది. www.tgfmis.com వెబ్‌సైట్‌లోకి చెట్టు సంఖ్య, ఏ రకం, ప్రాంతం తదితర వివరాలు సమర్పించి ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. ఏడాదికాలంలో 1,606 దరఖాస్తులు వస్తే 1,408 దరఖాస్తులకు అనుమతి ఇచ్చినట్లు అటవీశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

సుంది‌ళ్ల బ్యారేజీలోకి 0.5 టీఎంసీల నీరు

(ముదిడి పేజీ తరువాయి)

రెండో బ్యారేజీ అన్నారం పంపుహౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా సుందిళ్లకు నీటిని ఎత్తిపోస్తున్నారు. బ్యారేజీ పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 10.83 టీఎంసీలుకాగా ప్రస్తుతం ఆరు టీఎంసీల జలాశయాలు. ఇక్కడి నుంచి ఈనెల 21న పంపింగ్ ప్రారంభించగా ఇప్పటివరకు 0.5 టీఎంసీల నీటిని సుందిళ్ల బ్యారేజీకి తరలించారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద పూర్తిస్థాయిలో 85 గేట్లు మూసివేసిన క్రమంలో ఎగువకు నీటి నిల్వ పెరుగుతోంది. మంథని పుష్కరమాట్ వద్ద గోదావరి నీటిమట్టం పెరిగి రామలింగేశ్వరాలయం వరకు నీరు చేరింది. సుందిళ్ల జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 8.83 టీఎంసీలు. ప్రస్తుత జలాశయంలోకి క్రమంగా నీరు చేరుతుండటంతో ఇక్కడి పంపులకు ప్రయోగాత్మక నీటి పరీక్షను నిర్వహించాని నిర్ణయించారు. అదివారం లేదా సోమవారం 1, 2 మోటార్లకు పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇవి విజయవంతమైన అనంతరం ఇక్కడి నుంచి ఎల్లంపల్లి జలాశయానికి నీటిని ఎత్తిపోయనున్నారు.

అన్నారం పంపుహౌస్ వద్ద గ్రావిటీ కాలువలోకి సాగుతున్న నీటి ఎత్తిపోత

ప్రత్యేక స్నేహితురాలితో ప్రధాని!

రాజ్యసభ సభ్యుడు, మధ్యప్రదేశ్‌కు చెందిన భాజపా నేత సత్యనారాయణ జటియా తన కుమారుడు రాజ్‌కుమార్ కుటుంబంతో కలిసి మంగళవారం పార్లమెంటు భవనంలోని ప్రధాని కార్యాలయంలో మోదీని కలిశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ కుమార్తె రుచిక్షీని ప్రధాని కొద్దిసేపు ఆడించారు. అనంతరం ఆ చిత్రాలను తన ఇన్‌స్టాగ్రాం ఖాతాలో ఉంచగా కేవలం తొమ్మిది గంటల వ్యవధిలో 25.89 లక్షల మంది లైక్ చేశారు. ప్రధాని ఇన్‌స్టాగ్రాం ఖాతాను మొత్తం 2.53 కోట్ల మంది అనుసరిస్తున్నారు.

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రామగుండం	36.4	27.0
నెల్లూరు	36.0	27.0
కరీంనగర్	36.0	25.0
తిరుపతి	36.0	24.9
నల్గొండ	35.4	24.4
హన్మకొండ	35.2	25.8
విశాఖపట్నం	34.8	27.4
ఆదిలాబాద్	34.8	26.9
రామచంద్రపురం	34.5	26.5
సూర్యాపేట	34.0	28.8
అనంతపురం	33.9	24.7
నిజామాబాద్	33.5	25.2
ఖమ్మం	33.0	31.0
హైదరాబాద్	33.0	24.6
మెదక్	32.0	24.0
మహబూబ్‌నగర్	31.9	24.1
విజయవాడ	30.6	27.2
గుంటూరు	30.1	24.2

2016 తెలంగాణ TET-I ప్రైవేట్ యాజమాన్యాల 134/150
2017 తెలంగాణ TET-I ప్రైవేట్ యాజమాన్యాల 139/150
శ్రీ సాయి ఆదర్శ
ప్రగతి DSC
TET-I + SGT
ప్రారంభం
ఆంధ్ర ప్రదేశ్ DSC 2019 కి సంబంధించి ఫ్రీ కోచింగ్ ప్రారంభం
98852 72474, 73821 78356

షైన్ ఇండియా
2019 S.I. ఫలితాలలో
STATE 1
255 MARKS
NEW BATCH JULY 29
Hyd: 9700491314

పుర సవరణ

(ముదిడి పేజీ తరువాయి)

బిల్లులో ఒక అంశంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తేదీలను రాష్ట్ర ప్రభుత్వం సూచించేలా బిల్లులో పొందుపర్చడం సబబు కాదని, ఆ అధికారం ఎన్నికల సంఘానికే ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు సవరణ చేసి ఆర్డినెన్స్ తెచ్చింది.

ఇది ప్రజాస్వామిక శక్తుల విజయం: దత్తాత్రేయ

కొత్త పురపాలక బిల్లులోని అంశాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని భాజపా ముందే చెప్పిందని కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ బిల్లుపై గవర్నర్ నరసింహన్ అభ్యంతరాలు చెబుతూ తిప్పిపంపడం ప్రజాస్వామిక శక్తుల విజయంగా ఆయన అభివర్ణించారు.

సైబర్ నేరాలపై పారహుషార్

అవగాహన లేకుంటే అనర్థమే ● సైబర్ నిపుణులు రక్షిత్ టండన్..

హైదరాబాద్‌లో పోలీసులు నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న రక్షిత్ టండన్

ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చి, అంతర్జాల వినియోగం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో అందరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరముందని ప్రముఖ సైబర్ నిపుణులు, ఇంటర్నెల్, మొబైల్ ఆపొసియేషన్ కన్సల్టెంట్ రక్షిత్ టండన్ అన్నారు. ఆగ్రాకు చెందిన రక్షిత్ టండన్ ఇరవై ఏళ్ల క్రితమే అంతర్జాల ఆధారిత నేరాలను గుర్తించి, వాటిని అరికట్టేందుకు సొంతంగా పరిశోధన పద్ధతులను కనుగొన్నారు. వివిధ రాష్ట్రాల్లోని పాఠశాలలు, కళాశాలలు, వృత్తివిద్య కళాశాలలు, పోలీస్ శిక్షణ కేంద్రాలు, సీబీఐ, రాష్ట్ర పోలీస్ శాఖలు ఏర్పాటు చేస్తున్న సదస్సుల్లో పాల్గొని సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నారు. 'అంతర్జాల భద్రత అంశం'పై హైదరాబాద్ పోలీసులు మంగళవారం నిర్వహించిన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ముఖ్యాంశాలివి.

యువతులు, మహిళలు తమ వ్యక్తిగత చిత్రాలను సన్నిహితులకు పంపుతున్నామనుకుని సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. దీనివల్ల ఎన్ని అనర్థాలు వస్తాయో ఊహించడం లేదు.ఈ చిత్రాలను అంతర్లాలం ద్వారా తీసుకుంటున్న సైబర్ నేరగాళ్లు డేటింగ్ యాప్‌లలో ఉంచి సొమ్ము చేసుకుంటున్నారు. అసభ్యంగా మార్ఫింగ్ చేసి అశ్లీల వెబ్‌సైట్లలో ఉంచుతూ రూ.లక్షల్లో ఆదాయం పొందుతున్నారు

సైబర్ నేరగాళ్లు తప్పుడు ఖాతాలు, దొంగ సిమ్‌కార్డులతో మోసాలు, నేరాలు చేస్తూ తాము పోలీసులకు ఎట్టుబడటం అనుకుంటున్నారు.. ఇది వారి భ్రమ... ఒక్కసారి అంతర్జాలంలోకి ప్రవేశించాక వారి అడుగులు (డిజిటల్ ఫుట్ ప్రింట్లు) ఎక్కడికీ వెళ్లవు. వాటి ఆధారంగా దేశంలో ఎక్కడున్నా సరే గుర్తించవచ్చు. అలాంటివారిని సాధ్యమైనంత వేగంగా పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు.

ఈ జాగ్రత్తలు పాటిస్తే మేలు..

ఫేస్‌బుక్

వ్యక్తిగత వివరాలు భద్రంగా ఉండాలంటే ప్రైవసీ సెట్టింగ్‌ను వెళ్లి అక్కడ ఎచ్చికాలను ఎంచుకోండి. ఫేస్‌బుక్ ఖాతాలను దుర్వినియోగం చేసేందుకు స్నామర్లు మీ స్నేహితులు పంపించినట్లు లింకులు పంపుతుంటారు.దుర్భరించుకున్నాకే వాటిని తెరవండి.

- మీ వ్యక్తిగత వివరాలు మీ స్నేహితులు, కుటుంబసభ్యుల వివరాలు ఫోన్ నంబర్లు 'ఫ్రెండ్' అన్న ఎచ్చికం ద్వారా ఇతరులకు కనిపించకుండా చేయవచ్చు. చిన్నపిల్లలు మొబైల్ ద్వారా ఫేస్‌బుక్ చూస్తుంటే హ్యకింగ్‌కు గురికాకుండా ఫేస్‌బుక్ డాట్‌కం/మొబైల్ ప్రొటెక్షన్‌లో మీ వివరాలు నమోదు చేయండి.

వాట్సాప్

విద్యార్థినులు, యువతులు, మహిళలు ప్రొఫైల్ పిక్చర్‌గా తమ ఫొటోలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకండి. గుంటల వ్యవధిలో అవి వాట్సాప్, గూగుల్ ఫ్రెండ్‌ద్వారా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్తాయి. 'లాస్ట్ సీన్', 'ప్రొఫైల్ ఫొటో', 'మై కాంటాక్ట్స్'కు ప్రైవసీ సెట్టింగ్స్‌ను పెట్టుకోండి.

- బహిరంగ ప్రదేశాల్లో ఉచిత వై-ఫై సౌకర్యం ఉన్నప్పుడు వాట్సాప్‌ను ఉపయోగించవద్దు. వై-ఫై పాస్‌వర్డ్ ద్వారా మీ వాట్సాప్ నంబర్ తెలిసిపోతుంది. మాల్‌వేర్, వైరస్‌లు దాడి చేయవచ్చు. వాట్సాప్ ఉన్న మీ ఫోన్‌ను అపరిచితులకు ఇవ్వకండి. వారు లాప్‌టాప్ ద్వారా మీ వాట్సాప్ ఖాతాను తెరిచి దుర్వినియోగం చేయునున్నారు.

ఇన్‌స్టాగ్రామ్

ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యక్తిగత ఫోటోలు, మీ చిరునామా వివరాలు, మీరు ప్రస్తుతం ఉంటున్న ప్రాంతాన్ని షేర్ చేయకండి. మీ శత్రువులు, అపరిచితులు నేరుగా మీ వద్దకు వచ్చి దాడి చేసే అవకాశాలున్నాయి.

- అసుమానాస్పద ప్రకటనలు.. 'ఉచితంగా మొబైల్‌లను రీ-చార్జి చేసుకోండి... మీ ఖాతా నెమ్మదిగా ఉందా... మీ పాస్‌వర్డ్‌ను మళ్లీ ప్రారంభించండి' లాంటి వాటిని నమ్మవద్దు. ఇవన్నీ మోసపూరిత ప్రకటనలే.
- మీ ఆన్‌లైన్ బ్యాంక్, ఫేస్‌బుక్, మెయిల్ ఖాతాలన్నింటికీ ఒకే పాస్ వర్డ్ ఎప్పటికీ ఉపయోగించవద్దు. మీకు తెలియని ఫోన్ నంబర్ల ద్వారా ఫోన్లు వచ్చినా, సంక్షిప్త సందేశాలు వచ్చినా స్పందించకండి.

ఈనాడు, హైదరాబాద్

గవర్నర్‌తో అమెరికా కాన్సుల్ జనరల్ భేటీ

ఈనాడు, హైదరాబాద్: రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌తో అమెరికా కాన్సుల్ జనరల్ కేథరిన్ హడ్డా మంగళవారం భేటీ అయ్యారు. ఇది మర్యాదపూర్వక సమావేశమని అధికారవర్గాలు తెలిపాయి. అమెరికా-భారత్ సంబంధాలు, తెలంగాణ అభివృద్ధి గురించి చర్చించినట్లు సమాచారం.

ADMISSION GUIDANCE
BHMS
(HOMEOPATHY - LOW PAKAGE)
30 YEARS OF EXCELLENCE : TOP RANKING COLLEGE IN INDIA
8008196617

ANURAG COLLEGE OF ENGINEERING
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH)
Aushapur (V), Ghatkesar (M), Medchal Dist.
www.anuraghyd.ac.in Mobile: 90002 18239
Admission Notification for B-Category Seats
Applications are invited for B-Category Seats for the academic Year 2019-20

B.Tech:	ECE	CSE	EEE	Mech.
	36	36	18	36

The Students can apply by taking application form either from college website or college office on or before 30-07-2019.Application Fee is ₹1,000/- and Tuition Fee is ₹70,000/-.
The admission will be as per the orders of the Govt. of Telangana and the guidelines by the competent authority.
Sd/- PRINCIPAL
Engineering Engineers

LOVELY PROFESSIONAL UNIVERSITY
Transforming Education Transforming India
ThinkBIG
LAST DATE OF ADMISSION
31st JULY 2019
APPLICATIONS OPEN FOR PROGRAMMES AFTER 10TH, 12TH, GRADUATION & POST GRADUATION
B.Tech./B.Tech. (Hons.)
Integrated B.Tech.-M.Tech.
Integrated B.Tech.-MBA
- Electronics & Communications Engg. (ECE)
- Computer Science & Engg. (CSE)
- Information Technology (IT)
- Mechanical Engineering (ME)
- ME- Mechatronics
- Aerospace Engineering
- Automobile Engineering (AE)
- Civil Engineering (CE)
- Electrical Engineering (EE)
- Electrical & Electronics Engg. (EEE)
- Biotechnology (BT)
- Food Technology
- Biomedical Engineering (BE)
- Chemical Engineering (CHE)
- Petroleum Engineering
M.Tech. [Full Time]
B.Sc./M.Sc. (Hons.) Botany/ Zoology
B.Sc./M.Sc. (Hons.) (Chem./ Phy./ Math)
B.Pharm./ M.Pharm.
BPT/ B.Sc. (MLT)
B.Design (Interior & Furniture)
M.Design (Interior & Furniture)
B.Design/M.Design (Prod. & Industrial)
BBA/ MBA
B.Sc. (Hotel Management)
M.Sc. (Hotel Management)
B.Arch./ B.Plan.
BCA/ MCA
B.Sc. (Hons.) Agriculture
B.Com./ M.Com.
B.Sc. (Hons.) Economics
B.Sc. (Forensic Sciences)
M.Sc. (Forensic Sciences)
B.A., LL.B. (Hons.)/ LL.M.
BFA/BPA (Music Vocal/Theatre)
B.Ed./M.Ed./B.P.Ed./ M.P.Ed.
B.Sc./ M.Sc. (Hons.) Biotech.
B.Sc./ M.Sc. (Hons.) Microbio.
B.Design (Fashion)
M. Design (Fashion)
B.Sc. (Film & TV Prod.)
M.Sc. (Film & TV Prod.)
BSc/MSc.(Design - Multimedia)
M.A. (Psychology/ History/ Sociology/ English/ Hindi)
M.Sc. (Geography)
For details, refer university website www.lpu.in
Meet our Counsellors in Telangana Time: 10 AM to 7 PM Toll Free: 1800-102-4428
HYDERABAD #2/2A, Ameer Estate, Near S.R. Nagar, BusStand 24-31July
VIJAYAWADA #40-1-60, 1st Floor, Chand Imprea, Beside Yes Bank, Benz Circle 24-31July
VISAKHAPATNAM Hotel Meghalaya, Ramnagar Asilmetta Junction 24 July
LOVELY PROFESSIONAL UNIVERSITY (LPU) SUNDAY OPEN
Jalandhar-Delhi G.T. Road, Phagwara, Punjab | SMS LPU to 53030
admissions@lpu.co.in | Toll Free: 1800-102-4428

ఉత్సవాల్లో భోనంతో వెళ్తున్న సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు. చిత్రంలో నర్సింహచార్యులు, నేతి విద్యాసాగర్

శాసనసభ ప్రాంగణంలో బోనాల సంబురాలు

పాల్గొన్న సభాపతి పోచారం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో మంగళవారం మనంగా బోనాల ఉత్సవాలను నిర్వహించారు. సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, మండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, శాసన సభ కార్యదర్శి నర్సింహాచార్యులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సభాపతి పోచమ్మ ఆలయంలో బోనం సమర్పించారు. రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ బోనాల ఉత్సవాలు జరిగాయి. సచివాలయ ఉద్యోగుల సంఘం నేతలు నరేందర్‌రావు, మంగమ్మ, ఇతర ప్రతినిధులు, ఛైర్మన్ ఈ వేడుకలకు హాజరయ్యారు. రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల కమిషనర్ కార్యాలయంలోనూ బోనాలు జరిగాయి.

26న అల్పపీడనం!

రేపటి నుంచి అక్కడక్కడా భారీవర్షాలు

ఈనాడు, హైదరాబాద్ : బంగాళాఖాతం తీర ప్రాంతంలో ఈ నెల 26న అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని, అంతకుముందు గురువారం నుంచి 3 రోజులపాటు తెలంగాణలో ఆక్కడక్కడా భారీవర్షాలు కురవవచ్చని వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. మరోవైపు ఆగ్నేయ సముద్రం, కొంకణ్ ప్రాంతంలో ఏర్పడిన ఆవర్తనం వల్ల తెలంగాణ దాకా ఉపరితల ద్రోణి ఉందన్నారు. దక్షిణ కోస్తాంధ్రపై 2.1 కిలోమీటర్ల ఎత్తున మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు చెప్పారు. దీంతో మంగళవారం ఏగటిపూట రాష్ట్రంలోని 66 ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయన్నారు.

యంత్రాల సేవా కేంద్రాల్ని అనుమతించాలి

మంత్రిని కోరిన ఆగ్రోస్ ఛైర్మన్

ఈనాడు, హైదరాబాద్ : గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) ద్వారా అంతటా వ్యవసాయ యంత్రాల సేవా కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించాలని ఆగ్రోస్ అధ్యక్షుడు ఎల్.కిషన్‌రావు కోరారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావును సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించామని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్కారు అవశాలమిస్తే నాణ్యమైన యంత్రాలను సరఫరా చేస్తామన్నారు.

రూ.1,705 కోట్లతో 16 'రూర్బన్' క్లస్టర్లు

ప్రాజెక్టు రాష్ట్ర సంయుక్త కమిషనర్ వీరారెడ్డి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రూ.1,705 కోట్లతో 16 జిల్లాల్లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయ రుర్బన్ మిషన్ ద్వారా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆ ప్రాజెక్టు రాష్ట్ర సంయుక్త కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన పలే కరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రుర్బన్ మిషన్ ద్వారా తొలి దశలో 4, రెండో దశలో 3, మూడో దశలో 9 క్లస్టర్ల మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందులో గిరిజన క్లస్టర్లుగా చౌటుప్పల్, దేవరకొండ, ఆసిఫాబాద్, కుంటాల ఎంపికయ్యాయని చెప్పారు. వీటికి రూ.15 కోట్ల చొప్పున మంజూరయ్యాయని తెలిపారు. పల్లెల్లోనే పట్టణ స్థాయి వసతులు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ పథకం చేపట్టారని చెప్పారు. రూ.1705 కోట్లతో ప్రణాళిక అమలు చేయడానికి నిర్ణయించారని తెలిపారు. ఇందులో రూ.405 కోట్లు నిధులు మంజూరయ్యాయని, రూ.153 కోట్లు ఆయా జిల్లాల కలెక్టర్లకు విడుదలయ్యాయని వివరించారు. 2015లో మంజూరైన ఈ పథకం ద్వారా చేపట్టిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు.

25న సీఎస్‌తో తూర్పు నౌకాదళ వైస్ అడ్మిరల్ భేటీ

● **విశాఖపట్నం జిల్లాలో భూమి కేటాయింపు నిలిపివేతపై చర్చ**

ఈనాడు, హైదరాబాద్: తూర్పు నౌకాదళ వైస్ అడ్మిరల్ అతుల్‌కుమార్ జైన్ ఈ నెల 25న ఉదయం 11 గంటలకు సచివాలయంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషితో భేటీ కానున్నారు. విశాఖపట్నం జిల్లాలో తమ్మపు సామర్థ్యం గల రాడార్ సమాచార కేంద్రం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా కేటాయించిన 2934 ఎకరాల భూములు అప్పగించిన అంశంపై ఆయన సీఎస్‌తో చర్చిస్తారు. కేంద్ర రక్షణశాఖ తెలంగాణలో అభివృద్ధి పనులకు భూములు ఇవ్వలేదనే ఆసంతృప్తితో విశాఖపట్నంలో నౌకాదళ భూములు అప్పగించమని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఈ సమాచారంతో అప్రమత్తమైన నౌకాదళం తమ ఉన్నతాధికారిని రాష్ట్రప్రభుత్వంతో సంప్రదింపులకు ఆదేశించింది. ఈ మేరకు అతుల్‌కుమార్ జైన్ సీఎస్‌ను కలుసుకునేందుకు సమయం కోరగా ఆయన అంగీకరించారు.

నేడు ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్ ప్రథమ సంవత్సర సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను అధికారులు బుధవారం ఉదయం 11.30కు ఇంటర్‌బోర్డు కార్యాలయంలో విడుదల చేయనున్నారు. వీటిని www.eenadu.net, tsbie.cgg.gov.in తదితర వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోవచ్చు.

ఎస్ఎస్‌పకు రాష్ట్ర వాటా రూ.399 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: సమగ్ర శిక్షా అభియాన్ కింద కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర వాటాగా రూ.399.13 కోట్ల విడుదలకు పరిపాలనా అనుమతి లభించింది.

సుగంధ ద్రవ్యాల శుద్ధి కేంద్రానికి రూ.4.28 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ఉద్యాన సంస్థ చేపడుతున్న సుగంధ ద్రవ్యాల శుద్ధి కేంద్రానికి కిసాన్ సంపద పథకం కింద రూ.4.28 కోట్ల రాయితీగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఉద్యాన సంస్థ ఛైర్మన్ పార్థసారథి తెలిపారు. సంస్థ వార్షిక సమావేశం మంగళవారం సచివాలయంలో జరిగింది. నాబార్డు నుంచి తీసుకున్న రూ.874 కోట్ల రుణంతో అమలుచేసిన బిందు సేద్యం ప్రయోజనాలపై చర్చించారు. నీరు, విద్యుత్ ఖర్చు తగ్గటం వల్ల ఏటా రూ.ఆరు వేల కోట్ల ఆదాయం వస్తుందని సంస్థ ఎండీ వెంకట్రామ్‌రెడ్డి చెప్పారు.

'రైల్వే బిర్యానీలో బల్లి' అంటూ దగా

● **తప్పుడు ఫిర్యాదులతో వసూళ్లకు పాల్పడే..**

అంతర్ రాష్ట్ర వంచకుడి ఆటకట్టు

ఈనాడు, హైదరాబాద్ : రైల్వేస్టేషన్లలో ఆహారపదార్థాలు కొని తిని అస్వస్థుడినయ్యానంటూ..నిలువునా వంచనకు దిగుతున్న ఓ ప్రబుద్ధుడిని పోలీసులు కటకటాల్లోకి నెట్టారు. సుందర్ పాల్ అనే ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గుంతకల్ స్టేషన్‌లో బిర్యానీని కొని తిన్న వెంటనే.. అందులో పడిఉన్న బల్లి కారణంగా అస్వస్థతకు గురయ్యానని అతడు వ్యాపారులను, ఇతరులను నమ్మించాడు. అక్కడి సిబ్బంది అతడిని స్థానిక రైల్వే ఆస్పత్రిలో చేర్పిన అనంతరం, అనుమానించిన పోలీసులు తీగ లాగడంతో డొంకంతా కదిలింది. ఇలా అనేక మోసాలకు పాల్పడటం అతడికి మొదటి నుంచి అలవాటని, గతంలో జబల్‌పూర్, మీరట్ రైల్వేస్టేషన్లలోనూ ఇలాంటి ఫిర్యాదులు చేశాడని, అనేక కేసులూ నమోదయ్యాయని గుర్తించారు. సమోసా కొంటే అందులో ఫ్రెడ్ ఉందని జబల్‌పూర్‌లో, కొన్న ఇడ్లీలో ఫ్రెడ్ కనిపించిందని మీరట్‌లో డొంగ పిర్యాదులిచ్చాడని వారు తేల్చారు. అప్పటి ఫిర్యాదుదారు పోలీసులు ఆతడివేనని పూర్తిగా నిర్ధారణకావడంతో, లేనిపోని ఆరోపణలతో బెదిరించి మరీ సొమ్ము గుంజుతున్నాడంటూ పోలీసులు సమగ్రంగా కేసు దర్యాప్తు చేశారాని రైల్వే ప్రధాన పౌరసంబంధాల అధికారి రాకేశ్ కుమార్ తెలిపారు.

LIC HFL
LIC HOUSING FINANCE LTD
Presents
SUPERB 30
Home Loan
8.40%
Onwards
For home loans log on to www.lichousing.com
or place a missed call on 84228 32132 or contact nearest Area office

మహిళల హక్కుల్ని కాపాడాలి

'సాధికారత' ఆవిష్కరణ సభలో ఉపరాష్ట్రపతి పిలుపు

ఈనాడు, దిల్లీ: మహిళలపై వివక్ష, దాడులను అరికట్టడానికి అంతటా ఐకత్యం రావాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మహిళలు, బాలల హక్కులు కాపాడడానికి పత్రికలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దిల్లీలో మంగళవారం తన నివాసంలో సామాజిక కార్యకర్త నల్లాని రాజేశ్వరి రచించిన 'సాధికారత' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. నమాజులో సంస్కారం, ఉన్నతస్థాయి మానవ విలువలు, మానవీయ లక్షణాలు పెంపొందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చట్టాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రభుత్వం, ప్రజలు కలిసి పని చేస్తేనే సమాజంలో నేరప్రవృత్తి తగ్గుతుందని చెప్పారు. పుస్తక ప్రచురణకర్త గుత్తా హరినార్యోత్తమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు కింద రూ.5oo కోట్ల జమ

ఈనాడు, హైదరాబాద్: రైతుబంధు పథకం కింద 5.30 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.500 కోట్లను వ్యవసాయాఖ మంగళవారం జమ చేసింది. ఎకరానికి రూ.5 వేల చొప్పున కేటాయించింది. ఖరీఫ్ సీజన్‌లో గతంలో 33.70 లక్షల మంది ఖాతాల్లో రూ.3430 కోట్లను జేసింది. 54 లక్షల మంది రైతుల ఖాతాల్లో సొమ్ము వేయాలి ఉంది. ఇప్పటివరకు 39 లక్షల మంది ఖాతాల్లో సొమ్ము పడింది. మిగతావారి ఖాతాల్లోనూ వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి 'ఈనాడు'కు చెప్పారు.

బడుల నిర్వహణకు రూ.32.46 కోట్లు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు 5 నెలలకు సంబంధించి సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా నిర్వహణ నిమిత్తం రూ.32.46 కోట్లు విడుదలయ్యాయి. బడుల్లోని శౌచాలయాలను శుభ్రం చేయడానికి కార్మికుల నియామకానికి మొదటి వాయిదా కింద రూ.15.56 కోట్లను పాఠశాల విద్యాకమిటీల ఖాతాల్లో వేశారు.

netmeds.com
ఇండియాకి ఫార్మసీ
ఈ మాహీ విజయాలకు బాధ్యత వహిస్తాడు
ఈ మాహీ ఆరోగ్యానికి బాధ్యత వహిస్తాడు
పూర్తి 20% తగ్గింపు* (ఆన్ ప్రిస్క్రిప్షన్ మెడిసిన్స్)
+
10% క్యాష్‌బ్యాక్* (పేపేయిడ్ ఆర్డర్స్ మీద)
కూపన్ కోడ్: NMSMAHI40
10% క్యాష్ బ్యాక్ ₹400 వరకు
#HarGharMeinMahi
కాల్: 72007 12345(లేదా)

తెలంగాణ విశిష్ట ప్రసంగ మాలికకు శ్రీకారం

● **29న తొలి ప్రసంగం**

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ విశిష్ట ప్రసంగ మాలిక (లెక్చర్ సిరీస్)కు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి శ్రీకారం చుడుతోంది. ఈ నెల 29న ప్రముఖ ఆర్థికవేత్త, ఆమెరికాలోని గొయింబాటా బిజినెస్ స్కూల్ విశిష్ట ఆచార్యుడు జగదీష్ ఎన్.సేథ్ హైదరాబాద్‌లో తొలి ప్రసంగం ఇవ్వనున్నారు. "నూతన ప్రపంచంలో భారత్, తెలంగాణకు ఉన్న అవకాశాలు" అంశంపై ప్రసంగిస్తారు. ప్రముఖ విద్యావేత్తలు, విధాన రూపకర్తలు, పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలను ఉన్నత విద్యామండలి తరచూ ఆహ్వానించి వారితో ప్రసంగాలు ఇప్పించనుంది.

DOON GROUP OF COLLEGES
Estd.2000 ISO 9001:2008 CERTIFIED GROUP
Affiliated to HNB Garhwal Central University Srinagar NAAC Accredited, SDS Univ.
North India's Best & Oldest Agriculture and Paramedical Institute
FOR CONFIRM ADMISSION LOG ON TO www.dpmc.in
Courses Offered Session 2019-20
B.Sc. Horticulture/Agriculture Forestry/Fisheries Science Food Technology
M.Sc. Horticulture/Agriculture Forestry/Fisheries Science
For Spot Admission in Hyderabad
Konfido Pvt Ltd.
3rd Floor, Dana Chambers, Opp. JNFAU, Masab Tank
Call: 9502655931, 8686525403
Hurry !!! Few Seats Left
Campus- Camp Road, Selaqui, Dehradun (Uttarakhand)
Phone : 9997732333, 9837008360

యురేనియం విధ్వంసాన్ని అడ్డుకొంటాం

● **మానవ హక్కుల వేదిక సమన్వయకర్త కృష్ణ**

అమ్రాబాద్, న్యూస్‌టుడే: యురేనియం వెలికితీత వేదుకో నల్లమలలో జరుగుతున్న విధ్వంసాన్ని అడ్డుకొంటానని మానవ హక్కుల వేదిక సమన్వయకర్త వీఎస్ కృష్ణ అన్నారు. ఇక్కడ ఏం చేయాలన్నా అటవీ హక్కుల చట్టం, పేసా చట్టం ప్రకారమే చేయాలి తప్ప ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే కోర్టులు చూస్తూ ఊరుకోవన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని నల్లమలలో జరుగుతున్న పరిణామాలు తెలుసుకొని, ఇక్కడి ప్రజలకు బాసటగా నిలిచేందుకు మంగళవారం శ్రీవేత్తలు, మానవ హక్కుల వేదిక నాయకులు, జర్నలిస్టులు అమ్రాబాద్, పదర మండలాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఆక్కడక్కడ రాళ్లపై సంకేతాలతో కూడిన సంఖ్యలు కనిపించాయని, ఇదంతా గమనిస్తే ఇక్కడ యురేనియం సర్వే పూర్తైనట్లు భావిస్తున్నామని బహుజన ప్రతిమటన వేదిక నేత సాంబశివరావు అన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త బాబురావు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, పౌకోర్టు న్యాయవాది వసుధా నాగరాజ్, మట్టి మనుషుల వేదిక నాయకుడు పాండురంగారావు, బహుజన నాయకుడు నాగరయ్య, టీవీఎఫ్ నాయకులు గోపాల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక నాయకుడు వీఎస్ కృష్ణ

ఈనాడు

కర్ణాటకం కొత్త సవాళ్లు!

'నాటకేషు కర్ణాటకం కదు రమ్యం' అని రుజువు చేస్తూ రోజుల తరబడి సాగిన రాజకీయ డ్రామాకు ఎట్టకేలకు తెరపడింది. బలా బలాల తరాజు మొగ్గు ఎటువైపు ఉందో స్పష్టంగా తెలిసినా విశ్వాస పరీక్షకే సిద్ధపడిన కుమారస్వామి చివరకు ఆరు ఓట్ల తేడాతో కుప్పకూలింది! ఏడైనా అద్భుతం జరిగి జేడీ(ఎస్), కాంగ్రెస్ ప్రభుత్వం తాజా గండం గడిచి గట్టెక్కకపోతుందా అన్న ఆశ అధికార పక్షంలో మంగళవారం మధ్యాహ్నం దాకా మిణుకు మిణుకుమన్నా- రెండు వైపుల నుంచి దాటిగా దూసుకొచ్చిన సమాచారంతో అది కాస్తా కొండెక్కింది. రాజీనామాలు సమర్పించి ముంబయిలో మకాం పెట్టిన అసంతృప్త ఎమ్మెల్యేలు మంగళ వారం ఉదయం తనను కలవాలంటూ స్పీకర్ పంపిన సందేశాన్ని బేఖాతరు చేసి- పిరాయింపు పిర్యాదులపై తమ వకీలును సంప్ర తించడానికి నాలుగు నెలల గడువు కోరడంతో 'రాజీకీయానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. విశ్వాస పరీక్షకు నిర్దిష్ట కాలపరిమి తిలో నిర్ధారిస్తూ రాష్ట్ర గవర్నర్ వజూభాయ్ వాలా ఒలకపోసిన అత్యుత్సాహాన్ని ఏ మాత్రం లక్ష్యపెట్టని పాలకపక్షం- ఈ నెల 17న సర్వోన్నత న్యాయపాలిక ఇచ్చిన మధ్యంతర ఆదేశాల పున ర్ఘనీక్ష జరిగితే, నయాగో భయానో అసంతుష్ట ఎమ్మెల్యేలను దారికి తెచ్చుకోవడం సాధ్యపడగలదనుకొంది. కాంగ్రెస్, జేడీ(ఎస్) వివిడిగా దాఖలు చేసిన న్యాయ సంకటాలపై సమాధానాన్ని వాయిదా వేసిన సుప్రీంకోర్టు జరుగుతున్న విశ్వాస పరీక్షపైనే దృష్టి సారించడంతో- విధిలేని పరిస్థితుల్లో అంతిమ యుద్ధానికి పాలక కూటమి సిద్ధపడింది. అధికార పక్షం నుంచి రాజీనామాల్ని ప్రోత్స హించి, ప్రభుత్వాన్ని కూల్చడంలో సఫలమైన కమలం పార్టీ- అసలు సిసలు జాతీయపక్షంగా దేశ ప్రజాస్వామ్య సంస్కృతిని పరిరక్షించే పద్ధతి ఇదేనా అని ఆత్మపరిశీలన చేసుకోవాలి!

ఎవరి కంపు వారికి ఇంపు అన్నట్లుగా పిరాయింపుల రొంపి నుంచి రాజకీయ ప్రయోజనాలు నొల్లుకోవడంలో అన్ని పార్టీలదీ తిలాపాపం తలా పిడికెడు. నిరుడు మే నెలనాటి ఎన్నికల్లో సాధా రణ మెజారిటీకి తొమ్మిది సీట్లు కొరతపడినా, ఏకైక పెద్దపార్టీగా భాజపానే అవిర్భవించిన సంగతి విస్మరించకూడదు. కమలం పార్టీ కంటే 1.8 శాతం ఓట్లు అధికంగా పోైనా, 78 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్- వ్యూహాత్మకంగా జేడీ (ఎస్)కు స్నేహ హస్తం సాచి, పట్టు మని 37 స్థానాలకే పరిమితమైన కుమారస్వామికే ముఖ్యమం త్రిత్వం ఇవ్వడానికి మొగ్గుచూపింది. చేతికి అందింది నోటికి అంద కుండా పోతోందన్న ఆక్రుసుతో తమువాడైన గవర్నర్ తోడ్పాటుతో ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసేసిన యెడ్యూరప్ప- విశ్వాస పరీక్షకూ నిలువలేక పైదొలగడం తెలిసిందే. భాజపాకు అధికారం దక్కినివ్వరాదన్న ఒకే ఒక అంశంలోతప్ప- పరస్పరం పొసగని రాజ కీయ శత్రులుగా జేడీ(ఎస్), కాంగ్రెస్‌ల కలహాల కాపురంపై ఎంతచె ప్పినా తక్కువే! ఆపరేషన్ కమలకు పోటీగా ఆపరేషన్ హస్త చేప ట్టాలన్న చర్చలు కాంగ్రెస్ బేటీలో సాగినా, ఆక్కడే నివురుగప్పిన అసమ్మతి నిప్పు కమలనాథులకు కోరిన వరమైంది. ఈ నెల ఆరున మొదలైన రాజీనామాల పరంపర పదమూరు మంది కాంగ్రెస్, ముగ్గురు జేడీ(ఎస్), ఇద్దరు స్వతంత్రుల దాకా సాగుతూ, సర్కారు మెజా రిటీ నిలువునా కోసుకుపోవడానికి కారణమైంది. 2008లో భాజపా తొలిసారి కర్ణాటక పీఠాన్ని సొంతంగా అధిష్ఠించినప్పుడూ కనీస మెజారిటీకి కొద్దిపాటి తరుగుపడితే, విపక్ష ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి దరిమిలా తన పక్షాన నెగ్గించి ఆపద్బాంధవి పాత్ర పోషించిన యడ్యూరప్పే ఇప్పుడు నెగ్గుకు రాగలిగింది. అదే ఎత్తుగడను నేడు సామూహికంగా అమలుచేసి, పిరా యింపుల్లో ప్రముఖుడ కొత్త కోణాన్ని ఆవిష్కరించిన భాజపా తెంప రితనం- పిరాయింపుల నిషేధ చట్టాన్ని క్రూరంగా అపహాస్యిస్తోంది.

అధికార పక్షంతో బొడ్డుపేగు బంధాన్ని తెంచుకొని సభాపతులు, పిరాయించిన ఎమ్మెల్యేల అర్హతానర్హతల నిర్ధారణపై ఏ విధంగా వక్ర రాజకీయాలకు పాల్పడుతున్నదీ నడుస్తున్న చరిత్ర చాటుతోంది. కేంద్రంలోని అధికార పక్షానికి తాబేదారులుగా భ్రష్టుపట్టిన గవర్నర్ల వ్యవ రాజ్యాంగ స్ఫూర్తి నిలువునా నీరోడుతోంది. ఈ మలిన వాతా వరణంలో తమ రాజీనామాల్ని సభాపతి సత్వరం ఆమోదించేలా ఆదేశించాలని కోరుతూ అసంతుష్ట ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టులో వ్యాజ్యం వెయ్యడమే కర్ణాటక వైచిత్రి. వేర్పాటు ఎమ్మెల్యేలు స్వీక రిస్తూ కలిసి రాజీనామాలు ఇవ్వాలని, వాటిపై అదే రోజు సభాపతి నిర్ణయం ప్రకటించాలనీ న్యాయపాలిక తాలి ఆదేశాలివ్వడం విచాద స్పదం అయింది. మరో దఫా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు- విశ్వాస పరీక్ష సందర్భంగా పార్టీలు జారీచేసే 'విప్' కొచెల్లుబాటు ప్రశ్నార్థకం చేసేలా ఉన్నాయి. ఈ కేసులో 'రాజ్యాంగ సమతుకాన్ని పాటించాల్సి ఉందంటూ- రాజీనామాలపై సభాపతి నిర్ణయానికి కాలావధి నిర్ణయించలేమన్న సుప్రీంకోర్టు, సభకు హాజరు కావాల్సిం దిగా అసంతుష్ట ఎమ్మెల్యేలను బలవంత పెట్టలేదని స్పష్టీకరించింది. నడుస్తున్న సభా కార్యక్రమాల్లో పాల్గొనాలో వద్దో అసంతుష్ట ఎమ్మె ల్యేల ఇష్టానికే వదిలేయాలన్న సుప్రీంకోర్టు నిర్ణయం రాజ్యాంగం పదో షెడ్యూలులోని క్లాజ్ 2 (బి)ని కొరగాదనిగా మార్చేస్తోందని న్యాయనిపుణులు మొత్తుకొన్నారు. పార్టీలు జారీచేసే 'విప్'నకు ఆయా సభ్యులంతా కట్టుబడాల్సి ఉండగా, తిరుగుబాటు ఎమ్మెల్యే లకు దక్కిన మినహాయింపు- ప్రమాదకర ఉదాహరణగా మిగులు తుందనీ వాపోతున్నారు. ఆ ఆదేశంపై కోరిన పునర్ఘనీక్ష విచార ణను కోర్టు వాయిదా వెయ్యడం, తిరుగుబాటుదారులు మోహం చాటు య్యడంతో- తమ పట్ల జరిగిన అన్యాయంపై ఎంత బలంగా అధి కార కూటమి గొంతు చించుకొన్నా విశ్వాస పరీక్షలో బేలగా మొహం వేలాడేసింది. కన్నడ రాజకీయం మిసరిని కొత్త సవాళ్లకు సరైన సమాధానాలు అన్వేషించకుంటే ఎవ్వుడైనా, ఎక్కడైనా ధనస్వామ్య దాదాగిరీకే అధికారం పాదాక్రాంతమవుతుంది!

అభివృద్ధికి వెన్నెల గొడుగు

దేశాన్ని పీడిస్తున్న ఆకలి, నిరుద్యోగం, రోగ బాధలను పరిష్కరించిన్లింది పోయి, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని చంద్రయాన్, మంగళ్‌యాన్ వంటి అంతరిక్ష ప్రయోగాలకు దారపోయడమెందుకు, దాని వల్ల ప్రయోజనమేమి టని కొంతమంది ప్రశ్నించవచ్చు. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం వల్ల కలిగిన ప్రయోజనం ఇండకపోవచ్చు. కానీ, ఆ పరిశోధనలపై తొలిక, మేధావరమైన వనరులను ఖర్చుపెట్టినందుకే పెట్టుబడిగా పెట్టకపోతే మనకు భవిష్యత్తూ ఉండదు. అంతెందుకు, అంతరిక్ష పరిశ్రమ ఫలాలను మనం పరమానం లోనే వినియోగించుకొంటున్నాం. ఇప్పుడు జీపీఎస్ ద్వారా ఏడైనా చిరు నామా వెతుక్కోవాలన్నా, ఏటీఎం నుంచి నగదు తీయాలన్నా, తాజా వాతా వరణ అంచనాలు తెలుసుకోవాలన్నా, మిత్రులకు చరవాణిలో సంక్షిప్త సందేశాలు పంపలన్నా అంతరిక్షంలో తిరిగే ఉపగ్రహం లేకుండా పని జరగదు. రోడ్డులో ఏర్పరచుకున్న మొలిక వస తుల వల్ల డిజిటల్ విప్లవం ఊపందుకొంది. ఖనిజ వనరుల అన్వేషణ, సముద్ర పరిశోధన సులభమయ్యాయి. దేశం ఆర్థి కంగా ముందంజ వేస్తూ కొత్త ఉపాధి అవకాశాలు పుట్టుకొస్తు న్నాయి. ఆమెరికా ఇంతవరకు 2,500 కోట్ల డాలర్లు (ఇప్పటి విలువలో 10,000 కోట్ల డాలర్లు) వెచ్చించి, 15 ఆపోలో యాత్రలు నిర్వహించింది. సీల్ ఆర్మ్ స్ట్రాంగ్ తడిలర వ్యోమగా ములను చంద్రుడిపై దింపిన ఘన యాత్రలు పిటిలో ఉన్నాయి. 2017లో చైనా 840 కోట్ల డాలర్లు వెచ్చించి చాంగ్ సోకను చంద్రుడి మీద దింపింది. 1960ల, 70లలో రష్యా 2,000 కోట్ల డాలర్ల వ్యయంతో అనేకసార్లు మానవ రహిత వ్యోమనౌకలను చంద్రుడిపైకి పంపింది. కానీ, భారతదేశం కేవలం 14 కోట్ల డాలర్ల వ్యయంతో చంద్రయాన్-1ను ప్రయోగించడం నిజంగా అద్భుతం. గడచిన 50 ఏళ్లలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహిం చిన ప్రయోగాలు, దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన విద్య, టెలిమెడిసిన్, కమ్యూనికేషన్లు, వ్యవసాయం, వాతావరణ పరిశోధన రంగాల్లో ఫలగాలికి తోద్పడ్డాయి. దీంతోపాటు ఇతర దేశాలకు అంతరిక్ష సేవలు అందించి రూ. 421 కోట్ల విలువ మారక ద్రవ్యాన్ని ఆర్జించింది.

దేశాల పరుగు పందెం

ప్రస్తుతం వివిధ దేశాలు రెండు కారణాల వల్ల అంతరిక్షంపై దృష్టి కేంద్రీకరించాయి. అవి- పరిశోధన, అభివృద్ధి. వీటిలో ఒకటి లేనిదే రెండోది లేదు. ఆదే సమయంలో అభివృద్ధి అన్ని దేశాల మధ్య పోటీ పెంచుతుంది. అభివృద్ధి సాధనకు వనరులు కావాలి. చంద్ర, కుజ గ్రహాల మీద ఉన్న ఆమూల్య ఖనిజ, ఇంధన వనరులను వాణిజ్య ప్రాతి పదికన ఉపయోగించుకునే దేశాలు ప్రగతి పరుగు పందెంలో ఆగ్రగాము లవుతాయి. ఈ రేసులో ముందువరుసలో నిలవడానికి భారత్ చంద్ర డిపై ఉన్న హీలియం 3 నిక్షేపాల కోసం పోటీ పడుతోంది.

చంద్రుడిపై దాగిన ఆమూల్యమైన హీలియం 3 నిక్షేప లను వెలికితీయడం ద్వారా అర్థికంగా కొత్త శిఖరాలకు ఎదగడానికి సమాయత్తమవుతోంది. హీలియం 3 అన్వే షణ చంద్రయాన్ 2 ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. హీలియం 3 సౌర వాయువుల్లో ఉంటుంది. ఆ వాయువులు భూమ్మీద పరిఢలాల్ని తాకకుండా ఆయస్కాంత క్షేత్రం అడ్డుకొం టుంది. చంద్రుడిపై వాతావరణం ఉండదు కనుక హీలియం 3 నేరుగా చంద్రోపరితలాన్ని చేరుతుని అక్కడి మట్టిలో కలిసిపోతుంది. చంద్రుడిపై నెలకు కొద్ది కిలోమీ టర్ల లోతులోనే 11 లక్షల టన్నుల హీలియం 3 నిక్షేప లున్నట్లు అంచనా. చంద్రుడిపై మట్టిని 600 డిగ్రీల సెంటీ గ్రేడ్ ఉష్ణోగ్రతలో వేడి చేస్తే హీలియం 3 విడువల వవు తుంది. దాన్ని భూమికి తీసుకొచ్చి అణు సంయోగ (ఫ్యూజన్) రియాక్టర్లలో ఇంధనంగా ఉపయోగించి కారు చౌకగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవచ్చు. భావి చంద్రయాన్ ప్రయోగాలు ఇండుకు బాట వేయబోతోన్నాయి.

హీలియం 3 పోటోప్ యాపత్ ప్రపంచ ఇంధన అవసరాలను దాదావు 10 వేల సంవత్సరాల పాటు తీర్చగలదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కేవ లం 40 టన్నుల హీలియం 3 ఆర్థరాజ్యం అమెరికా విద్యుత్ గిరాకీని ఏడా దినాలు తీర్చగలదు. ఈ లెక్కన ఒక్క టన్ను హీలియం 3 విలువ 700 కోట్ల డాలర్లు (రూ.49,000కోట్లు) అన్నమాట. చంద్రుడి మీదున్న మొత్తం 11 లక్షల టన్నుల హీలియం 3 విలువ కొన్ని లక్షల కోట్ల డాలర్లు ఉంటుంది. అక్కడి నుంచి హీలియం 3ని భూమికి తెచ్చి విక్రయించే దేశం శాస్త్రవేత్తల అంచనా. ఆ మాత్రం నిక్షేపంతోనే వందల సంవత్సరాల పాటు ఇండన అవసరాలు తీర్చుకోవచ్చు వ్యూజన్ రియాక్టర్లలో కాలుష్య రహి తంగా విద్యుదుత్పాదన చేయవచ్చు. అది భూతాపాన్ని తగ్గించి పర్యావర ణానికి ఎంతో మేలు చేస్తుంది.

హీలియం 3 వైద్యరంగంలోనూ ఎంతో ఆక్సరకొస్తోంది. ఉబ్బసం, సిక్కిల్ సైటోసిస్ వంటి శ్వాసకోశ వ్యాధుల నిర్ధారణకు ఉపిరితిత్తుల స్కానింగ్ చిత్రాలు తీయడానికి హీలియం 3 ఉపకరిస్తుంది. మొత్తం శరీరాన్ని చిత్రించే ఎమఆర్ఐ స్కానింగ్‌లోనూ హీలియం 3ని ఉపయోగించవచ్చు. కానీ, భూమి మీద ఈ ఎసోటోప్ చాలా అరుదు. హైడ్రోజన్ బాంబుల్లో ఉపయోగించే ట్రిటియం క్షయికరణ నుంచి పుట్టే హీలియం 3 ఒక్కటే శరణ్యంగా ఉండేది. 2000ల దశకంలో అమెరికా, రష్యాలు వేలాది హైడ్రోజన్ బాంబులను నిర్వీర్యం చేశాయి. ఆ ప్రక్రియలో లభ్యమైన హీలియం 3ని ఇంతవరకు వైద్య ప్రయో జనాలకు వినియోగిస్తూ వచ్చాయి. ఇప్పుడు ఆ నిల్వలూ జాలీ అయిపోతున్నాయి. కాబట్టి చంద్రుడి మీద నుంచి హీలియం 3ని తీసుకురాక తప్పదు. ఇంకా చంద్రుడి మీద ఉన్న జలవన రులూ మానవ నివాసాలకు కీలకం కానున్నాయి. ఏతావతా కుజుడు ఇతర గ్రహాలకు వెళ్లే నౌకలకు చంద్రుడు ఇంధన, జల సరఫరా కేంద్రంగా అవతరిస్తుంది. సౌర మటుబలంలో మాన వుడి విస్తరణకు తొలి మెట్టు అవుతుంది. ఆ ఉజ్వల భవిత్వం లోకి భారతదేశం చంద్రయాన్, మంగళ్ యాన్‌లతో సాహసి కంగా ముందడుగు వేస్తోంది.



బహుళ ప్రయోజనాల చంద్రయాన్-2

ఆర్థికంగా అన్ని దేశాలూ శాసించగలుగుతుంది. దీన్ని గ్రహించిన భారత దేశం హీలియం 3 విషయంలో స్వావలంబన సాధించాలని ఆశిస్తోంది.

మైనా చంద్రుడి మీద దింపిన చాంగ్ వ్యోమ నౌక హీలియం 3ని ఇప్ప టికే ప్రయోగాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. చంద్రుడిపై భవిష్యత్తులో ఏర్పరచే మానవ నివాసాల ఇంధన అవసరాలను తీర్చడానికి హీలియం 3 నిక్షేపాలను ఉపయోగించుకునే విషయమై పరిశోధనలు జరపాలని బరోపా అంతరిక్ష పరిశోధన సంస్థ (ఈఎసఏ) పలు ప్రైవేటు కంపెనీలను వరమా యించింది. అమెరికా, రష్యాలు కూడా ఆదే బాటలో పయనిస్తున్నాయి. 2025లకల్లా చంద్రుడి మీద తవ్వకాలు చేపట్టాలని బరోపా శాస్త్రవేత్తల తల పెట్టారు. ఆదే జరిగితే ప్రపంచంలో అందరికన్నా ముందు ఈ మహత్ సాధించినది బరోపా ఖండమే అవుతుంది. చంద్రుడిలోని హీలియం 3 నిక్షే పాల్లో 25 శాతాన్ని మాత్రమే భూమికి తీసుకురాగలుగుతామని కొందరు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

ఇస్రో విజయ పరంపర

భూమికి దిగువన్న దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘ (సార్క్) సభ్య దేశాలకు సాంకేతిక సేవలు అందించి రాజకీయ సామరస్యం పరిఢవించడానికి భారత్‌కు అంతరిక్షం తోడ్పడుతోంది. దక్షిణాసియా సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసమే ప్రత్యేకంగా ఓ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తానని భారత్ ఇటీవల ప్రతిపా దించింది. దీనివల్ల దక్షిణాసియా దేశాల సమగ్రాభివృద్ధి మరగనిగా ఈ ప్రాంతంలో భావి భద్రత అవసరాలకు పూచీత్వ వహించగలుగుతుంది. ఇప్పో 1969లో ప్రారంభమైనప్పటి నుంచి భారతదేశాన్ని అంతరిక్ష ప్రయోగాల్లో మున్నుంచుతు తీసుకెళ్లోంది. 2015-2018 మధ్య విదేశాల కోసం ఉపగ్రహాల ప్రయోగంతోపాటు సుదేశంలో అంతరిక్షం ద్వారా కమ్యూనికేషన్ సేవలు అందించడం, భూ పరిశీలన వంటి కార్యకలాపాల ద్వారా రూ.5600 కోట్లు ఆర్జించింది. కేవలం ఒక హాలీవుడ్ సినిమా బడ్జెట్ కన్నా తక్కువ వ్యయంతో కుజగ్రహం మంగళ్‌యాన్ చేపట్టి అంతర్జాతీయ ప్రశంసలు అందు కుంది. ఇంకా 2018 పిబ్రవరిలో ఒకే హాహాన నౌక ద్వారా 104 ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టి అనితరసాధ్య రికార్డును సాధించింది. ఒకే నౌకతో 37 ఉప గ్రహాలను ప్రయోగించడం పాత రికార్డు. 2019 పిబ్రవరిలో ఇస్రో పీఎస్‌ఎల్వీ రాజెట్ ద్వారా ఎమ్శాట్, మరి 28 అంతర్జాతీయ ఉపగ్రహాలను ప్రయోగించింది. 2022లో భారతీయ మోనుడా మొలను అంతరిక్షంలోకి పంపడానికి ఇస్రో నమంకట్టింది. ముగ్గురు వ్యోమగాములను రోదసిలోకి తీసుకెళ్లి, తిరిగి భూమి మీదకు తీసుకురావడానికి 3.7 టన్నుల గగన్‌యాన్ నౌకను సిద్ధం చేస్తోంది. ఈ ఏడు రోజుల యాత్ర విజయవంతం కాగానే భూక్షణంలో సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని పంపి పీటి కాలం నిర్వహించాలని భారత్ లక్ష్యిస్తోంది. అంతరిక్ష రంగంలో భారత్ సాధిస్తున్న విజయాలు మన బాలలకు, యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిల్చున్నాయి. సైన్స్, ఇంజినీరింగ్ చదు వుల్లో రాణించి తామూ రోదసిలో విజయ పతాక ఎగురవేయా లనే సంకల్పాన్ని బాలలకు కలిగిస్తున్నాయి.

– డాక్టర్ కె.బాలాజీరెడ్డి

దాహార్తి తీర్చే జాబిలి

చెన్నై జల సంక్షోభం వంటివి తీర్చడానికే అంత రిక్ష ప్రయోగాలు తోడ్పడి ప్రజా శ్రేయస్సుకు భరోసా ఇస్తాయి. ప్రస్తుతం చెన్నై తాగునీటి అవసరాలను తీర్చడానికి కొన్ని నిర్వవజ్ఞీకరణ కర్మాగారాలను నెలకొల్పినా, సముద్ర జల శుద్ధికి ఇండనంపై భారీ వ్యయం చేయాల్సి వస్తోంది. వివిధ నిర్వవజ్ఞీకరణ చేపట్టాలంటే ఆదుపడుతున్న అంశమిదే. చంద్రుడి మీద నుంచి హీలియం 3 నిక్షేపాలను భూమికి తీసు కొచ్చి అణు సంయోగ ప్రక్రియ ద్వారా చౌకగా సముద్ర జలాన్ని తాగునీరుగా మార్చి సీటికర వును అడిగమించవచ్చు. ఈ ప్రక్రియ వల్ల రేడియో ధార్మిక వెలువడదు కాబట్టి వర్యావ రణానికీ ఎంతో హితమైనది.

శ్రీలంకలో 'సోఫా' చిచ్చు

శ్రీలంకలో ఈస్టర్ బాంబుదాడులను మరువక ముందే ఒక రాజకీయ దుమారం చెలరేగింది. అయిదేళ్ల 'స్టేటస్ ఆఫ్ ఫోర్సెస్ అగ్రిమెంట్' (సోఫా) కుదుర్చుకునే అంశంపై అధ్య క్షుడు సిరిసేన, ప్రధాని విక్రమ సింఘేకు మధ్య వివాదం రాజుకొంది. అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన ఈ ఒప్పం దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనివల్ల దేశ సార్వభౌ మత్వమే ప్రశ్నార్థకంగా మారుతుందన్నది ఆయన వాదన. పెద్దదేశాల చిన్న దేశాల్లో తమ స్థావరాలు ఏర్పాటు చేసు కొనేటప్పుడు ఇటువంటి ఒప్పందాలు చేసుకోవటాయి. ప్రపంచలోనే అత్యధికంగా ఆమెరికా 115 దేశాలతో ఇలాంటి ఒప్పందాలు చేసుకొంది. ఆయా దేశాల్లో దిపులు నిర్వహించే వారయి దేశ దళాలకు దియున్నా ఒప్పందం కింద దొత్యకార్యాలయ సిబ్బందికి లభించే రక్షణ లభి స్తుంది. ఆమెరికా దళాలు ఏడైనా నేరాలకు పాల్పడితే వారిని విచారించి, శిక్షించే అధికారం శ్రీలంకకు లేకుండా పోతుంది. రేడియో తరంగాల వినియోగంపై ఆమెరికా దళాలకు స్వేచ్ఛ లభిస్తుంది. 'ఈ ఒప్పందం చేసుకోవడం కన్నా, రాజ్యాంగ సవరణ చేసి దేశాన్ని ఆమెరికాలో కొత్త రాష్ట్రంగా ప్రకటించడం ఉత్తమం' అంటూ శ్రీలంక ప్రధాన మెంబలో జనత విముక్తి పెరమున (జేవీపీ) ఎంపీ విమల్ రత్నాయకే మండిపడ్డారు. ఇక్కడ కీలకమైన విషయం ఏమిటంటే సోఫా ఒప్పందం ఒక్కటే ఏ దేశం చేసుకోలేదు. ఇది దళాలకు దొత్యపరమైన రక్షణ మాత్రమే ఇస్తుంది. సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకొనే సమ యంలో దీంతోపాటు మరికొన్ని ఒప్పందాలు కలిసి చేసు కొంటాయి. ఆమెరికా కూడా అంతే. ఈ ఒప్పందానికి ఫునాదిగా 'ది ఆక్సిజన్ అండ్ క్రాస్ సర్వీసింగ్ అగ్రి మెంట్ (ఏసీఎసఏ)'ను చేసుకొంది. కాబోతే ఈ ఒప్పందం 2007లో పదేళ్ల కాలపరిమితితో చేసుకొంది. అప్పట్లో ఆమెరికా తరపున రాబర్ట్ ఓబ్రేన్, శ్రీలంక రక్షణ శాఖ కార్యదర్శి గోతబయ రాజపక్సే సంతకాలు చేశారు. ఆమెరికా పొరుగున ఉన్న గోతబయ శ్రీలంక తరపున ఒప్పందంపై సంతకం చేయడం విచిత్రం. ఆ ఒప్పంద ప్రతిని పాత్రమెంబర్ సైతం ఇవ్వకుండా ఆత్యంత రహ స్యంగా ఉంచారు. కనీసం సింహళ భాషలోకి తర్జుమా కూడా చేయలేదు. అప్పట్లో ఏ రాజకీయ పార్టీ చప్పుడు చేయలేదు. 2017లో మరోసారి ఈ ఒప్పందాన్ని ఎటు వంటి కాలపరిమితి లేకుండా పునరుద్ధరించుకున్నప్పుడూ శ్రీలంక రాజకీయ వేదిక నుంచి పెద్దగా పట్టించుకోలేదు. దీంతో అసరమైనప్పుడు అమెరికా నావికాదళ నౌకలు శ్రీలంక లోని ఓడరేవులో నిలిపేందుకు అవకాశం ఏర్పడింది. దీన్ని మరో మెట్టు ముందుకు తీసుకెళ్లా అమెరికా ఇప్పుడు 'సోఫా' ఒప్పందాన్ని తెరపైకి తెచ్చింది.

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శ్రీలంక కీలక కావడంతో చైనా, భారత్-అమెరికాలు ఆధిపత్య పట్టు సాధించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో శ్రీలంకలో నేతలు చైనా, అమెరికా పర్లలుగా విడిపోయారు. 2015 ఎన్నికల్లో అమెరికా సిరిసేన-రణిల్ విక్రమ సింఘే వర్గాలకి మద్ద తుగా నిలిచింది. అధ్యక్షుడు సిరిసేన, ప్రధాని విక్రమ సింఘే మధ్య అధికార కోసం కుమ్ములాట మొదల య్యాక అమెరికా విక్రమ సింఘే పక్షాన నిలబడింది.

అధ్యక్షుడు సిరిసేన ప్రధాని విక్రమ సింఘే

పట్టుకోసం అమెరికా యత్నం

దీంతో సిరిసేన చైనా వైపు మొగ్గి, విక్రమ సింఘేకు పోటీగా మహింద రాజపక్సేతో జతకలిశారు. విక్రమసింఘ మేను గద్దె దింపడానికి తీవ్రంగా ప్రయత్నించి భంగప డ్డారు. ఈ రాజకీయ పరిణామాలు చోటుచేసుకొన్న ఏడా దిలోపే తప్పర్ బాంబుదాడులు జరిగాయి. దీనికి సంబం ధించిన సహా సమాచారాన్ని ముందే లంకకు తెలియజే శామని భారత బృందాలు చెప్పినప్పటికీ అధ్యక్షుడు సిరి సేన గుండెల్లో రాయిపడ్డట్లయింది. ఎన్నికలవేళ ఈ విషయం తన పట్టిముంచుతుందనే భయం ఆయనను పట్టుకొంది. బాంబుదాడుల విచారణలో సాయం చేస్తా మన్న అమెరికా భద్రతా బృందాలను వెనక్కి పంపేయడం కూడా సిరిసేన వెనకాడలేదు. దాడులు ఇద్దదాడుల పనికాదని, స్థానిక ద్రగ్ మాఫియా వ్యవహార మని ఆయనే తేల్చేశారు. ఉగ్రవా దంపై పోరులో భారత్‌కు కాదని నైనా సాయం కోరారు. దీనికి చైనా 1.4 కోట్ల డాలర్ల సాయంతోపాటు 80 లక్షల డాలర్ల విలువైన 100 జీప లనూ లంక భద్రతా బృందాలకు సమకూర్చింది. మరో వైపు అమెరికా కూడా శ్రీలంకలో సముద్ర గస్తీని మెరు గుపరచుకోనేందుకు 3.9 కోట్ల డాలర్ల సాయం అందజే సింది. ఇండో-పసిఫిక్ నడిబొడ్డున కీలకమైన ప్రాంతంలో ఉన్న శ్రీలంకలో గతంలో విజయవంతంగా అధికార మార్పిడిని ప్రభావితం చేసిన అమెరికా, ఈసారి అధ్యక్ష ఎన్నికల పై గురిపెట్టిందనేది అధ్యక్షుడు సిరిసేన భయం. అందువల్లఅమెరికాకు వ్యతిరేకంగా బలమైన జాతీయ వాదాన్ని తుజాలకు ఎత్తుకొన్నారు. అమెరికాతో 'సోఫా' ఒప్పందాన్ని బూచిగా చూపిస్తూ తానే దేశ సార్వభౌమా దికారాన్ని కాపాడగలనని నమ్మకం ప్రజల్లో కలిగించేం దుకు ప్రయత్నిస్తున్నారు.

ప్రపంచ వాణిజ్య మార్గాలకు గుండెకాయ వంటి ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పట్టునిలపుకోవడం భారత్, అమెరికాలకు చాలా కీలకం. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఉన్న డీగో గార్షియాలో అమెరికాకు భారీ నౌకాస్థావరం ఉంది. ఇటీవలి బాస దీర్ఘాంశ ప్రకారం ఆ ప్రాంతం మారిపోకుండా చెందినదిగా తేల్చారు. దీంతో ముందుజాగ్రత్తగా మరోస్థావరం కోసం అమెరికా ఆన్వే షణ జరిపి, శ్రీలంకలోని ట్రింకొమలీ ఓడరేవు అనువైన దిగా గుర్తించింది. శ్రీలంకతో సోపా ఒప్పందం కుదిరితే మిమగ వాహక నౌకలను ఇక్కడ నిలిపి, దళాలు కార్యక లాపాలు నిర్వహించే వీలు కలుగుతుంది. భారత్ కోణంలో చూస్తే హిందూ మహాసముద్రంలో చైనా తన ప్రాబల్యం పెంచుకోవడం పెద్ద తలనొప్పి వ్యవహారం. భారత్‌ను కొన్ని దిశలనుద్ర దూరంలో ఉన్న శ్రీలంకలో చైనా బలపరిచే వ్యక్తులు అధికారం చేపడితే మన దేశ వ్యూహాత్మక ప్రయోజనాలు దెబ్బతింటాయి. దీంతో జపా నీతో కలిసి చైనాను అధుకునేందుకు ప్రయత్నిస్తున్న అర్థి కంగా బలం చాలదులేదు. ఈ నేపథ్యంలో వ్యూహాత్మక బాగస్వామి అయిన అమెరికా రంగప్రవేశం చేయడం మనకు మరింత బలాన్ని ఇస్తుంది. కాబోతే, మనం అగ్ర రాజ్యాల ఎదగాల్సిన ప్రాంతంలో మిత్రవేశ ప్రాబల్యం పెరిగిపోతుంది!

– పెద్దింటి ఫణీకిరణ్

ఈనాడు లేఖలు

ఆస్పత్రులను పరిపుష్టం చేయాలి

ఆనారోగ్యానికి గురైతే చికిత్స మందులకయ్యే వ్యయం భరించలేని నిరుపేదలు భారతదేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారని ఎన్నో సర్వేలు చెబుతు న్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందక తప్పనిసరై ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లన్న ఎందరో తాము కూచవెబుక్కున్న సొమ్మంతా దారపోసి చిది కిపోతున్నారు. మందుల పేరుతోనే ఆస్పత్రులు చేలాది రూపాయలు వసూలవుతున్నాయి. ఇక ఖరీదైన శస్త్రచికిత్సలు సరేసరి. ఏ పెద్ద దొర ణులనుంచి పేదవారిని ప్రభుత్వం కాపాడాలి. సర్కారీ ఆస్పత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తేనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది. మందుల సరపరా మెరుగ్గా ఉండేలా చూడాలి. జనరిక్ మందులపై అవగాహన కల్పిస్తే, ఆర్థికంగా సామాన్య ప్రజలకు ఎంతో ఊరట కలుగుతుంది.

- నల్లంశెట్టి నరేష్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్

'పుర చట్టం' ముదావహం

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఆమోదించిన కొత్త పురపాలక చట్టంలోని అంశాలను ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేలా పొందుపర చారు. జవాబుదారీతనాన్ని అధికారులకు నిరం తరం గుర్తు చేస

ఒప్పందాలు రెండు.. ఒక్కటే మాట!

కశ్మీర్ వివాదం ద్వైపాక్షిక అంశమేనన్న శిమ్లా ఒప్పందం, లాహోర్ ప్రకటన

కశ్మీర్ వివాద పరిష్కారంలో ప్రధాని నరేంద్ర మోదీ తన సహాయం కోరారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. భారత రాజకీయ వర్గాల్లో కాక రేపుతున్నాయి. కశ్మీర్ వివాదం పూర్తిగా భారత్, పాక్ మధ్య ద్వైపాక్షిక అంశమని.. ఇందులో తృతీయ పక్షం జోక్యానికి ఆస్కారం లేదని భారత్‌లో పార్టీలకతీతంగా అందరూ స్పష్టం చేస్తున్నారు. దాయాది దేశాల మధ్య కుదిరిన శిమ్లా ఒప్పందం-1972, లాహోర్ ప్రకటన-1999లే ఇందుకు నిదర్శనమంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ రెండు ఒప్పందాలు ఎలాంటి పరిస్థితుల్లో కుదిరాయి? అవి ఏం చెప్తున్నాయి? అనే అంశాలను ఓసారి పరిశీలిద్దాం.

లాహోర్ ప్రకటన

భారత్, పాక్ రెండూ అణ్వాయుధ దేశాలుగా అవతరించి, ద్వైపాక్షిక సంబంధాలు క్షీణిస్తున్న సమయంలో ఉద్రిక్తతలను నివారించే దిశగా కుదిరిన ఒప్పంద మిది. లాహోర్‌లో చరిత్రాత్మక శిఖరాగ్ర సదస్సు ముగిశాక 1999 ఫిబ్రవరి 21న అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ, పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ 'లాహోర్ ప్రకటన'పై సంతకం చేశారు. అదే ఏడాది ఇరు పార్లమెంటులు దాన్ని ఆమోదించాయి.

ఒప్పందంలోని ముఖ్యాంశాలివీ..

- అణ్వాయుధాలను ఎవరూ ఇష్టారాజ్యంగా విని యోగించకూడదు.
- అణ్వస్త్ర సమాచార్పాలనలో ఇరుదేశాల మధ్య సంయమనం తలెత్తకుండా జాగ్రత్త వహించాలి.
- అణ్వాయుధశాలల అభివృద్ధిపై పరస్పర అవగాహన కుదిరింది.
- శాంతియుతంగా కొనసాగేందుకుగాను ఐరాస ప్రజాస్వామిక, విశ్వవ్యాప్తంగా ఆమోదం పొందిన ఇతర నియమావళి కట్టుబడి ఉండాలి.
- శిమ్లా ఒప్పందాన్ని కాగితాలకే పరిమితం చేయకుండా సంఘర్షణల అమలు చేయాలి.

- అణ్వస్త్రవ్యాప్తికి అడ్డుకట్ట వేయడంతోపాటు అణు నిరాయుధీకరణకు సంబంధించి అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండాలి.

ఉగ్రవాదంపై పోరుకు సై

ఉగ్రవాదంపై పోరాటాని లాహోర్ ప్రకటనలో భారత్, పాక్ తీర్మానించుకున్నాయి. అంతర్గత వ్యవహారాల్లో పరస్పరం జోక్యం చేసుకోవద్దని కూడా నిర్ణయించుకున్నాయి.

కశ్మీర్ అంశంపై..

కశ్మీర్ సమస్య సహా ద్వైపాక్షిక అజెండాలోని అన్ని వివాదాలు త్వరగా, శాంతియుతంగా పరిష్కారమయ్యేలా చర్చల ప్రక్రియను ముమ్మరం చేయాలి.

శిమ్లా ఒప్పందం

ఇది శాంతి ఒప్పందం. 1947లో భారత విభజన జరిగిన తర్వాత ప్రస్తుత బంగ్లాదేశ్.. పాకిస్థాన్‌లో భాగంగా ఉండేది. స్వాతంత్ర్యం కోసం 1971లో పాక్‌తో బంగ్లాదేశ్ యుద్ధం ప్రారంభించింది. బంగ్లాదేశ్ మిత్రపక్షంగా మన దేశం ఆ యుద్ధంలో ప్రవేశించింది. చలికాలం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. భారత్-పాక్ యుద్ధంగా అది అవతరించింది. నాటి యుద్ధం ముగిశాక 1972 జులై 2న హిమాచల్ ప్రదేశ్ రాజధాని శిమ్లాలో భారత్, పాక్ శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. అప్పటి భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, పాకిస్థాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో దానిపై సంతకాలు చేశారు. శిమ్లా ఒప్పందంగా అది ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇరుదేశాల పార్లమెంటులు ఈ ఒప్పందాన్ని 1972లోనే ఆమోదించాయి.

ఒప్పందంలోని ముఖ్యాంశాలివీ..

- ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతినేందుకు కారణమైన సంఘర్షణకు తెరదించాలి.
- పరస్పరం స్నేహపూర్వక, సామరస్య సంబంధాల కోసం కృషిచేయాలి.
- బలగాలను ఉపసంహరించుకోవాలి.
- యుద్ధ ఖైదీలను సద్భావనకి అప్పగించాలి.
- 1971 యుద్ధం పూర్వపు శాంతియుత పరిస్థితులను తిరిగి తీసుకురావాలి.
- అన్ని వివాదాలను నేరుగా ద్వైపాక్షిక సంప్రదింపులతో ఉమ్మడి అంగీకారం సాధించడం ద్వారా పరిష్కరించుకోవాలి.
- జాతి సమైక్యత, ప్రాదేశిక పరిపూర్ణత, రాజకీయ స్వాతంత్ర్యం, సార్వభౌమ సమానత్వాన్ని ఇరుదేశాలు పరస్పరం గౌరవించుకోవాలి.

నియంత్రణ రేఖ ఆవిర్భావం

1971 డిసెంబర్ 17 నాటి కాల్పుల విరమణ రేఖనుశిమ్లా ఒప్పందం 'నియంత్రణ రేఖ(ఎల్‌ఓసీ)'గా మార్చింది. దీనిపై ప్రాంతాలను భారత్, పాక్ ఏ పక్షంగా రేఖను మార్చుకోవడాన్ని ఒప్పందంలో ఉంది.

కశ్మీర్ ద్వైపాక్షిక అంశం

శిమ్లా ఒప్పందంలో కశ్మీర్‌కు సంబంధించి కీలక ప్రస్తావన చేశారు. కశ్మీర్ వివాదం పూర్తిగా భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక అంశమని అందులో పేర్కొన్నారు. శిమ్లా ఒప్పందాన్ని చూపిస్తూనే.. కశ్మీర్ వివాదంలో బయ్యర్జాజ్ సమితి సహా మరే తృతీయ పక్షమూ జోక్యం చేసుకోకుండా భారత్ పలుమార్లు అడ్డుకుంది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

బ్రిటన్ నూతన ప్రధాని బోరిస్ జాన్సన్

కన్జర్వేటివ్ పార్టీ నేతగా ఎన్నిక

లండన్: గ్రేట్ బ్రిటన్ సేవ్యంలో రాజకీయ సంక్షోభానికి గురైన బ్రిటన్‌కు కన్జర్వేటివ్ పార్టీ సీనియర్ ఎంపీ బోరిస్ జాన్సన్ (55) కొత్త ప్రధానమంత్రి కానున్నారు. మంగళవారం ఆయన కన్జర్వేటివ్ పార్టీ నేతగా గెలుపొందారు. వివిధ దశల్లో వడపోత తర్వాత బ్రిటన్ విదేశ వ్యవహారాల మాజీమంత్రి బోరిస్ జాన్సన్, ప్రస్తుత విదేశీ వ్యవహారాల మంత్రి జెరిమీ హంట్ పోటీలో నిలిచారు. కన్జర్వేటివ్ పార్టీ సభ్యుల్లో మూడింట రెండువంతుల మంది జాన్సన్ వైపే మొగ్గుచూపారు. తెరిసా మే బుధవారం బకింగ్‌హామ్ ప్యాలెస్‌కు వెళ్లి ఎలిజబెత్ రాణికి రాజీనామా సమర్పించనున్నారు. ఆ వెంటనే బోరిస్ జాన్సన్ నూతన ప్రధాని బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. జాన్సన్‌కు గట్టి మద్దతుదారులైన భారత సంతతికి చెందిన ఎంపీలు ప్రీతిపాటిల్, రిషి సునాక్ ఇద్దరికీ మంత్రి పదవుల్లో ప్రాధాన్యం లభించే అవకాశం ఉంది. రిషి సునాక్ ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్.ఆర్. నారాయణమూర్తి అల్లుడు. ప్రధాని నరేంద్ర మోదీతోనూ బోరిస్ జాన్సన్‌కు వ్యక్తిగత పరిచయం ఉంది. బోరిస్ జాన్సన్ మాజీ భార్య మెరీనా వీలర్ తల్లి టీప్ కౌర్ భారతీయురాలే. ఆయన పలుమార్లు తాను భారత్‌కు అల్లుడినని చెబుతూ ప్రవాసభారతీయులకు దగ్గరయ్యారు.

చైనా మాజీ ప్రధాని లీ పెంగ్ మృతి

ఈయన తియానన్మెన్ స్క్వేర్ అణచివేతలో కీలక పాత్రధారి

బీజింగ్: చైనా మాజీ ప్రధానమంత్రి లీ పెంగ్ (91) మరణించారు. తియానన్మెన్ స్క్వేర్ అణచివేతలో పాత్ర కారణంగా ఆయనను 'బీజింగ్ కసాయి' అంటారు. నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ స్థాయీసంఘం మాజీ ఛైర్మన్ కూడా అయిన లీ పెంగ్ ఆనారోగ్యంతో మరణించినట్లు షిన్హువా వార్తాసంస్థ ప్రకటించింది. విద్యార్థుల, కార్మికుల, ఇతర వర్గాలవారు ప్రజాస్వామ్యం కోసం ఉద్యమం చేసి, తియానన్మెన్ స్క్వేర్ వద్ద గుమిగూడారు. దాంతో 1989 మే 20న లీ పెంగ్ సైనికపాలన విధించారు. రెండువారాల తర్వాత జూన్ 3వ తేదీ అర్ధరాత్రి దాటాక సైనికులు ఉద్యమకారులపై తుపాకీ కాల్పులతో రక్తపాతం సృష్టించారు. ఆ హత్యాకాండలో కొన్నివేల మంది మరణించారని అంచనా. 1928లో కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన ఆయన.. తన తండ్రికి నాటి ప్రభుత్వం మరణశిక్ష విధించడంతో అనాథ అయ్యారు. తర్వాత చైనా మాజీ ప్రధాని చౌ ఎన్ లై దంపతులు లీ పెంగ్‌ను సాకారు. లీ పెంగ్‌కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

అయోధ్యలో 251 మీటర్ల రాముడి విగ్రహం

లఖ్‌నవూ: అయోధ్యలో సరయూ నదీ తీరాన 251 మీటర్ల ఎత్తైన శ్రీరాముడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. పండ ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనది అవుతుందని చెప్పారు. పండ ఎకరాల ప్రాంగణంలో శ్రీరాముడి జీవిత చరిత్రను వివరించే డిజిటల్‌మ్యూజియం, గ్రంథాలయం, పరిశోధన శాల, పార్కింగ్, లాండ్‌స్కేపింగ్, పర్యాటకులకు అవసరమైన వసతులు ఉంటాయని తెలిపారు.

EDUCATION
★ SEATS : BVSc / Ag.B.Sc / MVSc/ Ag.M.Sc/ LL.B/ Ph.D : 7076407126

దేశంలో 23 నకిలీ వర్సిటీలు

దిల్లీ: దేశంలోని 23 విశ్వవిద్యాలయాలకు గుర్తింపు లేదని, అని నకిలీవని విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ (యూజీసీ) ప్రకటించింది. వాటిలో 8 ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉన్నాయి. విద్యార్థులు ఆయా సంస్థలలో చేరొద్దని యూజీసీ హెచ్చరించింది. ఈ విద్యాసంస్థల్ని యూజీసీ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని యూజీసీ కార్యదర్శి రజనీశ్ జైన్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో వారణాసిలో సంస్కృత విశ్వవిద్యాలయం (వారణాసి), మహిళా గ్రామ విద్యాపీఠ్/విశ్వవిద్యాలయ (ప్రయాగ్‌రాజ్), గాంధీ హిందీ విద్యాపీఠ్ (వారణాసి), నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎలక్ట్రో కాంప్లెక్స్/ హోమియోపతి (కాన్పుర్), నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఓపెన్ యూనివర్సిటీ (అలీగఢ్), ఉత్తర్‌ప్రదేశ్ విశ్వవిద్యాలయ (మథుర), మహారాజా ప్రతాప్ శిక్షానికేతన్ విశ్వవిద్యాలయ (ప్రతాప్‌గఢ్), ఇంద్రప్రస్థ శిక్షాపరిషత్ (నోయిడా)లకు గుర్తింపు లేదు. దిల్లీలో కమర్షియల్ యూనివర్సిటీ లిమిటెడ్, యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ, వొకేషనల్ యూనివర్సిటీ, ఏడీఆర్-సెంట్రిక్ జురిడికల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఆధ్యాత్మిక్ విశ్వవిద్యాలయ, విశ్వకర్మ ఓపెన్ యూనివర్సిటీ ఫర్ సెల్ఫ్ employమెంట్‌లను నకిలీలుగా ప్రకటించారు. కర్ణాటకలోని బడగాని సర్కార్ వరల్డ్ ఓపెన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ సొసైటీ, కేరళలోని సెయింట్ జాన్స్ యూనివర్సిటీ, మహారాష్ట్రలోని రాజా అరబిక్ యూనివర్సిటీ, పుదుచ్చేరిలోని శ్రీమతి అఖండమ్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కూడా నకిలీవేనని చెప్పారు. వళ్లబబెంగాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అండ్ రీసెర్చ్, ఒడిశాలోని నవభారత్ శిక్షాపరిషత్, నార్త్ ఒడిశా యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ అలు సైతం గుర్తింపు లేదని రమేశ్ బైస్ చెప్పారు. ఆంధ్రవనూలోని భారతీయ శిక్షాపరిషత్ విషయం మాత్రం ఇంకా విచారణలో ఉందన్నారు.

ప్రమాదాల నివారణకు రూ.14వేల కోట్లు

- **కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ వెల్లడి**
- **వాహనాల బీమ్లకు లోక్‌సభ ఆమోదం**

ఈనాడు, దిల్లీ: రోడ్డు ప్రమాదాల నివారణకు రూ. 14వేల కోట్లతో రహదారుల మరమ్మతులు చేపడతామని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ తెలిపారు. రహదారులపై ప్రమాదాలకు కారణమవుతున్న 14వేల ప్రమాదప్రాంతాలను (బ్లాక్‌స్పాట్లు) గుర్తించామని వీటికి రూ.14 వేల కోట్లు వెచ్చిస్తామన్నారు. ఈ మొత్తాన్ని ఏడీబీ, ప్రపంచబ్యాంకు నుంచి రుణంగా తీసుకుంటామన్నారు. ఇప్పటివరకూ 789 ప్రమాద ప్రాంతాలను గుర్తించి 363 చోట్ల మరమ్మతు చేశామన్నారు. 'సాంకేతికతను ఉపయోగించుకొని రహదారులపై భద్రతను కాపాడేందుకు, అలు సైతం గుర్తింపు లేదని రమేశ్ బైస్ చెప్పారు. మోటారు వాహనాల చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. ఆ సందర్భంగా గడ్కరీ మాట్లాడారు. జాతీయ రహదారులపైనే 40 % మేర ప్రమాదాలు జరుగుతున్నాయని, మృతి చెందుతున్న వారిలో 65% మంది 18-35 ఏళ్ల వయస్సువారే అని తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందిన తరవాత వాహనాల రిజిస్ట్రేషన్ల డీలర్ల వద్దనే జరుగుతాయన్నారు. డ్రైవింగ్ లైసెన్సు కోసం 8వ తరగతి విద్యార్హత తప్పనిసరిగా ఉండాలన్న నిబంధనను సడలిస్తున్నట్లు చెప్పారు.

రిజర్వేషన్ ఫలాలపై పరిశీలిస్తాం

వెనకబడిన కులాల్లో కొన్ని కులాల వారు ఉద్యోగ తదితర అవకాశాల్లో సమానంగా రిజర్వేషన్ ప్రయోజనాలు పొందలేకపోవడానికి గల కారణాలను పరిశీలిస్తామని కేంద్రమంత్రి రత్నన్‌లాల్ కఠారియా మంగళవారం లోక్‌సభలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న విధానం మేరకు ఎస్సీ లేదా ఓబీసీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి తన రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రానికి వలస వెళితే అక్కడ తన సొంత రాష్ట్రంలో లభించిన విధంగా రిజర్వేషన్ల పొందలేకపోతున్నారని మంత్రి సమాధానమిచ్చారు.

సెయిలర్ల నియామకానికి సెప్టెంబరులో పరీక్ష

దిల్లీ: సెయిలర్ల నియామకానికి గాను అర్హులైనవారికి సెప్టెంబరులో కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు భారత నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది. www.joinindiannavy.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి. నమోదు ఇది తప్పు మరే వెబ్‌సైట్, యాప్ లేవని నౌకాదళం ప్రకటనలో స్పష్టం చేసింది.

వాతావరణ మార్పులతో చిన్నవవుతున్న పశుపక్ష్యాదులు!

జోహన్నెస్‌బర్గ్: వాతావరణ మార్పుల వల్ల పశుపక్ష్యాదుల పరిమాణం తగ్గిపోతున్నట్లు తాజా పరిశోధనొకటి తేల్చింది. యూనివర్సిటీ ఆఫ్ కేప్‌టౌన్ శాస్త్రవేత్తలు 1976 నుంచి 1999 వరకూ పరిశోధనలు చేసి ఈ విషయాన్ని రూడిచేశారు. కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు పెరిగాయి. "దక్షిణాఫ్రికా మస్టీవిలెలోని పామిట్ నదీ తీరం వెంబడి ఆటవీ ప్రాంతాల్లో ఉండే పలు పశువులు, పక్షులపై పరిశోధనలు సాగించాం. అధిక వేడిమి కారణంగా జలవనరులు తగ్గి, కరవు నెలకొంటోంది. సరైన ఆహారం దొరక్క జీవుల్లో శరీరక ఎదుగుదల తగినంతగా ఉండటంలేదు. వాటి సంతానోత్పత్తి సామర్థ్యం, జీవికతలు పంటి అంశాలన్నింటిపై వాతావరణ మార్పుల ప్రభావం పరీక్షరూపంలో ఉంటోంది. చిన్న శరీరానికి తగ్గట్టే జీవులు కూడా తక్కువ మోతాదులో ఆహారం తీసుకుంటున్నాయి. ఇలా రాబోయే ప్రాణుల పరిమాణం తగ్గుతూ వస్తోంది' అని పరిశోధకులు తెలిపారు.

కార్మిక సంస్కరణలపై కేంద్రం దృష్టి

- **లోక్‌సభలో రెండు బిల్లులు**
- **ప్రవేశపెట్టిన మంత్రి**

దిల్లీ: కార్మిక సంస్కరణలలో భాగంగా కేంద్రం లోక్‌సభలో రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ఇవి చట్టరూపం దాలిస్తే ప్రస్తుతమున్న 17 చట్టాలు దీటిలో కలిసిపోతాయి. వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య, పనిచేసే పరిస్థితుల (ఓఎస్‌హెచ్) బిల్లును, వేతనాల బిల్లును కార్మికమంత్రి సంతోష్ గంగ్వార్ ప్రవేశపెట్టారు. వీటిని స్థాయీసంఘం పరిశీలనకు పంపాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. బిల్లుల ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి..

- సినిమా, థియేటర్లలో డిజిటల్ దృశ్య-శ్రవణ కార్మికులు, అన్ని రకాల ఎలక్ట్రానిక్ మీడియా ఉద్యోగుల పని పరిస్థితులు ఒకే గూటిలో వస్తాయి. ఈ-పేపర్, రేడియో, ఇతర మీడియాలలో పనిచేసే పాత్రికేయులను కూడా ఎలక్ట్రానిక్ మీడియాలోకి చేరుస్తుంది.
- కుటుంబ యజమాని మీద ఆధారపడిన తాత/అవ్వలను కూడా కుటుంబంలో భాగంగానే గుర్తిస్తారు.
- ఉద్యోగులకు వార్షిక ఆరోగ్య పరీక్షలను యజమాని ఉచితంగా చేయించాలి, ప్రతి ఉద్యోగికి నియామక పత్రం తప్పనిసరిగా ఇవ్వాలి.
- పిల్లల సంరక్షణ కేంద్రం, క్యాంటీన్, ప్రాథమిక చికిత్స, సంక్షేమాధికారి.. అన్ని ఒకే చట్టంలోకి తెస్తారు.
- మహిళా ఉద్యోగులు రాత్రిపూట కూడా పనిచేయవచ్చు అందుకు వారి అనుమతి, భద్రత, సెలవులు, పనిగంటలలాంటి నిబంధనలుంటాయి.

బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం

ఎన్డీఏ-2 ప్రభుత్వంలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తొలిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పార్లమెంటు మంగళవారం ఆమోదించింది. ధ్రువ్వనివాయిస్ బిల్లు, ఆర్థికబిల్లులను లోక్‌సభ గతవారమే ఆమోదించగా, రాజ్యసభ మంగళవారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. రెండు బిల్లులపై రాజ్యసభలో నాలుగు గంటలు పాటు చర్చ జరిగింది. దీనికి నిర్మలా సీతారామన్ సమాధానమిస్తూ.. పెట్రోల్, డీజిల్‌లపై వీటరుకు రూ. 2 చొప్పున వివిధ పన్నులను సమర్థించుకున్నారు. సర్‌ఛార్జీలపై విధించిన 10 శాతం దిగుమతి సుంకాన్ని ఆమె సమర్థించుకున్నారు. పన్నులు విధించి మహిళ పెంచితే నిధుల పంపిణీ బాగా జరిగి మరింత న్యాయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.

- కనీస వేతనాలు ప్రస్తుతమున్న 40% మందికి కాకుండా 100% మందికీ వర్తిస్తాయి.

పోస్ట్ చట్టానికి మరింత పదును

పిల్లలపై అత్యాచారానికి మరణశిక్ష, ఇతర నేరాలకు కఠినశిక్షలు విధించేలా పోక్స్ చట్టానికి సవరణలు ప్రతిపాదించే బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సవరణలతో పిల్లలపై లైంగిక వేధింపులు, ముఖ్యంగా సామూహిక అత్యాచారాలకు పాల్పడేవారికి మరణశిక్ష తప్పదని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతి ఇరానీ అన్నారు. బాలల సేఫ్‌టీఛాట్రాలను అరికట్టేందుకు జరిమానాలు, జైలుశిక్షలను కూడా ఈ సవరణ ప్రతిపాదిస్తుంది. ఈ బిల్లుపై సభలో మంచి చర్చ జరిగి అస్సిమ్లాల నుంచి సూచనలు అందితే పిల్లల సంరక్షణను గట్టిచట్టం పరిధిలోకి తెస్తామని, పిల్లలు ఓటు బ్యాంకులు కారు గానీ నవభారతానికి పునాదులని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

ఉగ్రవాద ఘటనలు తగ్గాయి: కిషన్‌రెడ్డి

కశ్మీర్‌లో గత దశాబ్ద కాలంలో దాదాపు 86 శాతం మేర ఉగ్రవాద ఘటనలు తగ్గాయని కేంద్ర హోంశాఖ త్రిత్వ శాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి లోక్‌సభలో తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా దాదాపు 70శాతం మేర తగ్గాయన్నారు. అంతకుముందు దశబ్దంలో పోలుస్తూ 2009 ఏప్రిల్ 1 నుంచి 2019జూన్ 30 వరకూ జరిగిన ఉగ్రదాడి కార్యకలాపాల వివరాలను సభ ముందు ఉంచారు.

పుదుచ్చేరికి రాష్ట్ర హోదా తిరస్కరణ

పుదుచ్చేరికి రాష్ట్ర హోదా ఇవ్వాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి లోక్‌సభలో తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న పుదుచ్చేరికి రాష్ట్ర హోదా ఇవ్వాలంటూ శాసనసభ 2018 జులై 17వ తేదీన తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్ర పాలిత ప్రాంతంగానే కొనసాగించాలని హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించిందని కిషన్‌రెడ్డితెలిపారు.

అఖిలేశ్‌కు జడ్‌ప్లస్ తొలగింపు

- **పలువురు ప్రముఖులకు భద్రత స్థాయి కుదింపు**
- **విస్తృత సమీక్ష తర్వాత కేంద్ర ప్రభుత్వ నిర్ణయం**

దిల్లీ: దేశంలో అత్యంత ప్రమాదకరమైన(టీఏమ్) కల్పిస్తున్న భద్రతపై కేంద్రం భారీ సమీక్ష నిర్వహించింది. రాజకీయ నాయకులు, చట్టసభల సభ్యులు, పలువురు ప్రముఖుల కుటుంబ సభ్యులు సహా మొత్తం 130 మందికి భద్రత స్థాయి తగ్గింపు లేదా కేంద్ర బలగాల భద్రత తొలగింపు జరిగినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. ప్రధాని మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన తొలి, పూర్తి స్థాయి సమీక్ష ఇది. యూపీ మాజీ ముఖ్యమంత్రి, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఇప్పటి వరకూ పొందుతున్న 'జడ్ ప్లస్' కేటగిరీ భద్రత తను, బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్‌కు కేటాయించిని 'జడ్ కేటగిరీ భద్రతను తొలగించాలని నిర్ణయించారు. లోక్‌సభ మాజీ సభాపతి మీరాకుమార్, హిమాచల్‌ప్రదేశ్ మాజీ సీఎం వీరభద్రసింగ్, కేంద్ర మాజీ మంత్రులు శరద్ యాదవ్, బాబూ పరాస్, ఎల్‌జేపీ అధినేత రామ్‌విలాస్ పాశ్వాన్, ఆర్‌ఎల్‌డీ అధినేత అజిత్ సింగ్, మాజీ ఎంపీలు కేకే రాగేశ్, శత్రుఘ్నసిన్హా తదితరుల పేర్లు కూడా కేంద్ర భద్రత జాబితా నుంచి తొలగించిన వారిలో ఉన్నాయి. వీరికి ఇప్పటి వరకూ సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎస్‌జీ, దిల్లీ పోలీసుల భద్రత కల్పిస్తున్నారు. ఇప్పో వైష్ణవ్ కె.శివన్, శాస్త్రసాంకేతిక మాజీ సలహాదారు ఆర్.చిదంబరం, అంతరిక్ష శాస్త్రవేత్త టి.కె.అలెక్స్‌ల భద్రతను కూడా కేంద్రజాబితా నుంచి తీసేశారు. కేంద్ర భద్రత జాబితా నుంచి పేర్లు తొలగించిన వారిలో కొందరికి రాష్ట్ర పోలీసుల భద్రత కల్పిస్తారు.

వీరికి భద్రత స్థాయి తగ్గింపు...

మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కుమారుడు అభిజిత్ ముఖర్జీ, కాంగ్రెస్ నేతలు ఆనంద్ శర్మ, దిగ్విజయ్ సింగ్, ఏకే ఆంటోనీ, మనీశ్ తివారీ, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, లోక్‌తాంత్రిక్ జనతా దళ్ పార్టీ నేత శరద్ యాదవ్, బాబూ పరాస్ మాజీ నేత యశ్వంత్ సిన్హా, మాజీ ప్రధాని వాజ్‌పేయీ దత్తపుత్రిక నమితా కౌల్ భట్టాచార్య, మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్, దిల్లీ అదనపు సెషన్స్ జడ్జి ఒ.పి.సైనీలకు భద్రత స్థాయిని తగ్గించనున్నారు.

గుండెపోటు ముప్పును పెంచిన ఉత్పరివర్తనం!

దిల్లీ ఎంబైసీ: లక్షల ఏళ్ల క్రితం చోటుచేసుకున్న ఉత్పరివర్తనం కారణంగా ఓ జన్యువును కోల్పోవడం వల్లే మానవుల్లో హృదయం, రక్తనాళాల సంబంధిత వ్యాధుల ముప్పు పెరిగిందని తాజా అధ్యయనమొకటి తేల్చింది. రక్తనాళాల్లో కొవ్వులు పేరుకుపోవడాన్ని 'అథెరోస్క్లీరోసిస్'గా పేర్కొంటారు. ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు వంటి హృదయం, రక్తనాళాల సంబంధిత వ్యాధులతో చోటుచేసుకుంటున్న మరణాల్లో మూడింట ఒకవంతుకు అథెరోస్క్లీరోసిస్ కారణం. మానవులు మినహా మరే ఇతర క్షీరదాల్లోనూ అథెరోస్క్లీరోసిస్ గుండెపోటుకు దారితీయడం లేదని దశాబ్దం క్రితమే పలు అధ్యయనాల్లో తేలింది. తాజాగా అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా(యూసీ) శాన్‌డీగో స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు ఈ విషయంపై విస్తృతంగా అధ్యయనం చేశారు. 20-30 లక్షల ఏళ్ల క్రితం మానవ జాలిలో ఉత్పరివర్తనం చోటుచేసుకొని 'సీఎంఏహెచ్' అనే జన్యువు క్రియారహితంగా మారిందని వారు గుర్తించారు. అథెరోస్క్లీరోసిస్‌తో గుండెపోటు ముప్పు అధికమవడానికి అదే కారణమని నిర్ధారించారు.

బాధితుడికి రూ.2 లక్షల పరిహారం: ఎస్‌సీడీఆర్‌సీ

దిల్లీ: చివరక్షణంలో అంతర్జాతీయ పర్యాటక ప్లాకేజీని మార్చివేసి మోసానికి పాల్పడినందుకు బాధితుడికి రూ.2 లక్షలకు పైగా చెల్లించాలిందిగా 'మేక్ మై ట్రిప్' (ఎంఎంటీ)ను జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్(ఎన్‌సీడీఆర్‌సీ)ఆదేశించింది. చళ్లిమ బెంగాల్‌కు చెందిన మానవేంద్ర సాహా రాయ్ అనే వ్యక్తి ఎంఎంటీ ద్వారా దుబాయ్‌కి ప్రత్యేక టూరిస్ట బుక్ చేసుకున్నారు. దుర్గాపూజ ప్రత్యేక టూర్ కింద అయిదురోజుల వర్తమాన ఆయన 2015లో దాదాపు రూ. 2 లక్షలను చెల్లించారు. ప్రాథమికంగా తాత్కాలిక ప్రయాణ వివరాలను ఎంఎంటీ ఆయనకు అందచేసింది. అయితే, దుబాయ్ వర్తమానకు మరో మూడురోజుల్లో బయలుదేరాల్సి ఉండగా ఎంఎంటీ ఆయనకు ఇచ్చిన ప్రయాణ వివరాల పత్రం పూర్తి వేరుగా ఉంది. పైగా, ఆ సమయంలో ప్రయాణం రద్దు చేసుకుంటే తొలుత చెల్లించిన డబ్బులో నయా పైసా కూడా ఆయనకు తిరిగి రాదు. దీంతో, బాధితుడు సాహా రాయ్ ఎన్‌సీడీఆర్‌సీని ఆశ్రయించారు.

స.హా.చట్టం సవరణ

ప్రజలను మోసం చేయడమే: అన్నా హజారే

పుణె: సమాచార హక్కు చట్టానికి సవరణలు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే ఆరోపించారు. సమాచార హక్కు చట్టానికి కేంద్ర ప్రభుత్వం సోమవారం సవరణలు చేసింది. దీన్ని అన్నా హజారే మంగళవారం స్పందించారు. 'స.హా.చట్టానికి సవరణలు తీసుకువచ్చేప్పుడు ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి. ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా సవరణ బిల్లును ప్రభుత్వమే రూపొందింది

పార్లమెంటులో తెలంగాణ

'సాగు'నంపుతున్నారు

- దశాబ్దంలో వ్యవసాయాన్ని వదిలేసినవారు 85 లక్షలు
- తెలుగు రాష్ట్రాల్లో 10 లక్షల మంది

ఈనాడు, దిల్లీ: దేశంలో 2001-11 మధ్య 80 లక్షల మంది రైతులు వ్యవసాయాన్ని వదిలిపెట్టినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. మంగళవారం లోక్‌సభలో భాజపా ఎంపీ గౌతం గంభీర్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానమిచ్చారు. 2001 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 12.7 కోట్ల మంది రైతు ఉండగా 2011 నాటికి 11.8 కోట్లకు తగ్గినట్లు తెలిపారు. దీనిరీత్యా ఏ రంగానికి మళ్లారన్నది తెలియదని పేర్కొన్నారు. ఈ పదేళ్లలో మహారాష్ట్ర ఉత్తరాఖండ్, రాజస్థాన్, అరుణాచల్‌ప్రదేశ్, మణిపుర్, మేఘాలయ, ఆసోంలలో తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాల్లో వ్యవసాయదారులు తగ్గినట్లు చెప్పారు. ఆయన సమాధానం ప్రకారం...

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో రైతుల సంఖ్య 70.86 లక్షలు ఉండగా 2011 నాటికి 60.49 లక్షలకు తగ్గిపోయింది.
- మహారాష్ట్రలో ఆ పదేళ్లలో 7.6 లక్షల మంది రైతులు పెరిగారు.

మూడేళ్లలో 191 కిలోల బంగారం స్వాధీనం

ఈనాడు, దిల్లీ: శంషాబాద్ విమానాశ్రయంలో 2016 నుంచి 2019 జూన్ వరకు విమాన ప్రయాణికులను ఆకస్మికంగా తనిఖీచేస్తున్న 191.892 కేజీల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ తెలిపారు. బంగారం అక్రమ రవాణాపై రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.జాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మూడేళ్లలో 352 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అధ్యయనం చేయాలి

తెరాస ఎంపీ బండ ప్రకాశ్ సూచన

ఈనాడు, దిల్లీ: కేంద్రం కొత్తగా పథకాలు తీసుకొచ్చే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అధ్యయనం చేయాలని తెరాస ఎంపీ బండ ప్రకాశ్ సూచించారు. మంగళవారం రాజ్యసభలో ఆయన మాట్లాడారు. రైతుల కోసం కొత్త పథకాలు తీసుకురావడంకన్నా రాష్ట్రాల్లో అమలవ్వట్లేదన్న పథకాలకు రీయంబర్స్ చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. 2030 నాటికి దేశంలో 40 శాతం ప్రజలకు తాగు నీరు ఉండదన్న నీతి ఆయోగ్ వ్యాఖ్యలను గుర్తుచేశారు. మిషన్ కాకతీయ, భగీరథలకు రూ.24 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసిందని.. మిషన్ భగీరథకు తక్షణమే కనీసం రూ.2 వేల కోట్లను విడుదల చేయాలని కోరారు. రైతు బంధు, రైతు బీమా ద్వారా అన్నదాతలు సంక్షేమానికి కృషిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం సహకరించాలని కోరారు.

- 2018-19 నాలుగో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 5.8 శాతంతో గత పదేళ్లలో అతి తక్కువగా ఉందని ఠాకూర్ తెలిపారు. రాజ్యసభ సభ్యుడు వై.ఎస్.చౌదరి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.
- పుదుచ్చేరిలో వచ్చే కేంద్రపాలిత ప్రాంతాల్లో నీటి కేస్ట్రర్ ప్రథమ స్థానంలో ఉందని. మహిళల్లో ఇది నాలుగో స్థానంలో ఉందని కేంద్ర ఆర్థిక, గణుంబు సంక్షేమ శాఖ సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే తెలిపారు. రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.
- ప్రధానమంత్రి జాతీయ దయాలసిస్ పథకం కింద 2017-18, 2018-19లో ఆంధ్రప్రదేశ్‌లో రూ.12.61 కోట్లు, రూ.21.99 కోట్లు వెచ్చించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ కుమార్ చౌబే తెలిపారు. రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 13 జిల్లాల్లో 39 ఉచిత దయాలసిస్ కేంద్రాలు నెలకొల్పినట్లు తెలిపారు.
- స్వదేశీ దర్శన్ కింద శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో తీరప్రాంత అభివృద్ధి సర్క్యూట్‌కు రూ.59.70 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ తెలిపారు. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

కరీంనగర్-జగిత్యాల రహదారి విస్తరణ చేపట్టాలి

ఈనాడు, దిల్లీ: కరీంనగర్-జగిత్యాల రహదారి విస్తరణ చేపట్టాలని కేంద్ర జాతీయ రహదారులు, రహదారి రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి భాజపా ఎంపీ సంజయ్ విజ్ఞప్తి చేశారు. వేములవాడ నుంచి కోరుట్ల వరకు నాలుగు వరుసలుగా రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. దినకరుణను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని గడ్కరీ.. ఎంపీ సంజయ్‌కి హామీ ఇచ్చారు.

వాహన పన్ను బాధిత రాష్ట్రం తెలంగాణ

తెరాస లోక్‌సభాపక్ష ఉప నేత ప్రభాకర్‌రెడ్డి

ఈనాడు, దిల్లీ: ఒక్కో రాష్ట్రంలోకి వాహనం ప్రవేశించినప్పుడు ఒక్కో విధంగా పన్ను వసూలు చేస్తున్నారని తెరాస లోక్‌సభాపక్ష ఉప నేత కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 'కొన్ని రాష్ట్రాలో ఈ పన్నులు మరీ ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణలో తక్కువ పన్ను ఉంది. పన్ను బాధిత రాష్ట్రంగా మారింది' అని తెలిపారు. మోటార్ వెహికల్ (సవరణ) బిల్లు-2019పై లోక్‌సభలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఈ బిల్లును తెరాస తరఫున సమర్థిస్తున్నట్లు చెప్పారు. "రోడ్డు ప్రమాదాలతో ఏడాదికి 1.50 లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. 5 లక్షల మందికి కిపైగా క్షతగాత్రులవుతున్నారు. ప్రమాదాల నివారణ చర్యలతో పాటు బాధితులకు ఇచ్చే పరిహారం పెంచాలి. దేశంలో 25 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉంది. ప్రభుత్వం ఐటీఐల ద్వారా శిక్షణ ఇచ్చి వైద్య సదుపాయం, బీమా, ఇతర సౌకర్యాలు కల్పిస్తే యువత పెద్దఎత్తున వస్తారు" అని ప్రభాకర్‌రెడ్డి వివరించారు.

ఐడీపీఎల్ భూముల విక్రయాలకు నిర్ణయం

ఈనాడు, దిల్లీ: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ డ్రగ్స్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్(ఐడీపీఎల్) మూసివేయాలని 2016లోనే నిర్ణయించగా భూమి మాత్రం విక్రయించలేని 14.6.2018న నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వెల్లింది. తెరాస ఎంపీ గద్దం రంజిత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి డీవీ సదానంద గౌడ మంగళవారం లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు. మిషన్ పవర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్డ్‌కల్చర్డ్ వార్షిక ప్రణాళికలో తెలంగాణకు ఒక కోల్డ్ స్టోరేజీ ప్రాజెక్టు చేర్చినట్లు కేంద్రం తెలిపింది. పసుపు నిల్వల నిమిత్తం తెలంగాణలో కోల్డ్‌స్టోరేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ప్రతిపాదన చేసిందా అని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు ఈ సమాధానమిచ్చింది. తెలంగాణలోని రైతు బంధు, అంధ్రప్రదేశ్‌లోని రైతు భరోసా పథకాలకు కేంద్రం ఆర్థిక సాయం చేసే ప్రతిపాదన ఏదీ లేదని కూడా పేర్కొంది. ఆ పథకాలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పథకాలని తెరాస ఎంపీ బొర్లకుంట వెంకటేశ్‌నేత అడిగిన ప్రశ్నకు జవాబిచ్చింది.

THE TELANGANA STATE DAIRY DEVELOPMENT CO-OPERATIVE FEDERATION LTD.
LALAPET :: HYDERABAD-500 017. Website: tsdairy.telangana.gov.in

Tender Notice No.858,860,862/EE/T3SDDCFL/2019 Date:23.07.2019

The tenders are invited for the following works, 1. Design, Supply, installation, testing and commissioning of 1 TPH cattle Feed Plant(Mash) at Ruyyadi in Adilabad District on turn-key basis(3rd Call) schedule closed on 05-08-2019 by 03.00PM 2. Establishment of Packing station at Janagaon in Telangana state schedule closed on 13-08-2019 by 03.00PM 3. Supply, Erection, Testing & Commissioning of 500 Kgs./ hr capacity Coal / Multi (Solid) fuel fired boiler along with accessories including water softening plant at various dairy units in Janagaon and Khammam districts schedule closed on 13-08-2019 by 03.00PM. Further detail visit https://tender.telangana.gov.in and further enquiry contact EE@ in HO Ph: 9391841211 during the office hours.

Sd/- EXECUTIVE ENGINEER(CIVIL)

అగ్గిపెట్టిన అసమ్మతి

కాంగ్రెస్ పార్టీలో జిల్లాలపై ఆధిపత్యానికి మొదలైన అసమ్మతి చివరకు ప్రభుత్వ పతనానికి దారి తీసింది. గోకాక్ ఎమ్మెల్యే రమేశ్ జార్కిహోళితో మొదలైన అసమ్మతి జులై 1న తీవ్రరూపం దాల్చింది. హోస్పేట ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ రాజీనామా, ఆ తరువాత కాంగ్రెస్- జేడీఎస్ సభ్యులు 14మంది రాజీనామాలు చేసి ముంబయికి వెళ్లటం సంకీర్ణ ప్రభుత్వాన్ని కోలుకోలేకుండా చేసింది. 2018 మే 23న ఏర్పాటైన ప్రభుత్వం 2019 జులై 23న వైదొలగాల్సి వచ్చింది.

రాజ్‌భవన్‌లో గవర్నర్ వజుభాయివాలాకు రాజీనామా పత్రాన్ని సమర్పిస్తున్న కుమారస్వామి

స్పష్టమైన అసమ్మతి దెబ్బకు కన్నడనాట కుమార పాలన కుప్పకూలింది. కాంగ్రెస్- జనతాదళ్ సంకీర్ణ ప్రభుత్వం అధికారానికి దూరమైంది. ఆటుపోట్లతో 14 నెలలు కొనసాగిన పాలన చివరకు ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ప్రభుత్వాన్ని ఎలాగైనా రక్షించుకోవాలని 23 రోజులపాటు మిత్రపక్షాలు చేసిన అవిశ్రాంత పోరాటం నిష్ఫలమే అయింది. కాంగ్రెస్-జేడీఎస్ సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేశాక ముఖ్య మంత్రి కుమారస్వామి స్వయంగా విశ్వాస పరీక్షకు సిద్ధమయ్యారు. చివర క్షణంలోనైనా ఏదైన అద్భుతం జరుగుతుందని మిత్రపక్షాలు ఆశగా నిరీక్షించాయి. విశ్వాస తీర్మానంపై మంగళవారం రాత్రి 7.19 గంటలకు స్పీకర్ రమేశ్‌కుమార్ ఓటింగ్ నిర్వహించారు. తగిన సంఖ్యాబలం లేని సంకీర్ణ ప్రభుత్వం ఆరు ఓట్ల తేడాతో ఓటమి పాలైంది.

కూటమి.. ఓటమి

కర్ణాటకలో కుప్పకూలిన కుమారస్వామి సర్కారు

ఈనాడు డిజిటల్ - బెంగళూరు

సభలోనే సంతోషం వ్యక్తం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప, భాజపా సభ్యులు

కర్ణాటక రాజకీయాల్లో దేశవ్యాప్తంగా చర్చిస్తున్న వేళ.. గత గురువారమే ముఖ్యమంత్రి కుమారస్వామి విశ్వాస తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై బుధ రోజులూ చర్చలు, వాయిదాల పర్వమే కొనసాగింది. ఓ దశలో ముఖ్యమంత్రి ఓటింగ్‌కు సిద్ధమవ్వతారా లేదా అన్న అనుమానాలూ వచ్చాయి. మంగళవారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటింగ్ నిర్వహిస్తానని స్పీకర్ రమేశ్‌కుమార్ ప్రకటించడంతో మిత్రపక్షాలు సిద్ధమయ్యాయి. మంగళవారం ఉదయం పదింటికి మొదలైన సభకు గంట తర్వాత పాలకపక్ష సభ్యులు హాజరయ్యారు. తమ సభ్యుడు ఎవరూ గైర్హాజరు కాకుండా ప్రతిపక్ష భాజపా చూసుకుంది. సభ కొనసాగుతున్న కొద్ది మళ్లీ వాయిదల పర్వం మొదలవుతుందనే భావించారు. ముఖ్యమంత్రి కుమారస్వామి మధ్యాహ్నం మూడింటి వరకు సభకు రాలేదు. ఆయన మళ్లీ ఏదైన మ్యాజిక్ పన్నుతున్నారనే వదంతులు వచ్చాయి. కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత సిద్ధరామయ్య తాము విశ్వాస పరీక్షకు సిద్ధమన్న సంకేతాలు పంపటంతో మంగళవారం ఆసక్తిగా పరీక్షకు వేదిక సిద్ధమైంది. తొలుత మూడు గంటల వరకు తాను ప్రసంగిస్తానని స్పీకరకు నోటీసులు పంపిన ముఖ్యమంత్రి సాయంత్రం ఆరింటికి చర్చకు సిద్ధమయ్యారు. గంటున్నర పాటు సుదీర్ఘంగా మాట్లాడి చివరకు ఓటింగ్ కోరుతూ స్పీకర్‌కు ప్రతిపాదించారు. స్పీకర్ తొలుత స్వర ఓటింగ్‌ను సభ్యుల అభిప్రాయాలను కోరారు. ప్రతిపక్ష డివిజన్ ఓటింగ్‌ను కోరటంతో స్పీకర్ దీనికి తగినట్లు ఏర్పాట్లు చేశారు. పాలకపక్ష మద్దతుదారులను వరుసగా లెక్కించారు. ఆసందర్భంగా ప్రతిపక్షానికి మద్దతిస్తే సభ్యుల లెక్కింపు ముగిసింది. ఓటింగ్ పలితాలను 7.40 గంట లకు స్పీకర్ వెల్లడించారు. సభకు హాజరైన సభ్యులు 204 మంది. విశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా 105 ఓట్లు. అనుకూలంగా 99 ఓట్లు వచ్చాయి. ఆ వెంటనే పాలక పక్షం సభ విశ్వాసాన్ని కోల్పోయినట్లు స్పీకర్ ప్రకటించారు. యడ్యూరప్ప నేతృత్వంలోని భాజపా సభ్యులు విజయ సంకేతాలు చూపుతూ సంబరాలు చేసుకున్నారు. ఓటింగ్ ముగిశాక రాజ్‌భవన్‌కు వెళ్లిన సీఎం తన రాజీనామా గవర్నర్ వజుభాయి వాలాకు అందజేశారు.

సంతోషంగా వైదొలగుతున్నా..

'ముఖ్యమంత్రి పీఠం నుంచి సంతోషంగా వైదొలగుతున్నా. కేవలం నాలుగు రోజులే నా విశ్వాస తీర్మానంపై చర్చలను కొనసాగించారు. స్వార్థంకంటే రాజీనామా చేసిన నా మిత్రులు వస్తారన్న విశ్వాసంతోనే నాలుగు రోజులు ఎదురుచూశా. వారిలో ఏమాత్రం కదలిక రాలేదు' అని ముఖ్యమంత్రి కుమారస్వామి తన ప్రసంగాన్ని ముగించారు. తను జీవితంలో ఎన్నో తప్పులు చేశానంటూ 2008లో భాజపాతో కలిసి ఏర్పాటుచేసిన సంకీర్ణాన్ని గుర్తు చేసుకున్నారు. 'అందరూ అనుకున్నట్లు నేను మాట తప్పి లేదు. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటైన ప్రతిసారీ ఒకవర్గం మాత్రమనుకుని పరిపాలన చేయలేదు. ఎవరైనా గుర్తించారా' అంటూ సీఎం ఎండ గట్టారు. తన తొలి బడ్జెట్‌నుంచి మిత్రపక్షంతో వ్యవరేశత ఎదుర్కొన్న ముఖ్యమంత్రి ఆపై మంత్రిపద విస్తరణ, లోక్ సభ ఎన్నికలు, వైరుల ఉణుమాపే తదితర కీలక ఘట్టాల్లో తీవ్ర సంకటాలను ఎదుర్కొన్నారు. సీఎం కేవలం కొన్ని మాత్రమాలు వక్రీకరించాయి. సామాజిక మాధ్యమం నా వ్యక్తిగత జీవితాన్ని చిద్రం చేసింది. అసమ్మతి ఎమ్మెల్యేల నియోజకవర్గాలకే అత్యధిక నిధులు మంజూరుచేసినా ఎవరూ గుర్తించలేదు. కేంద్రం మాకు సహకరించలేదు. రైతుల ఉణుమాపే, కరవు పరిహారంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎవరైనా గుర్తించారా' అంటూ సీఎం ఎండ గట్టారు. తన తొలి బడ్జెట్‌నుంచి మిత్రపక్షంతో వ్యవరేశత ఎదుర్కొన్న ముఖ్యమంత్రి ఆపై మంత్రిపద విస్తరణ, లోక్ సభ ఎన్నికలు, వైరుల ఉణుమాపే తదితర కీలక ఘట్టాల్లో తీవ్ర సంకటాలను ఎదుర్కొన్నారు. సీఎం కేవలం కొన్ని జిల్లాలలో పరిమితమయ్యారన్న విమర్శ కుటుంబీకులకు ప్రాధాన్యమిస్తున్నారన్న ఆరోపణలతో ముఖ్యమంత్రి క్రమంగా విశ్వాసాన్ని కోల్పోయారు. అప్పటివరకు మిత్ర పక్షాల మధ్య లోలోపల రగిలిన అసమ్మతి జ్వాల గత లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వ పతనానికి బాటలు వేసింది. తను సందర్భోచిత శిశువుగా చెప్పుకొన్న ముఖ్య మంత్రి కుమారస్వామి మిత్రపక్షం కాంగ్రెస్‌తో మిసిగిల్లు క్కుర్రు పెట్టుకుని వార్తల్లో నిలిచారు. రాజీనామా చేస్తున్న సమయంలో మాత్రం తాను ఎంతో సంతోషంగా ఉన్నట్లు ప్రకటించి ఆశ్చర్యపరిచారు.

14 నెలలూ ఆపసోపాలే

2018 మే 15న కర్ణాటక విధాన సభకు ఎన్నికలు నిర్వహించగా ఏ పార్టీకి అధిక్యం దక్కలేదు.

104 స్థానాలు సాధించిన భాజపా మే 17 నుంచి 19వరకు అధికారంలో ఉన్నా తర్వాత మిత్రపక్షాల పాత్రకు తలొగ్గింది.

78 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్, 37 స్థానాలతో ఉన్న జేడీఎస్, ఇద్దరు స్వతంత్రులు, జీఎస్పీ సహ కారంతో సంకీర్ణ కూటమికి బాటలు పడ్డాయి.

మే 23న సీఎంగా ప్రమాణం చేసిన కుమారస్వామి ఈ 14 నెలలూ ఆపసోపాలతోనే పాలన సాగించారు.

కొంప ముంచిన పాత్తు

- లోక్‌సభ ఎన్నికల్లో

సీట్ల సర్దుబాటు నుంచే విభేదాలు

బెంగళూరు (శివాజీనగర), సూన్‌డుటీ: లోక్‌సభ ఎన్నికల సమయంలో కుదుర్చుకున్న సీట్ల సర్దుబాటు కాంగ్రెస్, జనతాదళ్ మధ్య విభేదాలకు మరింత ఊతమిచ్చింది. మండ్య లోక్‌సభ నియోజకవర్గంలో సుమలతా అంబరీష్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వడానికి జనతాదళ్ అంగీకరించలేదు. ముఖ్యమంత్రి కుమారస్వామి తనయుడు నిఖిల్‌గౌడకు అక్కడినుంచి జనతాదళ్ టిక్కెట్టు కేటాయించారు. మరోవైపు దేవేగౌడ కుటుంబం నుంచి స్వయంగా ఆయనతో పాటు ప్రజ్వల్ రేవణ్ణ, నిఖిల్ పోటీ చేయడంపై కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రజలనుంచీ వ్యతిరేకత వ్యక్తమైంది. మొత్తం 28 లోక్ పోటీ చేసినవ్యటికీ విజేదాల నేపథ్యంలో కాంగ్రెస్, జనతాదళ్ ఒక్కో స్థానానికే పరిమితమయ్యాయి. ఈ ఓటమికి మీతో పాత్తే కారణమంటూ కాంగ్రెస్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి వీరప్పమొయిలీ, కేంద్ర మాజీ మంత్రి కె.హెచ్.మునియప్ప బహిరంగ వ్యాఖ్యలు చేశారు. పోటీలో ఉన్న జనతాదళ్ నేతలకు మద్దతుగా తాము ప్రచారాన్ని నిర్వహించినా.. వారు కదలిరాలేదని మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసహనం వ్యక్తం చేశారు. తుమకూరు, మండ్య, హాసన నియోజకవర్గాల్లోనైతే జనతాదళ్ నేతలు ప్రచారంగా దృష్టి సారించారు. దేవేగౌడ కుటుంబీకులందరూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంపైనా విమర్శలు వచ్చాయి. మరోవైపు సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన ప్రగతి పనులపై సరైన ప్రచారం కనించలేదు. భాజపాను విమర్శించడమే లక్ష్యంగా చేసిన ప్రచారం రెండు పార్టీల నేతలకు ఎలాంటి లాభాన్ని కలిగించలేదు. 'తమ పొత్తు సార్వత్రిక ఎన్నికలు ముగిసేంత వరకే' అంటూ మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిరుడు చేసిన వ్యాఖ్యలు మళ్లీ తెరపైకి వచ్చాయి. లోక్‌సభ పలితాలు వచ్చాక నాయకుల్లో అసమ్మతి జ్వాలలు పెరిగాయి. తమ శాఖల్లో బదిలీలు దేవేగౌడ కుమారుడు హెచ్.డి.రేవణ్ణ జోక్యంతోనే జరుగుతున్నాయని కాంగ్రెస్ మంత్రులు ఆళోకించిన స్పందించే వారు లేనించల లేదు. పార్టీని నియంత్రించాల్సిన పీసీసీ అధ్యక్షుడు దినేష్ గుండూరావు తన నియోజకవర్గానికే పరిమిత మయ్యారన్న ఆరోపణలు వచ్చాయి. మంత్రివర్గ విస్తరణకు సైతం దేవేగౌడను సంప్రదించారంటూ దినేశ్ పైనా విమర్శలున్నాయి. పార్టీ నేతలు రాజీనామా చేశాక వారితో దినేశ్ అండీముఖ్యనట్లుగానే ఉన్నారు.

చేతిలో

ఇక 4 రాష్ట్రాలే

దిల్లీ: కర్ణాటకలో ప్రభుత్వం పడిపోయిన నేపథ్యంలో ఇక దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు 4 మాత్రమే మిగిలాయి. ఒక కేంద్రపాలిత ప్రాంతం (పుదుచ్చేరి)లో ఆ పార్టీ ప్రభుత్వం ఉంది. ఇంతవరకు దక్షిణాదిలో ఉన్న రాష్ట్రం ఒక్క కర్ణాటక మాత్రమే. తాజా పరిణామాలతో కాంగ్రెస్ ఎంతో కీలకమైన ఆ రాష్ట్రంలోనూ పట్టు కోల్పోయినట్లయింది. ఇక ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు పంజాబ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ మాత్రమే. మరోవైపు భాజపాకు గట్టిపట్టున్న దక్షిణాది రాష్ట్రం కూడా కర్ణాటకే కావా.. ఆ పార్టీ ఏకంగా దేశంలోని 16 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది.

యడ్యూరప్పే సీఎం?

- అమిత్‌షా సంకేతాలు
- గురువారమే ప్రమాణ స్వీకారం
- బీజేఎల్పీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపికైన యడ్డీ

కుమారస్వామి ప్రభుత్వం విశ్వాసం కోల్పవడంతో కేకు కోసి ఆనందం పంచుకుంటున్న యడ్యూరప్ప, పార్టీ నేతలు

కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రిగా బి.ఎస్.యడ్యూరప్ప పాలన మళ్లా స్వీకరిస్తారని భాజపా జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సంకేతాలు పంపినట్లు సమాచారం. కుమారస్వామి సర్కారు పతనమయ్యాక రాష్ట్రంలో భాజపా అధికారం చేపట్టేందుకు మార్గం సుగమమైంది. కాంగ్రెస్- జేడీ(ఎస్) సంకీర్ణ ప్రభుత్వ పతనంలో కీలకభూమిక పోషించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు యడ్యూరప్పకే ముఖ్యమంత్రి పదవి వరిస్తుందని పార్టీ నేతలు బావిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుపై పార్టీ నేతలతో అమిత్‌షా విస్తృతంగా సంప్రదింపులు జరుపుతున్నారు. యడ్యూరప్ప సీఎంగా ఎంపికైతే... ఆయన నాలుగోసారి ఆ బాధ్యతలు చేపడతారు. ఇంతకుముందు సంకీర్ణ ప్రభుత్వ పతనమైన సభలలో యడ్యూరప్పనుద్దేశించి ఎంసిత చేసి, మరో కొత్త వ్యక్తికి ముఖ్యమంత్రిగా చేస్తారని ప్రచారం జరిగింది. అదంతా ఇప్పుడు పదంతిగా తేలిపోయింది. ముఖ్యమంత్రిగా యడ్యూరప్పకు బాధ్యతలు అప్పగించడానికి అమిత్‌షా ఇప్పటికే వచ్చకొండా ఊపారన్న సమాచారం ఉంది. దీంతో ఇతర నేతలెవ్వరూ ఆ పదవికి పోటీ చవే పరిస్థితి లేదు. మరోవైపు బెంగళూరు నగర శివార్లలోని రమడా రిసార్టులో మంగళవారం రాత్రి నిర్వహించిన బీజేఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలంతా భాజపా శాసనసభాపక్ష నేతగా యడ్యూరప్ప పేరును ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. ఆయన ఒక్కరే ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. బుధవారం ప్రధాని మోదీ, అమిత్ షా, పార్టీ కర్ణ నిర్వాహక అధ్యక్షుడు జె.పి.నడ్డాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే తాము గవర్నర్‌ను కలుస్తామని యడ్యూరప్ప తెలిపారు.

ప్రజాస్వామ్య విజయం: యడ్యూరప్ప

సంకీర్ణ సర్కారు పతనం ప్రజాస్వామ్యానికి దక్కిన విజయమని యడ్యూరప్ప వ్యాఖ్యానించారు. ఇక రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తమ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సుస్థిర పాలన మొదలవుతుందన్నారు.

ఫలించిన వ్యూహం...

ఆసెంబ్లీ ఎన్నికలు ముగిశాక అధికార పగ్గాలు చేపట్టిన మూడు రోజుల్లోనే అధికారాన్ని చేజార్చుకున్న భాజపా... సంకీర్ణ ప్రభుత్వంలోని లొసుగులను చాకచక్యంగా ఉపయోగించుకుంది. కాంగ్రెస్-జేడీ(ఎస్) మిత్ర పక్షాల్లోని అసమ్మతిని పెంచి పోషించి చివరకు విజయం సాధించింది. కుమార ప్రభుత్వ పతనాన్ని చూసింది. గత 14నెలల కాలంలో సంకీర్ణ ప్రభుత్వంపై పడకం ప్రకారం భాజపా నేతలు చేసిన విమర్శలు గుర్తిస్తూ వచ్చారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత భాజపా వ్యూహం పూర్తిగా మారిపోయింది. కేవలం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యడ్యూరప్ప, మరో ఇద్దరు సీనియర్ నాయకులు మాత్రమే సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చే క్రతువులో భాగస్వాములయ్యారు. అధిష్ఠానం నుంచి ఎప్పటికప్పుడు అందుతున్న సూచనలను చాకచక్యంగా అమలు చేశారు. రామనూమి చేసిన ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించేలా చేయటం, స్పీకర్‌పై పిర్యాదులు, విప్‌కు సంబంధించి రాజ్యాంగ సంక్లిష్టత సృష్టించేలా రాజకీయం నడపడంలో భాజపా పూర్తి స్థాయిలో విజయం సాధించింది. అస్సాంటికీ మించి ముఖ్యమంత్రి విశ్వాస పరీక్ష ప్రక్రియలో ప్రతిపక్ష సభ్యులు పాటించిన సహనం కూడా ఆ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించింది. సాధారణంగా సభలో విరుచుకుపడే ప్రతిపక్ష నేత యడ్యూరప్ప తాజా సభా పర్వంలో పూర్తి భిన్నంగా వ్యవహరించారు. మధుస్వామి, బసవరాజ బొమ్మై లాంటి విజయ భాజపాను ఉన్న వారితోనే పాలక పక్ష నికి సమాధానం చెప్పించారు. విశ్వాస తీర్మానం కోన సాగుతున్నా ఆందోళనకు దిగకుండా చివరకు విజయం సాధించారు.

- బెంగళూరు (మల్లేశ్వరం), సూన్‌డుటీ, ఈనాడు డిజిటల్, బెంగళూరు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని బెదిరించిన వ్యక్తి అరెస్ట్

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డిని ఫోన్‌లో బెదిరించిన షేక్ ఇస్మాయిల్ అనే వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించక ముందు కిషన్‌రెడ్డికి మే 20న గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. చూపిస్తూ అంతుచూస్తానంటూ ఫోన్‌లో వ్యక్తి మాట్లాడాడు. జూన్ 12న కిషన్‌రెడ్డి ప్రతినిధులు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కడప జిల్లాకు చెందిన షేక్ ఇస్మాయిల్ ఫోన్ చేశాడని ఆధారాలు సేకరించారు. అతడు రెండేళ్ల క్రితం దుబాయికి వెళ్లాడు. కారుడైవర్‌గా పనిచేస్తూ సామాజిక మాధ్యమాల్లో కిషన్‌రెడ్డి ప్రసంగం విని ద్వేషం పెంచుకున్నాడు. కువైట్ నుంచే ఫోన్ చేసి బెదిరించాడు. కొద్దిరోజుల క్రితం కడపకు వచ్చాడని తెలుసుకున్న పోలీసులు మంగళవారం ఉదయం ఇస్మాయిలను అదుపులోకి తీసుకున్నారు.

నోహీరా షేక్‌కు షరతులతో బెయిలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సూన్‌డుటీ: హీరా గ్రూపు సంస్థల అధినేత్రి నౌహీరా షేక్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టు షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. అధిక లాభాలు చూపిస్తానని ప్రజల న

ఈనాడు
its@eenadu.in
ఈనాడు బుధవారం జులై 24, 2019 కరీంనగర్ 7

అదెట్టా!

గొడుగులో స్పీకర్

వర్షాకాలం మొదలైంది. ఇక ఎక్కడికెళ్లాలన్నా చేతిలో గొడుగు తప్పనిసరి. అలాంటప్పుడు ఆది స్మార్ట్ గొడుగైతే.. దాంట్లో బ్లూటూత్ స్పీకర్ ఉంటే! Zyan New Windproof Travel Umbrella అలాంటిదే. మ్యూజిక్, ఫోన్ లవర్స్‌కి ప్రత్యేకం. బ్లూటూత్‌తో ఫోన్‌కి కనెక్ట్ అయ్యి పాటలు వినిపిస్తుంది. యూఎస్‌బీ పోర్టుతో ఛార్జ్ అవుతుంది. మెమొరీ కార్డుని ప్రత్యేక స్లాట్‌లో ఇన్‌సర్ట్ చేసి కూడా పాటలు వినొచ్చు.

● ధర రూ. 1299

మెడపై నెక్లెస్‌లా..

ఎక్కువగా ఫోన్ వాడేవాళ్లు.. మ్యూజిక్ ప్రియులు ఆలోచించేది రెండే రెండు.. ఇయర్ ఫోన్ ఏది మంచిది? ఏ హెడ్‌సెట్ వాడొచ్చు? అందుకే ఇవి.. బడ్జెట్‌లో మెడపై నెక్లెస్‌లా వాలిపోయి... చెవుల్లో చక్కగా ఒదిగిపోతాయి..

'హెడ్‌డీ' క్వాలిటీతో..

■ mivi collar

ఫోన్ మాట్లాడటంతో పాటు హెడ్‌డీ స్టీరియో క్వాలిటీతో మ్యూజిక్ వినొచ్చు. తక్కువ బరువుతో మెడకు చుట్టుకుని ట్రెండీగా కనిపిస్తుంది. మినీసొంపైన బాస్, ట్రెబుల్ దీంట్లో ప్రత్యేకం. బిల్ట్‌ఇన్‌గా ఏర్పాటు చేసిన మైక్‌తో మీ మాటలు అవతలి కాలర్‌కి స్పష్టంగా వినిపిస్తాయి. బ్లూటూత్‌తో ఫోన్‌కి కనెక్ట చేసి 30 ఆడుగుల పరిధిలో వాడుకోవచ్చు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 10 గంటలు పని చేస్తుంది. ఒకేసారి రెండు ఫోన్‌లకు ఇయర్‌ఫోన్‌ని అనుసంధానం చేయొచ్చు (డ్యుయల్ పెయిరింగ్). అవసరం లేనప్పుడు ఇయర్‌ఫోన్‌లు లోపల ఉన్న అయస్కాంతంతో రెండూ ఆతుక్కుంటాయి. దీంతో మెడపై ఎలాంటి ఆసౌకర్యం కలగదు. ఒకే ఒక్క బటన్‌ని నొక్కితే చాలు.. ఫోన్‌తో ఆతకట్టేస్తుంది.

● ధర రూ.2,849

ఇయర్‌ఫోన్‌తో మాట్లాడొచ్చు

■ Mi Neckband

షామీ స్మార్ట్‌ఫోన్‌లనే కాదు. స్మార్ట్ యాక్సెసరీస్‌ని ఒక్కొక్కటిగా అండుబాటులోకి తెస్తోంది. వాటిల్లో ఈ నెక్‌బ్యాండు ఒకటి. మ్యూజిక్ ప్రియులకు ప్రత్యేకమైందనే చెప్పొచ్చు. బ్లూటూత్ 5.0 వెర్షన్‌తో ఫోన్‌కి అనుసంధానం ఆతుంటుంది. 120ఎంఏహెచ్ బ్యాటరీతో ఒక్కసారి ఛార్జ్ చేసి 8 గంటలు పాటలు వినొచ్చు. వాయిస్ అసిస్టెంట్‌తో ఫోన్‌తో మాట్లాడినట్టుగానే ఇయర్‌ఫోన్‌తోనూ మాట్లాడొచ్చు. నచ్చిన పాటని ప్లే చేయమని అడగొచ్చు. ఫోన్ కాల్స్ చేయొచ్చు.. మాట్లాడొచ్చు.

● ధర రూ.1,599

చెవి నుంచి జారవు

■ AQUA XTREME

ఇయర్‌ఫోన్‌తో ఉన్న ప్రధాన సమస్య ఏంటంటే.. బడ్స్ చెవి నుంచి జారిపోవడం. అలా జారకుండా వీటిని రూపొందించారు. 'హుక్'ని చెవికి తగిలిస్తే ఎలాంటి పరిస్థితుల్లోనూ జారివవవు. నీళ్లలో తడిసినా పాడవకుండా వాటర్‌ప్రూఫ్ కవచం ఉంది. 33 ఆడుగుల పరిధిలో బ్లూటూత్‌తో ఇయర్‌ఫోన్‌ని వాడొచ్చు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 9 గంటలు పని చేస్తుంది. వాడనప్పుడు భద్రపరచుకునేందుకు ప్రత్యేక కేసుని ఇయర్‌ఫోన్‌తో పాందొచ్చు.

● ధర రూ.2,949

మెత్తగా.. సౌకర్యంగా..

■ portronics Muffs G

మ్యూజిక్ వినడంతో పాటు కాల్స్ మాట్లాడేందుకు సౌకర్యవంతమైన హెడ్‌సెట్. ఆడీ బడ్జెట్‌లో. ఎంతసేపు పెట్టుకున్నా చెవులకు ఇబ్బంది కలగకుండా మెత్తని ఇయర్‌కప్స్‌తో తయారు చేశారు. మెడపై కూడా సౌకర్యంగా ఒదిగిపోతుంది. తగిన పరిమాణంలో అమర్చుకునేందుకు వీలుగా తీర్చిదిద్దారు. ఎడమవైపు ఇయర్‌కప్‌పై కంట్రోల్ బటన్స్‌ని ఏర్పాటు చేశారు. యూఎస్‌బీ పోర్టుతో ఛార్జ్ చేసుకుని 12 గంటల వరకూ వాడుకోవచ్చు. ఫుల్ ఛార్జ్ అయ్యేందుకు 2 గంటలు పడుతుంది.

● ధర రూ.1,599

బుర్ర కథ!



సంవత్సరాల తరబడి డిగ్రీలు చదవాల్సిన అవసరం లేదు. ఎంజీపీ, ఎంటెక్ ఇలా ఏ డిగ్రీ కావాలన్నా నచ్చిన యూనివర్సిటీ నుంచి బుర్రలోకి డౌన్‌లోడ్ చేసుకోవడమే! 30 రోజుల్లో మలయాళం... 40 రోజుల్లో ఆంగ్లం పుస్తకాలని కంఠస్థం చేయకుండానే ప్రపంచంలోని ఏ భాషలోనయినా గడగడా మాట్లాడేయొచ్చు... రాసేయొచ్చు. లండన్‌లోనో, అమెరికాలోనో ఉన్న మీ స్నేహితురాలితో ఫోన్, ల్యాప్‌టాప్ అవసరం లేకుండానే మీ మెదడుతోనే మాటామంతీ కలపొచ్చు. నిన్న రాత్రి మీరు కన్న అందమైన కలని... మీ స్నేహితుడికి బదిలీ చేయొచ్చు. ఎలాన్‌మస్క్, జెఫ్‌బెజోస్ వంటి వారి అనుభూతులని మీరూ తెలుసుకుని కాసేపు వారి స్థానంలో ఉండి మేధావుల్లా మురిసిపోవచ్చు. ఇదేమి 'మ్యాట్రిక్స్' సినిమా స్క్రీన్‌ప్లే కథ కాదు. 'బ్రెయిన్ చిప్' ఆవిష్కరణతో భవిష్యత్తులో ఎదురయ్యే వాస్తవాలే అంటున్నారు శాస్త్రవేత్తలు. ఫేస్‌బుక్, న్యూరాలింక్ వంటి సంస్థలు ఆ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో... కాసేపు మనమూ భవిష్యత్తులోకి వెళ్లి చూద్దామా?

పరీక్ష హాల్లోకి ఆడుగుపెడుతుంటే ప్రిపరేషన్ లేదని, స్క్రీన్‌పోస్ట్...బ్లూటూత్‌లు లేవని నిర్ధారించుకున్నాక కదా లోపలికి పంపిస్తారు. భవిష్యత్తులో అవేమీ కాదు... మీ బుర్రలో 'బ్రెయిన్ చిప్' లేదని, మీరు 'బ్రెయిన్ కంప్యూటర్' లేదా 'సైబోర్గ్' మనిషి కాదని నిర్ధారించుకున్నాకే లోపలికి పంపించే రోజులు రావొచ్చు. అసలేంటి 'బ్రెయిన్‌చిప్'?

మీరే ఓ వైఫై కేంద్రం...

కుట్టుమిషను కుట్టిన కుట్టిని దగ్గరగా చూడండి. ఆలాంటివి ఓ రెండు మూడు కుట్లు వెంట్రుక మందం కన్నా సన్నగా ఉండే ఎలక్ట్రోడులతో మన మాడుపై కుదారు. దానికి అనుసంధానంగా లోపల మరో చిన్నచిప్. అంతే... అక్కడ నుంచి మనమే ఫోన్, మనమే ల్యాప్‌టాప్, మనమే వైఫై కేంద్రం. ప్రపంచంలోని ఏ సాంకేతిక పరికరంతో అయినా కనెక్ట్ అయిపోవచ్చు. ఎటువంటి ఇంటర్‌నెట్ లేకుండా మీరే ఓ కంప్యూటర్‌గా మారిపోవచ్చు. సముద్రంలో ఉన్నా... అడవిలో ఉన్నా సమాచారానికి సంబేమం ఉండదు. బ్రెయిన్ చిప్ ఉన్న ఏ వ్యక్తి మెదడుతో అయినా సమాచార మార్పిడి చేసుకోవచ్చు. దీన్నే 'బ్రెయిన్ టు బ్రెయిన్ కాంటాక్ట్' అంటారు. మనకొచ్చిన కలలని ఓ హార్డ్‌లో దాచిపెట్టుకోవచ్చు. అవసరం అనుకుంటే వాటిని స్నేహితులతో పంచుకోవచ్చు. మన ఆలోచనలని, జ్ఞాపకాలని క్లౌడ్‌లో భద్రపరుచుకోవచ్చు. ఇలా యంత్రభాగాలు.. మనుషుల అవయవాలతో కలబోతగా తయారయ్యే మరమనుషులనే సైన్స్ ఫిక్షన్ భాషలో 'సైబోర్గ్'లని అంటారు. మెదడుని... మెషిన్‌తో అనుసంధానం చేసే ఈ ప్రక్రియనే ఎలాన్‌మస్క్‌కు చెందిన న్యూరాలింక్ ఇప్పటికే మొదలుపెట్టింది. ఫేస్‌బుక్ కూడా ఫోన్, కంప్యూటర్ అవసరం లేకుండా కేవలం మెదడు సాయంతోనే మెసేజ్‌లని పంపేందుకు కావాల్సిన సాంకేతిక నైపుణ్యాలని అభివృద్ధి చేస్తోంది.

భవిష్యత్తులో ఎలాంటి మార్పులు వస్తాయి..

● **ఆఫీసులు ఇక ఇలా ఉండవు:** 'బ్రెయిన్ టు బ్రెయిన్ కాంటాక్ట్' మొదలయితే ఆఫీసుల్లో సంప్రదాయ పని విధానాలు ఉండకపోవచ్చు. గంటలగంటలు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఆసహనాలు పడి ఆఫీసులకు రావడం, కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం వంటివి భవిష్యత్తులో కనిపించవేమో! మీ మెదడులోని సమాచారాన్ని బాస్‌కి పంపిస్తే, ఆతను తన మెదడుకి అనుసంధానించిన ప్రింటర్‌కి కలిసి ఒక ప్రింటవుట్ తీసుకుంటాడు. ఎవరింట్లో వాళ్లు ఉంటూనే బ్రెయిన్ లాన్‌తో ఆనుసంధానం అయి మీటింగులు నిర్వహించుకుంటారు.

● **స్కిల్ ప్యాకేజీలు:** కష్టపడి నైపుణ్యాలు పెంచుకోవడం కాకుండా... ఒకరి మెదడులోని నైపుణ్యాలని మరొకరు తమ బుర్రలోకి డౌన్‌లోడ్ చేసుకునే రోజులు వస్తాయి. అలా అని ఉచితంగా కాజోవచ్చు. కంపెనీలు వీటిని స్కిల్ ప్యాకేజీలుగా అమ్మకానికి పెట్టొచ్చు. యూనివర్సిటీలు కూడా ఎంబీఏ, ఎంటెక్ వంటి డిగ్రీలని బుర్రలోకి డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పిస్తాయట.

● **బ్రెయిన్ హ్యాకింగ్ జరుగుతుందా?:** ఇంటర్‌నెట్‌తో అనుసంధానించిన మన మెదడు మరొకరి నియంత్రణలోకి వెళ్లడం కూడా సులభమేనంటున్నారు టెక్ నిపుణులు. మన దబ్బు కోసమో, మన ప్రతిభ కోసమో మనల్ని కిడ్నాప్ చేయాల్సిన అవసరం లేదు. మన బ్రెయిన్‌ని హ్యాక్ చేస్తే సరిపోతుంది కదా! భవిష్యత్తులో బ్రెయిన్ హ్యాకర్లతో ఇటువంటి చిక్కులుంటాయనేది ఓ ఊహ.

● ఇన్ని అద్భుతాలు జరగడానికి ఇంకా సమయం పట్టొచ్చు. కానీ ఏఐ.. ఆడీ... కృత్రిమ మేధతో పనిచేసే తెలివైన రోబోలు రంగంలోకి దిగితే మన ఉద్యోగాల సంగతేంటి? వాటిని ఎదుర్కొనే సత్తా మనలో ఉందా? అందుకోసమే మన మెదడు సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నది మరికొందరి వాదన.

వైద్యరంగంలో పెనుమార్పులు...

మనిషి చనిపోతే ఆతనితో పాటు మెదడు, గుండె వంటివి కూడా మట్టిలో కలిసిపోవాల్సిందే. శరీరంతోపాటే.. శ్వాసకాలు కూడా అంతర్ధానం అయిపోతాయి. శరీరం పోయినా వాళ్ల మెదడులోని సమాచారాన్ని, శ్వాసకాలని బ్రెయిన్ టెక్నాలజీ సాయంతో అలాగే భద్రపరుచుకోవచ్చని అంటున్నారు నయాతరం సాంకేతిక నిపుణులు. మెదడుకి అనుసంధానించిన బ్రెయిన్‌చిప్ మెదడు పొరల్లోని శ్వాసకాలని డౌన్‌లోడ్ చేసుకుంటుంది. అవసరం అయితే మరో మెదడులోకి బదిలీ కూడా చేస్తుంది. ఈ ప్రయోగాలు విజయవంతం అయితే అల్జీమర్స్‌తో పాటు ఒత్తిడి, తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడేవారికి ఉపశమనం కలిగించవచ్చునని అంటున్నారు శాస్త్రవేత్తలు. ఈ దిశగా కోతి, ఏలుకలు వంటి జంతువులపై జరిగిన కొన్ని ప్రయోగాలు పక్షవాతం, పార్కిన్‌సన్ బాధితుల్లో ఆశలు రేపుతున్నాయి. పక్షవాతం వచ్చిన ఓ కోతికి మెదడులో చిప్‌ని అమర్చి... మరోచిప్‌ని పక్షవాతం కారణంగా పనిచేయని దాని ఎడమకాలిలో అమర్చారు. కోతి ఇచ్చిన ఆదేశాల మేరకు దాని ఎడమకాలు పనిచేయడం మొదలుపెట్టింది. అది సొంతంగా చక్రాల కుర్చీని నడపడం, మర చెయ్యిని కదిలించడం వంటి చర్యలు చూసిన తర్వాత వీటిని మనుషులపై ప్రయోగించి విజయం సాధించడానికి పెద్దగా సమయం అవసరం లేదని అంటున్నారు శాస్త్రవేత్తలు. వీటితోపాటు పిల్లల్లో వచ్చే ఏడీహెచ్‌డీ, బుద్ధిమాంద్యం, ఏకాగ్రతలోపం వంటి సమస్యలకు ఈ బ్రెయిన్‌చిప్ సరైన పరిష్కారాలని అందించగలుగుతుందని వైద్యరంగం నమ్ముతోంది.

ఏఆర్ కళ్లజోళ్లు..

వాస్తవ ప్రపంచానికి టెక్నాలజీని జత చేసి అగ్మెంటెడ్ రియాలిటీని (ఏఆర్) వాడుతున్నాం. అందుకు స్మార్ట్ ఫోన్‌లు వేదిక అవడం తెలుసు. ఇప్పుడు కొత్తగా కళ్లజోళ్లకీ ఏఆర్‌ని జోడిస్తున్నారు. అవే ఈ రెండు. వీటితో ఏం చేయొచ్చు?

దారి చూపిస్తుంది..

■ సోనీ స్మార్ట్ బ్లగ్స్

ఏదైనా కొత్త ప్రాంతానికి వెళ్లినప్పుడు అడ్రస్ కోసం ఫోన్‌లో జీపీఎస్ ఆన్ చేయడం.. నేవిగేషన్‌ని పాలో అవడం మామూలే. ఇక్కడ సమస్య ఏంటంటే.. ఫోన్‌లోకి చూడడం.. లేదా వాయిస్ కమాండ్స్‌ని వినడం. ఇవేం లేకుండా జేబులో నుంచి ఫోన్‌ని తీయకుండా స్టైలిగా కళ్లకోడు పెట్టుకుని కోరుకున్న చోటుకి వెళ్లొచ్చు. అందుకు తగిన అగ్మెంటెడ్ రియాలిటీ టెక్నాలజీని సోనీ కంపెనీ కళ్లకోళ్లకు జత చేసింది. 'సోనీ స్మార్ట్ బ్లగ్స్'గా వీటిని పరిచయం చేసింది. ఏఆర్ అప్లాలు, పారదర్శక కటకాలతో కళ్లకోడుని రూపొందించింది. ప్రత్యేక పరికరం ద్వారా ఫోన్‌తో జతకట్టి ఇది పని చేస్తుంది. మాటలతోనే కళ్లకోడుని ఆపరేట్ చేయొచ్చు. ఉదాహరణకు మీరు వెళ్లాల్సిన చోటుని చెబితే చాలు. అప్లాల్లో మార్గాన్ని చూపిస్తుంది. చూస్తూ వెళ్లిపోవచ్చు. చూస్తున్న ప్రాంతం నచ్చితే బిల్ట్‌ఇన్ కెమెరాతో ఫోటోలు, వీడియోలు తీయొచ్చు. ఇలా చిత్రీకరించిన వాటిని స్మార్ట్ బ్లగ్స్ యాప్‌తో ఇతరులకు సులువుగా షేర్ చేయొచ్చు. అంతేకాదు.. షాపింగ్‌లో ఏదైనా వస్తువుని చూస్తూ దానికి సంబంధించిన ఇతర సమాచారాన్ని అప్లాల్లోనే చదువుకోవచ్చు.

● ధర రూ. 47,797

అన్నీ కళ్లజోడులోనే..

■ పుజిక్స్ బ్లెడ్

మామూలు చలువ కళ్లద్దాల్లా కనిపిస్తుండొచ్చు గానీ వీటి గురించి తెలిస్తే 'వావ్' అనక తప్పదు. దీంట్లో డిస్‌ప్లే, కెమెరా, మైక్రోఫోన్, టచ్‌ప్యాడ్, మైక్రోఎస్‌డీ స్లాట్.. ఇంకా చెప్పాలంటే చాలానే ఉన్నాయి. ప్రత్యేక యాప్‌ని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని కళ్లకోడుతో అన్నీ ముగించేయొచ్చు. డిస్‌ప్లేలో వీడియోలు, ఫోటోలు చూడొచ్చు. వెళ్లాల్సిన అడ్రస్‌కి సంబంధించిన నేవిగేషన్‌ని ఫోన్ అవ్వాక్కు. ఫోన్ కాల్స్ మాట్లాడొచ్చు.

ఫోన్‌కి వచ్చే నోటిఫికేషన్స్‌ని చూడొచ్చు. ఒకవైపు ఉన్న టచ్‌ప్యాడ్‌తో ఆప్షన్స్‌ని సెలక్ట్ చేయొచ్చు. ట్రాఫిక్‌లో ఉన్నప్పుడికే 'నాయిస్ క్యాన్సిలేషన్' సదుపాయంతో ఆనవసరపు శబ్దాలను తొలగిస్తుంది. 8ఎంపీ హెచ్‌డీ కెమెరాతో ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చు. చిత్రీకరించిన వాటిని క్షణాల్లో కళ్లకోడు నుంచి షేర్ చేయొచ్చు.

● ధర రూ 68,321

మైక్రోమ్యాక్స్ స్మార్ట్‌టీవీలు

గ్యాడ్జెట్ గురూ

భారీ బడ్జెట్‌లో కాకుండా తక్కువలోనే ఇంట్లో టీవీలను స్మార్ట్ ఫోన్‌లా వాడేద్దాం అనుకుంటున్నారా? అయితే, మైక్రోమ్యాక్స్ ఇటీవల మార్కెట్‌లో ప్రవేశపెట్టిన ఆండ్రాయిడ్ స్మార్ట్‌టీవీల గురించి తెలుసుకోవాల్సిందే. 32, 40, 43 అంగుళాల తెరలతో వీటిని అందిస్తోంది. ఫుల్ హెచ్‌డీ డిస్‌ప్లే (43 రిజల్యూషన్). డాల్బీ డిజిటల్ సౌండ్‌తో సినిమాలు చూడొచ్చు. వై-ఫై, బ్లూటూత్ నెట్‌వర్క్‌లను సపోర్ట్ చేస్తుంది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుని వాడుకోవచ్చు. గూగుల్ వాయిస్ అసిస్టెంట్‌ని వాడుకుని టీవీతో మాట్లాడొచ్చు. అంటే వాయిస్ కమాండ్స్‌తోనే కావాల్సిన సినిమా ప్లే చేయొచ్చు. కంటెంట్‌ని వెతకొచ్చు. క్రోమ్‌కాస్ట్ సపోర్ట్ ఉంది.

● ధర రూ.13,999 నుంచి ప్రారంభం..

ఈ-కబుర్లు మీవే!

ఫోన్‌లో ఎడిటింగ్ మాయ

ఫొటో ఎడిటింగ్‌కి ఏవేవో యాప్‌లను వాడుంటారు. 'పిక్స్ ఆర్ట్ ఫొటో ఎడిటర్ యాప్‌ని ఇన్‌స్టాల్ చేసి చూశారా? అనేక రకాల ఆప్షన్స్‌తో ఫొటోలను నచ్చినట్టుగా మార్చుకోవచ్చు. సింపుల్‌గా ఫొటోషాప్‌లో చేసినట్టుగానే ఫోన్‌లోనూ ఎడిటింగ్ మాయ చేయొచ్చు. 'క్లోన్ టూల్'తో ఎవ్వరినైనా సెలక్ట్ చేసి డూప్లికేట్ చేయొచ్చు. 'ఫ్రెడ్‌టూల్'తో కావాల్సిన వాటిని సాగదీయొచ్చు. ఉదాహరణకు ఛార్జర్‌గా ఉన్న జుట్టుని నచ్చినట్టుగా మార్చుకోవచ్చు. ఇదే మాదిరిగా ముఖంలోనూ కావాల్సినట్టుగా మార్పులు చేసుకోవచ్చు. 'సెలెక్షన్ టూల్'తో ఫొటోలో అభ్యర్థిని వాటిని సెలక్ట్ చేసి తీసేయొచ్చు. దీంట్లోని 'బ్యూటీ టూల్' ప్రత్యేకమైంది.

– అల్లి రవి, హైదరాబాద్

'సాహో'లో ప్రభాస్, శ్రద్ధాకపూర్

ఎన్టీఆర్ సరసన ఇంగ్లిష్ నాయికేనా?

'ఆర్ ఆర్ ఆర్'లో ఎన్టీఆర్ సరసన ఇంగ్లిష్ సుందరే ఆడిపాడనుందా? తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఆఫరనే సమాచారమే వినిపిస్తోంది. ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్ కథానాయకులుగా 'ఆర్ ఆర్ ఆర్' తెరకెక్కుతోంది. ఇందులో రామ్‌చరణ్ సరసన అలియాభట్ కథానాయికగా నటిస్తోంది. ఎన్టీఆర్ కోసం బ్రిటిష్ నటి డైసీ ఎడ్గర్ జోన్స్‌ను ఎంపిక చేసినా, ఆమె కొన్ని కారణాల వల్ల సినిమా నుంచి తప్పుకొంది. అప్పట్నుంచి ఎన్టీఆర్‌తో నటించే కథానాయిక కోసం రాజమౌళి, ఆయన బృందం అన్వేషిస్తోంది. పలువురు హిందీ కథానాయికల పేర్లు వినిపించినా, తాజాగా ఇంగ్లిష్ నాయిక ఎమ్మా రాబర్ట్స్ పేరు తెరపైకి వచ్చింది. కథ రీత్యా ఆ పాత్రలో ఇంగ్లిష్ హీరోయిన్ నటించాల్సి ఉంటుందని, అందుకే రాజమౌళి.. ఎమ్మా రాబర్ట్స్‌ని సంప్రదించారని, జక్కీవల ఆయన ఆమెరికా వెళ్లి రావడానికి కారణం కూడా అదేనని ప్రచారం సాగుతోంది. అమెరికాకి చెందిన ఎమ్మా పలు ఆంగ్ల చిత్రాల్లో నటించి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకొంది. అయితే కథానాయిక ఎంపిక గురించి 'ఆర్ ఆర్ ఆర్' బృందం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రం రూ.350 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతోంది. ఎన్టీఆర్ ఇందులో కొమరం భీమ్‌గా, రామ్‌చరణ్ అల్లూరి సీతారామరాజుగా నటిస్తున్నారు. అజయ్ దేవగణ్ ముఖ్య భూమిక పోషిస్తున్నారు. వచ్చే ఏడాది జులై 30న చిత్రాన్ని విడుదల చేస్తారు.

సినిమా కథలో ఉన్నట్టే...

అనసూయ ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రం 'కథనం'. రాజేష్ నాదెండ్ల దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి, శర్మ చుక్కా నిర్మాతలు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. చిత్రాన్ని ఆగస్ట్ 9న విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. నరేంద్రరెడ్డి మాట్లాడుతూ "అనసూయ పూర్తిస్థాయి పాత్రలో కనిపిస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తారు. ఆమె కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రం అవుతుంద"న్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ఓ దర్శకురాలు సినిమా కోసం రాసిన కథకి తగ్గట్టుగానే, ఆమె చుట్టూ పరిణామాలు జరుగుతుంటాయి. అలా ఎందుకు జరిగిందో తెరపైనే చూడాలి. 'క్షణం', 'రంగస్థలం' తర్వాత అనసూయ చేసిన ఈ చిత్రం మెప్పిస్తుంద"న్నారు.

మనసిచ్చాకా...

హర్షిత్, వంశీకృష్ణ పాండ్ల, శ్రీపద్మ, మాధవి, విశ్వజిత్‌నాథ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'నేను లేను'. లవ్ ఇన్ లవ్ అనేది ఉపశీర్షిక. రామ్‌కుమార్ ఎమ్.ఎస్.కె దర్శకుడు. సుక్రి నిర్మాత. 26న విడుదల చేస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ "మనసులు ఇచ్చిపుచ్చుకున్నాకా ఓ ప్రేమ జంటకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివ నేది ఆసక్తికరం. ప్రతి సన్నివేశం ఉత్కంఠకి గురి చేస్తుంది. సాంకేతికతకి పెద్ద పీట వేస్తూ ఈ చిత్రాన్ని రూపొందించా" అన్నారు. నిర్మాత మాట్లాడుతూ "భారతీయ సినిమాల్లో ఇప్పటి వరకు చూడని ఓ కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిన చిత్రమిది. ట్రైలర్‌కి మంచి స్పందన లభించింది. చిత్రం తప్పక మెప్పిస్తుంది" అన్నారు. రుద్రప్రకాష్, వేల్పుల సూరి, యుగంధర్ తదితరులు నటించారు. సంగీతం: ఆశ్రిత్, ఛాయాగ్రహణం: ఎ.శ్రీకాంత్.

ఈనాడు సినిమా

ముద్దుల రహస్యం చెప్పేస్తే ఎలా?

- సినిమాల్లోనే కాదు... బయటా అల్లరి పిల్లలానే ఉంటుంది రష్మిక. అదే పొగరు... అంతే ధైర్యం. సినిమా అంటే ఎంత ప్రేమంటే
- తెలుగునాట అడుగుపెట్టి ఏడాది కాకుండానే మన భాష నేర్చుకుంది. డబ్బింగ్ చెప్పడం మొదలెట్టింది. గ్లిజరిన్ వాడకుండా కన్నీటి జలపాతాల్ని స్పష్టించడం రష్మికకు బాగా తెలుసు. ఇవన్నీ ఆమెను స్టార్ కథానాయికను చేశాయి. రష్మిక ఇప్పుడు టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ కథానాయిక. మహేష్‌బాబు, అల్లు అర్జున్ సినిమాల్లో నటిస్తోంది. తన కొత్త సినిమా 'డియర్ కామ్రేడ్' ఈ శుక్రవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా రష్మికతో మాటా మంతీ.

చేతి నిండా సినిమాలున్నాయి. ఈ తీరిక లేని షెడ్యూళ్ల వల్ల ఒత్తిడి ఎదుర్కొంటున్నారా?

నిజంగా చాలా ఒత్తిడి ఉంటుంది. తిండి లేదు, నిద్ర లేదు. ఒక్కోసారి ఉదయాన్నే సెట్‌కి వెళ్తే... పడుకునేసరికి తెల్లారిపోతోంది. మరుసటి రోజు మళ్లీ సెట్‌కి వెళ్లాల్సిందే. ఒక్కోసారి తిండి తినాలన్న విషయం కూడా మర్చిపోతుంటాను. ఓ రకంగా నేను కోరుకున్నదీ అదే కదా! తీరిక లేకుండా పని చేయగలగడం నిజంగా ఓ వరం.

సినిమా విడుదలప్పుడు ఒత్తిడి ఇంకా ఎక్కువవుతుందా?

అవును. నేను చేసిన పని ప్రేక్షకులకు నచ్చుతుందా? నా కష్టానికి ప్రతిఫలం వస్తుందా? వాళ్లు ఈ సినిమాని, నా నటనని ఏ కోణంలో చూస్తారు? ఇలా ఎన్నో సందేహాలు ఉంటాయి. అలాంటప్పుడు నిద్ర కూడా పట్టదు కదా!

చాలా తక్కువ సమయంలోనే మహేష్‌బాబు, అల్లు అర్జున్ లాంటి స్టార్ కథానాయకులతో నటించే అవకాశం దక్కింది మీకు. ఇదంతా అదృష్టమేనా? లేదంటే మీ ప్రతిభనా?

కచ్చితంగా నా ప్రతిభే అనుకుంటాను. నటించడం చాలా సులువు అని చాలామంది నమ్మకం. కానీ మనది కాని పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం ఎంత కష్టమో అనుభవిస్తేగానీ తెలీదు. ప్రేమ్‌లో కాస్త నవ్వాలి వచ్చినా, ఆ నవ్వు వెనుక ఉన్న భావాల్ని ప్రేక్షకులకు చూపించగలగాలి. గ్లిజరిన్ పెట్టుకుని ఏడ్చే అలవాటు నాకు లేదు. ఆ సందర్భాన్ని మనసులోకి తీసుకుంటే తప్ప భావాన్ని పలికించలేం. ఇవన్నీ కష్టపడి చేసినవే.

'రష్మికకు నటన రాదు.. ఎదగాలి' అన్నవాళ్లూ ఉన్నారా?

చాలామందే ఉన్నారు. అలాంటి మాటలు విని నేనేం బంగిపోను. 'నీకు రాదు... చేతకాదు' అని ఎవరైనా అన్నారంటే.. వాళ్లకు నేనేంటో చేసి చూపిస్తాను.

'డియర్ కామ్రేడ్' కోసం క్రికెట్ నేర్చుకున్నారట కదా?

ఈ సినిమాలో నేను రాష్ట్ర స్థాయి క్రీడాకారిణిగా కనిపిస్తాను. తెరపై నేను క్రికెట్ ఆడేది కాసేపే. కానీ ఆ సన్నివేశాల కోసం చాలా సాధన చేశాను. ఈ సినిమా కోసమే తొలిసారి బ్యాట్ పట్టుకున్నా. ప్రంట్‌ఫుట్, డిఫెన్స్, కవర్ డ్రైవ్.. ఇలా క్రికెట్‌కి సంబంధించిన పదజాలం తెలుసుకున్నా. ఈమధ్య వరల్డ్‌కప్ మ్యాచ్‌లు చూశాను. సెమీ ఫైనల్‌లో ధోనీ రనౌట్ అవ్వడం బాధ కలిగించింది. ఒక్కసారి గుండె ఆగిపోయినంత మనైంది. మనకే అలా ఉంటే, మైదానంలో వేలాది మంది సమక్షంలో ఆడేవాళ్లకు ఎలా ఉంటుందో ఊహించండి.

డబ్బింగ్ కూడా మీరే చెప్పుకున్నారు కదా?

నా పాత్రకు మరొకరు డబ్బింగ్ చెబితే న్యాయం చేయలేరనిపించింది. అందుకే 'నాకు తెలుగు రాదు.. కానీ డబ్బింగ్ చెప్పుకుంటా' అని దర్శకుణ్ణి అడిగా. నా డబ్బింగ్ పూర్తి చేయడానికి 60 రోజులు పట్టింది. బహుశా ఇంత సుదీర్ఘంగా డబ్బింగ్ చెప్పిన కథానాయికని నేనేనేమో.

ఈ సినిమాలో ముద్దు సన్నివేశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. నిజంగా ముద్దులు పెట్టుకుంటారా? కెమెరా ట్రిక్కా?

అవన్నీ చెప్పేయకూడదు.. టూప్ సీక్రెట్. అయినా హీరో హీరోయిన్ల ముద్దు అనగానే పాదలు, పూవులు ఊపందు చూపిస్తే ఈ తరం ప్రేక్షకులు ఒప్పుకోరు కదా! (నవ్వుతూ)

విజయ్ దేవరకొండ సినిమా అనగానే కథ వినకుండానే ఎస్ చెప్పేసుకున్నారా?

అంత సీన్ లేదు (నవ్వుతూ). నాకు ఈ కథ బాగా నచ్చింది. కథ, అందులో నా పాత్ర నచ్చిన తరవాతే నేను ఇక దేని గురించీ ఆలోచించను. అందుకే ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నా.

నితిన్‌తో 'భీష్మ' నటిస్తున్నారు. మహేష్, ఏస్ సినిమాలూ ఒప్పుకున్నారు. ఆ సినిమాల సంగతేంటి?

నితిన్ నాకంటే ఆల్రెడీ సెట్లో హుషారుగా ఉంటారు. మహేష్‌ని కలుసుకోవాలని, ఆయన సెట్లో ఏం చేస్తారో చూడాలని చాలాసార్లు అనుకున్నా. అది వచ్చేవు గాబట్టి అల్లు అర్జున్‌తో సినిమా త్వరలోనే మొదలవుతుంది.

బాలీవుడ్‌కి 'డియర్ కామ్రేడ్'

విజయ్ దేవరకొండ 'డియర్ కామ్రేడ్'ను హిందీలో రీమేక్ చేయడానికి సన్నాహాలు మొదలయ్యాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్‌జోహార్ ప్రీక్షించారు. "ఇది శక్తిమంతమైన ప్రేమ కథ. ఈ చిత్రాన్ని మా సంస్థ రీమేక్ చేయనుంది"అని ట్విటర్ ద్వారా ప్రకటించారు కరణ్.

మీరింకా ఒంటరిగానే ఉన్నారా?

అవును. మరొకరి కోసం వేటాయించడానికి నా దగ్గర సమయం లేదు. రోజంతా షూటింగులతో బిజీ. ఉరుకుల పరుగుల జీవితంలో మరొకరి గురించి ఆలోచించలేను.

మెరుపు తీగ... కియరా

కియారా అద్వానీని ఈ దుస్తుల్లో చూశాకా...ఎర్రమందారం ఎంత అందంగా ముస్తాబైందో అని అనుకోకుండా ఉండలేమేమో. ముంబయిలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో ఎర్రరంగు లెహంగా...శంఖంలాంటి మెడకు పచ్చరంగు నెక్లెస్ ధరించి ర్యాంప్‌పై వయ్యారంగా నడిచి చూపరులను ఆకట్టుకుందామె. "నా పెళ్లికే జలాంటి అందమైన, సింపుల్‌గా ఉండే దుస్తుల్నే వేసుకోవాలి అనుకుంటున్నాను"అని తన మనసులో మాట బయట పెట్టింది కియార. ఆమె ఇటీవలే 'కబీర్‌సింగ్'తో భారీ విజయాన్ని అందుకుంది.

దండు వ్యూహం

సుమన్ రంగనాథన్

జైలులో ఉన్న సహచరుల్ని తప్పించడానికి ఏడుగురు సభ్యులతో కూడిన ఓ దండు ఎలాంటి వ్యూహాలు అమలు చేసిందనే కథతో మా చిత్రం తెరకెక్కిందన్నారు వెంకట్. ఆయన నిర్మిస్తున్న చిత్రం 'దండుపాళ్యం 4'. సుమన్ రంగనాథన్, ముమైత్‌ఖాన్, బెనర్జీ, వెంకట్, సంజీవ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. కె.టి.నాయక్ దర్శకుడు. చిత్రీకరణ పూర్తి చేసుకొన్న ఈ సినిమాని ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. దర్శకుడు మాట్లాడుతూ "ఇదివరకు వచ్చిన 'దండుపాళ్యం' సినిమాలకీ, దీనికీ సంబంధం లేదు. కొత్త రకమైన కథతో రూపొందించాం. ప్రేక్షకులకి వినోదాన్ని పంచుతుంది" అన్నారు. నిర్మాత మాట్లాడుతూ "పోలీసులకీ, ఏడుగురు సభ్యులతో కూడిన ఓ ముఠాకి మధ్య ఎత్తులు, పైఎత్తులు ఆసక్తిని రేకెత్తిస్తాయి. ఇందులో ప్రతి పాత్ర గుర్తుండిపోతుంది. కె.టి.నాయక్ సినిమాని చిత్రీకరించిన విధానం బాగుంది. త్వరలోనే సెన్సార్ కార్యక్రమాలు పూర్తికానున్నాయి. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సినిమాని అనుకున్న రోజునే విడుదల చేస్తాం" అన్నారు. అరుణ్ బఖిన్, డి.ఎస్.రావు, రాక్‌లైన్ సుధాకర్, బుల్లెట్ సోము తదితరులు నటించారు.

శ్రీనివాస్ సాయి, భావన రావు

యథార్థ 'మథనం'

శ్రీనివాస్ సాయి, భావన రావు జంటగా అజయ్ సాయి మణికందన్ తెరకెక్కిస్తున్న చిత్రం 'మథనం'. దివ్యా ప్రసాద్, ఆశోక్ ప్రసాద్ నిర్మాతలు. హైదరాబాద్‌లో ప్రముఖ దర్శకుడు సురేందర్‌రెడ్డి, ఆయన భార్య దీపా ముఖ్య అతిథులుగా టీజర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథా నాయకుడు మాట్లాడుతూ "నా కెరీర్ 'మథనం'కి ముందు, తర్వాత అనేలాగా తనిచిత్రం మెప్పిస్తుంది" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "సురేందర్ రెడ్డి నాకు గురువు లాంటివారు. 'యువత'తో నన్ను నృత్య దర్శకుడిగా పరిచయం చేసిన పరశురామ్‌కీ, ఈ సినిమాతో దర్శకుణ్ణి చేసిన ఆశోక్‌లకూడికి నా కృతజ్ఞతలు. యథార్థ సంఘటనలతో ఈ సినిమాని చేశాం" అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణాచారి, కోటగిరి వెంకటేశ్వరరావు, సుబాష్, సత్యశ్రీ, హాస్యనటి తదితరులు పాల్గొన్నారు.

వసుంధర

ధీర

ఎవరైనా దారితప్పినా... ప్రమాదంలో ఉన్నా... పైనుంచి ఓ హెలికాప్టర్ వచ్చి వాళ్లను కాపాడటం చాలా సినిమాల్లో చూసే ఉంటాం. ఈమె పనీ అంతే. పర్వత ప్రాంతాల్లోని సాహసికులు ఎవరైనా ప్రమాదంలో ఉన్నారని తెలిస్తే హెలికాప్టర్‌లో రివ్వున ఎగిరి వారిని చేరుకుంటుంది. తగిన ప్రథమ చికిత్స అందించి రక్షిస్తుంది. ఆమే రెస్క్యూ పైలట్ ప్రియా అధికారి. ఇప్పటివరకూ కొన్ని వందలమందిని కాపాడిన ఆమె గురించి తెలుసుకుందామా...

రెస్క్యూ పైలట్ @ హిమాలయాస్

ప్రియ తల్లిదండ్రులకు అయిదుగురు అమ్మాయిలు. తండ్రిది కార్‌మాండూలోని ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం. తల్లి ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగి. చిన్నతనంలో ప్రియ విమానాశ్రయం మీదుగా బడికి వెళ్లేది. విమానాలు చూసినప్పుడల్లా పైలట్ కావాలనుకునేదట. ఫ్లస్‌టూ తరువాత డ్యూర్ చదవాలనుకుంది. అర్థిక స్థోమత సరిపోక ఆ కోరికను విరమించుకుంది. ఓ రోజు క్యాబిన్ క్రూ గురించి పేపర్లో చదివి దరఖాస్తు చేసుకుంది. ఏడాది శిక్షణ తరువాత ఉద్యోగంలో చేరింది. ఎయిర్‌హోస్టెస్‌గా అయిదేళ్ల పాటు అనేక దేశాలకు వెళ్లొచ్చింది. ఇవేవీ ఆమెకు సంతృప్తినివ్వలేదు. ఇంకా ఏదో చేయాలనుకునేది. ఓ రోజు జాయ్ రైడ్‌లో భాగంగా హెలికాప్టర్‌లో ప్రయాణించింది. పైన నీలాకాశం, కిందంతా మంచు పరచుకుని ఉన్న హిమాలయాలను చూసి పైలట్ కావాలని నిర్ణయించుకుంది. ఫిలిప్సైన్స్‌లో దానికి సంబంధించిన శిక్షణ తీసుకొని శ్రీ అనే ఎయిర్‌లైన్స్ సంస్థలో చేరింది. ఆమె జాయ్‌రైడ్‌లో ప్రయాణించిన హెలికాప్టర్‌కే పైలట్‌గా మారింది. పర్వతారోహకులు ప్రమాదంలో ఉంటే రక్షించడం, గాయపడినవారికి మంచులు అందించడం, అనారోగ్యంతో చనిపోయినవారి మృతదేహాలను బేస్‌క్యాంప్‌కు చేర్చడం అక్కడ ఆమె బాధ్యత.

ప్రాణాలు కాపాడుతూ...

మంచు తుపానులో చిక్కుకుని కొందరు, తీవ్ర అనారోగ్యంతో మరికొందరు హిమాలయ పర్వతశ్రేణుల్లో ప్రాణాలు విడుస్తుంటారు. వారిలో కొందరి మృతదేహాలు మంచులో కూరుకుపోతాయి. వాటిని వెలికి తీసిన తరువాత కిందికి చేర్చడం ప్రియ విధుల్లో భాగం. ఇటీవల బయటపడిన ఓ పర్వతారోహకుడి మృతదేహాన్ని జిప్ క్యాప్‌సులు తరలించడం ఆమె జీవితంలో మరిచిపోని సంఘటన. ఆయన 2006లో చనిపోయాడు. మంచులో కూరుకుపోయిన అతడి మృతదేహం కోసం 13 ఏళ్లగా ఆ కుటుంబ సభ్యులు ఎదురు చూశారు. ఎన్నో రోజులు గాలించినా దొరకలేదు. చివరకు ఆ మృతదేహం వెలికితీసి ప్రియ దినచర్య ఉదయం అయిదు గంటలకే మొదలవుతుంది. ముగ్గురు అక్కలకు పెళ్లైంది. పెళ్లి ఆస్ట్రేలియాలో చదువుకుంటోంది. ప్రియ తల్లితో కలిసి ఖాట్మండులో ఉంటుంది. ఆమెకు బాక్సింగ్‌లో పట్టుంది. ఎక్కడికెళ్లాలన్నా సైకిలే అత్యయిస్తుంది. మగవారితో సమానంగా విధులు నిర్వహిస్తున్నందువల్ల దేహ దారుఢ్యానికి ప్రాధాన్యం ఇస్తుంది. చదువుకునే రోజుల్లో మిస్ నేపాల్ పోటీల్లోనూ పాల్గొంది. ఆమె ధైర్య సాహసాలు చూసి తండ్రి ప్రియను అబ్బాయి అని పిలుస్తుంటాడు.

వుతారు. వారికి ఆమె ప్రాథమిక చికిత్స అందించి కిందికి చేరుస్తుంది. 'ఆస్ట్రేలియాకు చెందిన 16 ఏళ్ల అమ్మాయికి ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించే సమయంలో ఊపిరి ఆడలేదు. ఈ విషయం తెలిసి వెంటనే అక్కడకు చేరుకున్నా. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి నా కోసం ఉంచుకున్న ఆక్సిజన్ సిలిండర్‌ను ఆ అమ్మాయికి అందించా. ఇలాంటివి ఎన్నో సంఘటనలు ఎదురవుతాయి. ప్రాణాపాయ స్థితిలో ఉండి, చాలా మంది హెలికాప్టర్ కోసం ఎదురుచూస్తుంటారు. ఆ సమయంలో కొన్నిసార్లు సమాచారం అందక మేం అలస్యంగా వెళ్లినప్పుడు... వాళ్లకు ఏదయినా జరిగినప్పుడు చాలా బాధేస్తుంది. వారిని రక్షించలేనప్పుడు మానసికంగా కుంగిపోతా. ఇటీవల పర్వతారోహకుల రద్దీ పెరిగింది. వాతావరణంలో మార్పుల వల్ల గాయపడేవారి సంఖ్యా పెరుగుతోంది...' అని చెబుతుంది ప్రియ.

ఆశ్చర్యపోతుంటారు...

ప్రపంచం నలుమూలల నుంచి హిమాలయాలను సందర్శించడానికి వచ్చే సాహసికులు ప్రియను చూసి ఆశ్చర్యపోతుంటారు. ఆమె నడుపుతున్న హెలికాప్టర్ ఎక్కి ఖతడి ప్రమాదకర పరిస్థితుల్లో పైలట్‌గా పనిచేస్తోందని తెలిసి అభినందిస్తారు. కొన్నిసార్లు హెలికాప్టర్‌లో ఆమే స్వయంగా ఇంధనం నింపుతుంది 'చాలా మంది ఇది మగవాళ్ల పని కదా అని ప్రశ్నిస్తారు. నేను ఆవేవీ పట్టించుకోను. సవాళ్లు ఎదురవుతున్నా ఇష్టంగా పనిచేస్తా. అందరూ హిమాలయాలను ఎక్కితే నేను వాటిపై ల్యాండ్ అవుతానంతే. ఆది ఎత్తైన కాంచనగంగ పర్వతంపై 6,200 మీటర్ల ఎత్తులోని పర్వతారోహకుల క్యాంప్‌సకు వెళ్లి ఆనారోగ్యంతో ఉన్నవారిని రక్షించినప్పుడు కలిగే ఆనందం అంతా ఇంతా కాదు. ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటా. వుస్తకాలు బాగా చదువుతా. విమానంతో పోలిస్తే హెలికాప్టర్ నడపడం తేలికనుకుంటారు కొందరు. కానీ కాదు. ఇదీ ప్రమాదంతో కూడుకున్నదే. ఇందులో ఒక్క ఇంజిన్ మాత్రమే ఉంటుంది. అందుకే నిత్యం అప్రమత్తతగా ఉండాలి...' అని అంటుంది ప్రియ.

నేను జీటెక్ పూర్తి చేశా. ఇంజినీరింగ్ చదివే రోజుల్లో నాకెవరూ పెద్దగా నచ్చలేదు. ఈ మధ్య ఓ అబ్బాయి నాకు బాగా నచ్చాడు. అతడు నాకు ఇంటర్ నుంచే తెలుసు. నాకన్నా చిన్నవాడు. అప్పుడు తన మీద ఎటు వంటి అభిప్రాయం కలగలేదు. ఆరు నెలల కిందట ఒక ఫంక్షన్‌లో అతడితో మాట్లాడా. అతడి తీరు నన్ను పూర్తిగా మార్చేసింది. అప్పటి నుంచి నా ఆలోచనల్నీ ఆ అబ్బాయి గురించే. ఇటీవలే తనకో గర్ల్‌ఫ్రెండ్ ఉందని తెలిసి చాలా బాధేసింది. ఏదుపు ఆగడంలేదు. చదువు పై దృష్టి పెట్టలేకపోతున్నా. నేనే సమస్య నుంచి బయట పడేదెలా? – ఓ సోదరి

అతడిని మర్చిపోలేకపోతున్నా!

డియర్ వసుంధర

డాక్టర్ పద్మజ సైకాలజిస్ట్

✔ జీటెక్ పూర్తయ్యిందన్నారు. పైచదువులకు వెళ్తున్నారా... ఉద్యోగం కోసం సన్నద్ధం అవుతున్నారా అనేది చెప్పలేదు. ఇంట్లో పెళ్లి గురించి మాట్లాడటం, స్నేహితులకు పెళ్లిళ్లు కావడం వల్ల జీవిత భాగస్వామికి సంబంధించిన ఆలోచనలు మీలో మొదల్లై ఉండొచ్చు. ఇంజినీరింగ్ చదివే రోజుల్లో మీకు స్పష్టమైన లక్ష్యం ఉంది. జీవితంలో స్థిరపడటానికి మిమ్మల్ని మీరు మెరుగుపరచుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడు ఓ అబ్బాయి గురించి ఆలోచిస్తున్నారంటే దానికి కారణం విశ్లేషించుకోండి. అతడు వయసులో మీకంటే చిన్నవాడు. అతడి మనసులో వేరొకరు ఉన్నారని తెలిసినా ఎందుకంత ప్రాధాన్యం ఇస్తున్నారో మీ మీరే ప్రశ్నించుకోండి. జీవిత భాగస్వామిని ఎంచుకోవడం మంచిదే. మీ పట్ల ఎటువంటి ప్రేమ లేని వ్యక్తిని ఎంచుకోవడం ముఖ్యమా... లేక మిమ్మల్ని గౌరవించి మీకు ప్రేమ పంచే వ్యక్తిని మీ జీవితంలో ఆహ్వానించడం మంచిదా అనేది విశ్లేషించుకోండి. భావాలు నచ్చడం, అభిమానం, సానుభూతి కలగడం ప్రేమలో భాగం కావచ్చు కానీ అదే ప్రేమ కాదు. మీతో మాట్లాడుతున్నా... అతడి మనసులో వేరే అమ్మాయి ఉందంటే మిమ్మల్ని ఆ కోణంలో చూడకపోయి ఉండొచ్చు. ఈ ఆలోచన నుంచి బయటపడాలంటే... మీకు ఆసక్తి కలిగించే అంశాల మీద దృష్టి పెట్టండి. ఉద్యోగం, చదువు గురించి ఆలోచించండి. అతనితో ఉండటం సాధ్యం కాదనే వాస్తవాన్ని గ్రహించండి. తర్కంతో మనసుకు నచ్చచెప్పుకోండి.

మీ ప్రశ్నలు ఇరవై vasupsych@eenadu.net కు పంపించగలరు.

చదివించేందుకూ పద్ధతుంది

కొందరు పిల్లలు ఓ పట్టాన చదవరు. ఇళ్లో ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేయరు. ఆలాంటివారిని దారిలోకి ఎలా తేవాలో చూద్దామా...

మొదట టీచర్లతో మాట్లాడండి. వాళ్లు మీ పిల్లల నుంచి ఏం ఆశిస్తున్నారో అడగండి. ఏ సబ్జెక్టుల్లో సమస్యలు ఎదుర్కొంటున్నారో తెలుసుకుంటే... ఏం చదివించాలనే స్పష్టత వస్తుంది.

● సాయంత్రం కనీసం ఓ గంట, రెండుగంటలు వాళ్ల చదువుకు కేటాయించేలా చూడండి. దానికోసం ఓ టైంటేబుల్‌ని రూపొందించండి. వాళ్ల మధ్యమధ్యలో లేవకుండా చదువుకు అవసరమయ్యే పెన్సిళ్లు, పెన్నులు.. వంటివన్నీ చిన్నారులకు అందుబాటులోనే ఉంచండి.

● పిల్లలు చదువుకుంటున్నప్పుడు టీవీ కట్టేయడమే మంచిది. మీరూ వీలైనంతవరకూ ఫోన్ల మాట్లాడకుండా, ఇతర పనులు చేయకుండా ఉండండి. వాళ్లకు అందుబాటులో ఉండండి. కుదిరితే ఓ వుస్తకం తీసుకుని వాళ్ల పక్కన కూర్చోవడం మంచిది.

● ముందు సులువుగా ఉన్న పాఠాలు, హోంవర్కులు పూర్తిచేస్తే, కష్టంగా ఉన్నవి తరువాత చేయొచ్చు. చదువుకు సంబంధించిది ఏదయినా సరే... మార్కులకి వాయిదా వేయకుండా ఉండటమే మంచిది. ఈ విషయంలో అవసరమైతే మీరు కొనుగోలుగానే ఉండండి.

బంగారం వెండి 23న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)	
ఆర్నమెంట్ (గ్రా)	3,332 3,348
వెండి (గ్రా)	44.50 44.50

	హైదరాబాద్		విజయవాడ		ఫ్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం(24క్యా)	36,000	36,160	35,990	36,260	34,600	34,700	36,060	36,170	35,700	35,900
ఆర్నమెంట్	33,620	33,790	33,350	33,590	31,990	32,070	33,320	33,480	33,280	33,380
వెండి(కిలో)	42,000	42,050	42,100	42,100	40,800	41,000	42,100	42,100	42,500	42,500

నిద్రరావడంలేదా...

ఓ పట్టాన నిద్ర పట్టడం లేదని ఆంటూంటారు కొందరు మహిళలు. దానికి కారణాలు మాటలా ఉన్నా... హాయిగా ఓ ఎనిమిదిన్నర గంటలు నిద్రపోవాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం...

✪ నిద్రపోవడానికి గంట ముందు కప్పు హెర్బల్‌టీ తాగడం అలవాటు చేసుకోవాలి. కుదిరితే గోరువెచ్చని నీటితో చేసే స్నానం ఎంతో మేలు చేస్తుంది. సంగీతం వినండి. అంతేతప్ప ఫోన్లు, కంప్యూటర్లకు దూరంగా ఉండండి.

✪ పడకగదిలో వెలుతురు తక్కువగా ఉండేలా చూసుకోవాలి. పడకగది వీలైనంతవరకు ప్రశాంతంగా ఉంటేనే హాయిగా నిద్ర పడుతుంది.

✪ రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయడం అలవాటుగా మార్చుకోవాలి. ఆ ప్రభావం రోజంతా కొనసాగి రాత్రి హాయిగా నిద్రపడుతుంది. రోజూ ఒకే సమయంలో నిద్రపోయి లేవాలి.

✪ రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదని కొందరు మధ్యాహ్నాలు పనుకు తీస్తుంటారు. కొన్ని రోజులపాటు అలా చేయకండి.

✪ దినచర్య ఓ ప్రణాళిక ప్రకారం పెట్టుకుంటే... సాయంత్రానికి చాలా పనులు పూర్తి చేయగలుగుతారు. దానివల్ల ఒత్తిడి తగ్గి, హాయిగా నిద్రపడుతుంది. ప్రయత్నించి చూడండి.

నజరానా

జుట్టు రాలుతోందా... పాపుర్ను ఉల్లిరసం, రెండు చెంచాల కలబంద గుజ్జు కలిపి తలకు పట్టించండి. అరగంటయ్యాక కడిగేయండి. ఇలా తరచూ చేస్తుంటే సమస్య అదుపులోకి వస్తుంది.

వాడేసిన ప్యాడ్లను సేకరిస్తారు!

వాడేసిన శానిటరీ న్యాప్‌కిన్లు, డైపర్లు భూమిలో కలిసిపోవడానికి ఏళ్ల పడతాయి. గుజరాత్‌లో ఈ తరహా వ్యర్థాలను గుర్తించిన అక్కడి షెహ్రాద్ నగరపాలక సంస్థ... ఈ సమస్యకు పరిష్కారంగా 'ఆన్ ఫోన్ ఇంక్షా' అనే కార్యక్రమాన్ని రూపొందించింది. కొంతమందిని బృందంగా ఏర్పాటు చేసి ఓ ఫోన్ నంబరు ఇచ్చింది. ఆ నంబరుకు ఫోన్ చేస్తే మున్సిపల్ ప్రత్యేక సిబ్బంది ఇళ్లకు వచ్చి శానిటరీ ప్యాడ్లు, డైపర్లను తీసుకెళ్తారు. అలా సేకరించిన వాటిని ఓ యంత్రం ద్వారా కాల్చేస్తారు. దానివల్ల ఎలాంటి కాలుష్యం సమస్య ఉండదు. ఇళ్లకు ప్రత్యేక ఏంబండే... వాటిని సేకరించేవే మహిళలే. నలభైమంది స్త్రీలు ఈ కార్యక్రమంలో పని చేస్తున్నారు. వీరిలో గృహిణులూ ఉండటం గమనార్హం. ఒక వార్డుకు ఇద్దరు చొప్పున మహిళా సిబ్బంది ఉంటారు. ప్రతిరోజూ ఉదయం ఏమ నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు దాదాపు మూడు నుంచి నాలుగు వందల ఇళ్లకు వెళ్లి ప్యాడ్లను సేకరిస్తారు. తరువాత వాటిని యంత్రం సాయంతో కాల్చేయడం వారి పని. ఇరవై నుంచి ఇరవై అయిదు ప్యాడ్‌లను కాల్చడం ద్వారా కేవలం రెండు గ్రాముల బూడిద మస్తుంది. ఈ మహిళలకు 3000 నుంచి 7000 రూపాయల దాకా జీతం వస్తుంది. ఈ కార్యక్రమం వల్ల బాల్యవర్షలిద్ధరికి ఉపాధి దొరుకుతుందని అంటున్నారు మున్సిపల్ అధికారిణి హీరాల్ ధాకర్. మొదట్లో ఇది అనుకున్నంత స్థాయిలో విజయవంతం కాలేదు. కేవలం పురుష సిబ్బందే ఉండటంతో ప్యాడ్స్ ఇవ్వడానికి మహిళలు ఇబ్బందిపడేవారు. మహిళా సిబ్బంది వచ్చాక ఈ కార్యక్రమం వందశాతం పనిచేస్తోందని చెబుతున్నారు అక్కడి అధికారులు.

సాక్సులు ఉపయోగిద్దామిలా

సాక్సులు కాస్త పాతవైనా, చిరిగిపోయినా పారేస్తుంటాం. ఈసారి వాటిని ఇలా ఉపయోగించి చూడండి.

డీటర్జెంట్ నీటిలో సాక్సును ముంచి దాంతో కిటికీలు, వాటి అద్దాలు, తలుపులను శుభ్రం చేయండి. తరువాత కిటికీ అద్దాలను న్యూస్‌పేపరుతో తుడిస్తే సరిపోతుంది.

◆ అతిగా వ్యాయామం చేయడం వల్ల ఒక్కోసారి కండరాలు అలసిపోయి శరీరం నిస్సత్తువగా తయారవుతుంది. అలాంటప్పుడు పిడికెడు బియ్యాన్ని సాక్సులో తీసుకుని ముడివేసి కాసేపు మెసంమీద వేసి చేయాలి. కాస్త వేడయ్యాక నొప్పిగా ఉన్న చోట పెడితే చాలు. కండరాలకు విశ్రాంతి లభిస్తుంది.

◆ శరీరం కమిలినప్పుడు ఉపశమనం కోసం ఆ ప్రాంతంలో ఐసు ముక్కల్ని పెడుతుంటాం. ఈసారి వాటిని సాక్సులో వేసి నొప్పిగా ఉన్న ప్రాంతంలో మృదువుగా రుద్ది చూడండి.

◆ నూనె సీసాలకు అడుగున వీటిని తొడుగులా వేస్తే నూనె కారినా చేతులకు అంటదు. ఆ సీసా పెట్టిన చోటు శుభ్రంగా ఉంటుంది.

◆ పెద్ద పెద్ద మంచాలు, కుర్చీలు జరుపుతున్నప్పుడు వాటి కోళ్లకు సాక్సులు తొడిగితే... లాగినా నేలపై గీతలు పడకుండా ఉంటాయి.

తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లోకి అడ్మిషన్ల ప్రక్రియలు కొనసాగుతున్నాయి. మొదటి విడత కౌన్సెలింగ్ ముగిసింది. తుది రౌండుకి అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. ఎన్ని దశల్లో కౌన్సెలింగ్ జరిగినా ఆప్షన్ల నమోదే కీలకం అని నిపుణులు చెబుతున్నారు. చాలామంది చిన్న చిన్న పొరపాట్లతో తాము కోరుకున్న కాలేజీ లేదా సీటు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారు. అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటే ర్యాంకుకు తగిన సీటును సంపాదించుకోవచ్చు.

ఏ దశకైనా ఎంపికలే కీలకం

ఎంసెట్ - 2019 వెబ్ కౌన్సెలింగ్

మొదటి విడత ఎంసెట్ కౌన్సెలింగ్‌లో సుమారు 3,500 మందికి సీట్లు దక్కలేదు. సీట్లు దక్కినా 10 వేల మంది కళాశాలల్లో చేరడానికి ఇష్టపడలేదు. విద్యార్థులు ఆప్షన్ నమోదులో చేసిన చిన్న చిన్న పొరపాట్లే వీటికి కారణం. ఇక బుధవారం నుంచి ప్రారంభమయ్యే చివరి విడత కౌన్సెలింగ్‌లో అలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటే కోరుకున్న సీటు సాధించుకోవచ్చు.

సీట్ల కోసం పోటీపడే వారి సంఖ్య కంటే కన్వీనర్ కోటాలో ఇంజినీరింగ్ సీట్ల సంఖ్య ఎక్కువే ఉంది. వెబ్‌కౌన్‌లో పదుల సంఖ్యలో కోర్సులుంటాయి. దాదాపు 190 వరకు కళాశాలలు ఉన్నాయి. నాణ్యమైన ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనీ, ప్రాంగణ నియామకాల్లో కొలువులు దక్కుతాయనీ విద్యార్థులూ, వారి తల్లిదండ్రులూ భావిస్తుంటారు. ఈ నేపథ్యంలో అభ్యర్థుల సందేహాలకు అధికారులు సమాధానాలు ఇస్తారు.

■ ఎన్ని సీట్లు అందుబాటులో ఉంటాయి?

మొదటి విడత కౌన్సెలింగ్ తర్వాత 16 వేలకుపైగా సీట్లను ఎవరికీ కేటాయించలేదు. 49 వేల మందికి సీట్లు దక్కినా వారిలో 10 వేల మంది వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయలేదు. అంటే వారికి సీటు వచ్చిన కళాశాలలో లేదా ట్రాంచీలో చేరడం ఇష్టం లేదని అర్థం. మొత్తం 26 వేలకుపైగా సీట్లు చివరి విడత కౌన్సెలింగ్‌కి అందుబాటులో ఉంటాయి.

■ ఏ కళాశాలలో, ఏ ట్రాంచీలో ఎన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయో విద్యార్థులకు తెలుస్తుందా?

తెలియదు. మొత్తం ఎన్ని సీట్లు ఉన్నాయో మాత్రమే ఎంసెట్ వెబ్‌సైట్లో ఉంచుతారు.

■ సీట్లు ఎక్కడ ఉన్నాయో తెలియకుండా ఎలా వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి?

అన్ని కళాశాలల్లో...అన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయని భావించి వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి. మీకు అంతకుముందు వచ్చిన కళాశాల కంటే మంచి కళాశాల లేదా కోర్సులను మాత్రమే ఆప్షన్ ఇచ్చుకోవాలి. లేకపోతే ఇంకా తక్కువస్థాయి కళాశాలలో సీటు వచ్చే అవకాశం ఉంటుంది. అప్పుడు మొదటి విడతలోని సీటు మరొకరికి వెళ్లిపోతుంది.

■ ఎక్కువ రుసుం ఉన్న కళాశాలలో సీటు వస్తే..?

మొదటి విడత కౌన్సెలింగ్‌లో రూ.70 వేల రుసుం ఉన్న కళాశాలలో వచ్చిందనుకున్నాం. చివరి విడతలో రూ.లక్ష రుసుం ఉన్న దాంట్లో సీటు వస్తే అప్పుడు మిగిలిన రూ.30 వేలు మళ్లీ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థి చెల్లించాలి. చెల్లించిన రుసుం అంతా ఎంసెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ ఖాతాలోనే ఉంటుంది. అడ్మిషన్ తీసుకున్న తర్వాత కళాశాల ఖాతాలోకి వెళుతుంది.



■ చివరి విడత కౌన్సెలింగ్‌లో వచ్చిన సీటులో చేరడం ఇష్టం లేకపోతే రద్దు చేసుకోవచ్చా?

రద్దు చేసుకోవచ్చు. ఈనెల 29న చివరి విడత సీట్లు కేటాయిస్తారు. వారు ఈ నెల 30లోపు వెబ్‌సైట్ ద్వారా రద్దు చేసుకోవచ్చు. అప్పుడు వారికి చెల్లించిన రుసుంలో 50 శాతమే వెనక్కి ఇస్తారు. ఏ ఖాతా నుంచి రుసుం చెల్లించారో ఆ ఖాతాలోకి పంపిస్తారు. ఆ మొత్తం ఆగస్టు నెలాఖరులోపు వస్తుంది.

■ కళాశాలలో చేరిన తర్వాత బ్రాంచి మార్చుకోవచ్చా?

చివరి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎంసెట్ ప్రవేశాల కమిటీ సైడింగ్‌కు అవకాశం ఇస్తుంది. అప్పుడు ఆ కళాశాలలో సీట్లు ఖాళీగా ఉంటే బ్రాంచిలు మారవచ్చు. ఈ ప్రక్రియను కళాశాలల యాజమాన్యాలే చేపడతాయి.

■ స్పాట్ అడ్మిషన్లు ఎప్పుడు ఉంటాయి? అవి తీసుకుంటే ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఉంటుందా?

చివరి విడత కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత స్పాట్ అడ్మిషన్లకు అధికారులు అవకాశం ఇస్తారు. కాలపట్టికను ప్రకటిస్తారు. ఆ తేదీల్లో కళాశాలకు దరఖాస్తు చేసుకొని ప్రవేశాలు పొందవచ్చు. వారికి ఫీజు రీఎంబర్స్‌మెంట్ వర్తించదు.

- పెమ్మసాని బాపనయ్య, ఈనాడు, హైదరాబాద్

సీట్లన్నీ ఖాళీ అనుకుని ఆప్షన్లు ఇచ్చుకోవాలి

చివరి విడతలో ఏ కళాశాలలో ఎన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయో వెబ్ ఆప్షన్లు ఇవ్వకపోవటమూ విద్యార్థులకు కనిపించదు. ఉదాహరణకు ఒక కళాశాలలో అన్ని సీట్లు భర్తీ అయ్యాయని అనుకుందాం. వారిలో కొందరు చివరి విడత కౌన్సెలింగ్‌లో మరో కళాశాలకు మారాలనుకున్నారు. ప్రముఖ కళాశాలలో సీటు వచ్చిన ఆశించిన బ్రాంచీ రాలేదని మరో కళాశాలలో ఇష్టమైన బ్రాంచి కోసం వారు మళ్లీ కౌన్సెలింగ్‌లో ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. ఎక్కడ ఏ కళాశాలలో సీట్లు ఖాళీ అవుతాయో తెలియదు కాబట్టి ఖాళీ సీట్లను ప్రదర్శించడం సాధ్యం కాదు. అందుకే ప్రతి కళాశాలలో, ప్రతి బ్రాంచిలో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నట్లు భావించి...వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి.

ఎక్కువ సంఖ్యలో ఆప్షన్లు ఇచ్చుకోవడం అత్యంత ముఖ్యం. లేకపోతే ఈ కౌన్సెలింగ్‌లోనూ సీటు రాకపోయే ప్రమాదం ఉంది. ఎంసెట్ వెబ్‌సైట్లో ఉన్న ఆప్షన్ పారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని ముందుగా దాంట్లో రాసుకొని వచ్చినాకు ఇచ్చుకోవడం ముఖ్యం. ఏమైనా సందేహాలు వస్తే సహాయ కేంద్రాల్లో సంప్రదించవచ్చు. వెబ్‌సైట్‌లో ఎంసెట్ బ్రోషర్‌లో అన్ని సూచనలూ, జాగ్రత్తలను పొందుపరిచారు. వాటిని అధికశాతం మంది చదవడం లేదు. వాటిని చదివితే నష్టపోకుండా ఉంటారు.

- ఐ. శ్రీనివాస్, తెలంగాణ ఎంసెట్ ప్రవేశాల క్యాంపు అధికారి

దివ్యమైన ఆసరా!

శారీరక లోపాలతోపాటు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువును, ఉద్యోగ ప్రయత్నాలను మధ్యలో వదిలేయకుండా చూసేందుకు ప్రభుత్వం దివ్యాంగులకు ఉపకారవేతనాలను అందిస్తోంది. తొమ్మిదో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు విద్యార్థులు, ఇతర దేశాల్లో చదువుకునే వారు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఈ సాయాన్ని పొందవచ్చు.

మన దేశంలో సుమారు 2.68 కోట్ల మంది దివ్యాంగులున్నారని ఒక అంచనా. శారీరక లోపం వల్ల కలిగిన వ్యసనం అధిగమించి ధృడంగా జీవనం సాగించేందుకు సాయపడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వివిధ స్కాలర్‌షిప్‌లను వీరికి అందిస్తోంది. మొత్తం ఉపకారవేతనాల సంఖ్య 39,520. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఈ నిధులను సమకూరుస్తుంది.

అర్హతలేమిటి?

❑ రైట్స్ ఆఫ్ డిజెబిలిటీస్ యాక్ట్ 2016 ప్రకారం 40 శాతం అంగవైకల్యం ఉన్న విద్యార్థులు అర్హులు. ❑ తల్లిదండ్రులకు ఇద్దరికంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న పిల్లలు ఉంటే వారికి వర్తించవు. కానీ రెండోసారి కవలలు పుట్టి, వారికి అంగవైకల్యం ఉంటే ఇద్దరూ అర్హులే. ❑ స్కాలర్‌షిప్ పొందే విద్యార్థులు ఆ ఏడాది తరగతిలో ఉత్తీర్ణులు కాకపోతే తర్వాతి ఏడాది స్కాలర్‌షిప్ ఇవ్వరు. ❑ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏవైనా ఇతర ఉపకార వేతనాలు పొందే విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లు పొందడానికి అనర్హులు. ❑ కుటుంబ వార్షిక ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. పరిమితి స్కాలర్‌షిప్‌ను బట్టి మారుతుంది. ❑ ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌లకు రాష్ట్రాలవారీ స్లాట్ ఉంటుంది. దాని బట్టి ఉపకారవేతనాలకు ఎంపిక ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రీ-మెట్రిక్- 910, పోస్ట్-మెట్రిక్- 773, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్- 14 సీట్లు ఉన్నాయి.

తెలంగాణలో ప్రీ-మెట్రిక్- 781, పోస్ట్-మెట్రిక్- 664, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్- 12 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దివ్యాంగ విద్యార్థినులకు వీటిలో 50 శాతం స్కాలర్‌షిప్‌లను కేటాయించారు. నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లో 30 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఒకవేళ విద్యార్థినులకు ఇచ్చే రిజర్వేషన్‌కు తగ్గ దరఖాస్తులు రాకపోతే వాటిని అర్హత ఉన్న పురుష విద్యార్థులకు కల్పిస్తారు.

టాప్ క్లాస్ ఎడ్యుకేషన్

కళాశాల ట్యూషన్ ఫీజు రూ. 2 లక్షల వరకు ఉంటే రీఎంబర్స్‌మెంట్ ఉంటుంది. నిర్వహణ ఖర్చు నిమిత్తం నెలకు డేస్కాలర్స్‌కు రూ. 1500, హాస్టలర్స్‌కు రూ. 3000 చొప్పున అందిస్తారు. స్పెషల్ అలవెన్స్ నెలకు రూ. 2000, బుక్స్, స్టేషనరీ నిమిత్తం ఏడాదికి రూ. 5000, రీఎంబర్స్‌మెంట్ ద్వారా కంప్యూటర్ కొనుక్కోవడానికి రూ. 30 వేలను మొత్తం కోర్సులో ఒకేసారి గ్రాంటు రూపంలో ఇస్తారు. దివ్యాంగులకు సహాయపరికరాలు కొనుగోలుకు రీఎంబర్స్‌మెంట్ రూపంలో రూ. 30వేలను మొత్తం కోర్సులో ఒకేసారి గ్రాంటు రూపంలో ఇస్తారు. విద్యార్థి అకడమిక్ ప్రతిభ, వయసు ఆధారంగా ఎంపిక ఉంటుంది. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 6 లక్షలకు మించకూడదు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

ఎవరు అర్హులు: డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజెబిలిటీస్ గుర్తింపు పొందిన 240 కళాశాలల్లో డిగ్రీ/ డిప్లొమా, డిగ్రీ/పీజీ చదువుతున్న విద్యార్థులు **స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 300 **దరఖాస్తుకు చివరి తేదీ:** అక్టోబరు 31

దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 15

పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్

మొత్తం విద్యార్థులను నాలుగు గ్రూపులుగా చేశారు.

❖ గ్రూప్-1లో మెడిసిన్, ఇంజినీరింగ్/ టెక్నాలజీ, ప్లానింగ్/ ఆర్కిటెక్చర్, ఫ్యాషన్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, బిజినెస్/ ఫైనాన్స్ ఆడ్మినిస్ట్రేషన్ తదితరాల్లో డిగ్రీ, పీజీ విద్యార్థులకు డేస్కాలర్స్ అయితే రూ. 750, హాస్టలర్స్‌కు రూ. 1600 చొప్పున నెలకు అందిస్తారు. * గ్రూప్-2లో డిగ్రీ/ డిప్లొమా, ఫార్మసీ, ఎల్ఎల్‌బీ, ఇతర పారామెడికల్ కోర్సులు తదితరాల్లో చదువుతున్న డేస్కాలర్స్‌కు నెలకు రూ. 700, హాస్టలర్స్‌కు రూ. 1100 ఇస్తారు.

❖ గ్రూప్-3లో బీఏ/ బీఎస్సీ/ బీకాం విద్యార్థులకు డేస్కాలర్స్‌కు నెలకు రూ. 650, హాస్టలర్స్‌కు రూ. 950 చొప్పున అందిస్తారు.

❖ గ్రూప్-4లో ఐటీఐ కోర్సులు/ పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు డేస్కాలర్స్‌కు నెలకు రూ. 550, హాస్టలర్స్‌కు రూ. 900 చొప్పున అందిస్తారు.

వీటితోపాటు బుక్ అలవెన్స్ కింద సంవత్సరానికి రూ. 1500, డిజెబిలిటీ అలవెన్స్, నిర్వహణ ఖర్చుల కోసం ఏడాదికి రూ. 2000 నుంచి రూ. 4000 వరకు అందిస్తారు. విద్యార్థి అకడమిక్ ప్రతిభ, వయసు ఆధారంగా ఎంపిక ఉంటుంది. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2.50 లక్షలకు మించకూడదు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

ఎవరు అర్హులు: ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, పీజీ విద్యార్థులు **స్కాలర్‌షిప్‌ల సంఖ్య:** 17000

దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 31

వెబ్‌సైట్: scholarships.gov.in

ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్

డే స్కాలర్స్‌కు రూ.500, హాస్టల్‌లో ఉండేవారికి రూ.800 చొప్పున నెలకు ఇస్తారు. వీటితోపాటు బుక్ గ్రాంట్ కింది ఏడాదికి రూ.1000, డిజెబిలిటీ అలవెన్స్, నిర్వహణ ఖర్చుల కోసం రూ. 2000 నుంచి 4000 వరకు ప్రోత్సాహకం అందిస్తారు. విద్యార్థి అకడమిక్ ప్రతిభ, వయసు ఆధారంగా ఎంపిక ఉంటుంది. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2.50 లక్షలకు మించకూడదు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

ఎవరు అర్హులు: తొమ్మిది, పది తరగతుల విద్యార్థులు

స్కాలర్‌షిప్‌ల సంఖ్య: 20000

(యూనివర్సిటీల్లో ఎంఫిల్/ పీహెచ్‌డీ చేస్తున్న అభ్యర్థులకు ఇచ్చే **నేషనల్ ఫెలోషిప్:** విదేశీ యూనివర్సిటీల్లో మాస్టర్స్/ పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థులకు అందించే **నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్:** పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న వారికి ఇచ్చే **ఉచిత శిక్షణ-ఉపకారవేతనం** వివరాలను www.eenadupratibha.net లో చూడవచ్చు.)

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

SBI

ఎస్‌బీఐలో ఎస్‌సీఓ పోస్టులు

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ➤ స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ పోస్టులు

మొత్తం ఖాళీలు: 76 **పోస్టులు-ఖాళీలు:** డిప్యూటీ జనరల్ మేనేజర్ (క్వాలిటీ ప్లానింగ్)-01, ఏసీఎంఈ క్రెడిట్ అనలిస్ట్ (సెక్టార్ స్పెషలిస్ట్)-25, క్రెడిట్ అనలిస్ట్-50.

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీఈ/ బీటెక్, ఎంబీఏ, సీఏ/ సీఏఐఐబీ, పీజీడీఎం ఉత్తీర్ణత, అనుభవం.

వయసు: 23-35 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** ఆగస్టు 12. **వెబ్‌సైట్:** https://bank.sbi/

యూఓహెచ్‌లో ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (యూఓహెచ్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

➤ ఫ్యాకల్టీ పోస్టులు

మొత్తం ఖాళీలు: 121 **పోస్టులు-ఖాళీలు:** ప్రొఫెసర్-36, అసోసియేట్ ప్రొఫెసర్-55, అసిస్టెంట్ ప్రొఫెసర్-30.

విభాగాలు: సైన్సెస్, హ్యుమానిటీస్, ఎకనమిక్స్, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్. **సబ్జెక్టులు:** మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, తెలుగు, హిందీ, ఉర్దూ, ఎకనమిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, డ్యాన్స్, మ్యూజిక్, తదితరాలు. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ (నెట్/ స్లెట్/ సెట్), పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం. **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్. **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** జులై 25 నుంచి ఆగస్టు 26 వరకు. **దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరితేదీ:** ఆగస్టు 31.

వెబ్‌సైట్: https://www.uohyd.ac.in/

జిప్‌మర్‌లో టీచింగ్ పోస్టులు

భారత ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన పుదుచ్చేరిలోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (జిప్‌మర్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ➤ టీచింగ్ పోస్టులు (ప్రొఫెసర్-19, అసిస్టెంట్ ప్రొఫెసర్-24) **మొత్తం ఖాళీలు:** 43 **విభాగాలు:** అనాటమీ, అనస్థీషియాలజీ, కార్డియాలజీ, ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్, మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ టెలీ మెడిసిన్, తదితరాలు. **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ, టీచింగ్ అనుభవం. **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్. **చివరితేదీ:** ఆగస్టు 30. http://www.jipmer.edu.in/

వాక్-ఇన్స్

NCSCM

ఎన్‌సీఎస్‌ఎస్‌ఎంలో ప్రాజెక్ట్ స్టాఫ్

చెన్నైలోని నేషనల్ సెంటర్ ఫర్ సస్టెనబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్ (ఎన్‌సీఎస్‌ఎస్‌ఎం) ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది. ➤ ప్రాజెక్ట్ స్టాఫ్ **మొత్తం ఖాళీలు:** 30 **పోస్టులు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్స్, ప్రాజెక్ట్ అసోసియేట్, రిసెర్చ్, ఫైనాన్స్ అసిస్టెంట్, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, టెక్నికల్ ఇంజినీర్, టెక్నికల్ అసిస్టెంట్.

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీటెక్, పోస్టు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, అనుభవం. **వాక్‌ఇన్‌తేదీ:** ఆగస్టు 6

వేదిక: నేషనల్ సెంటర్ ఫర్ సస్టెనబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్, అన్నా యూనివర్సిటీ క్యాంపస్, చెన్నై-600025.

వెబ్‌సైట్: http://www.ncscm.res.in/

అప్రెంటిస్‌షిప్

ONGC

ఓఎన్‌జీసీలో అప్రెంటిస్ ఖాళీలు

ముంబయిలోని ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసీ) కింది ట్రేడ్‌లలో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ➤ అప్రెంటిస్ **మొత్తం ఖాళీలు:** 214 **ట్రేడ్‌లు:** అకౌంటెంట్, అసిస్టెంట్ హెడ్‌ఆర్, సెక్రటేరియల్ అసిస్టెంట్, తదితరాలు. **అర్హత:** ఇంటర్మీడియట్, సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ, బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. **వయసు:** 18-24 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** జులై 23 నుంచి ఆగస్టు 5 వరకు. **వెబ్‌సైట్:** https://www.ongcindia.com/

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం ఇటీవల మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాల వివరాలు.

లైబ్రరీ

కెమిస్ట్రీ ఫర్ జేఈఈ మెయిన్

(అధ్యాయాల వారీగా డెయిలీ ప్రాక్టీస్ ప్రాబ్లమ్స్, జేఈఈ మెయిన్ -2019 జనవరి, ఏప్రిల్ ఆల్ షెఫ్ట్ ప్రశ్నలకు వివరణాత్మక సమాధానాల బుక్‌లెట్‌లు ఉచితం) ధర: రూ. 985

వైద్యవిద్య ప్రైవేటుకు ధారదత్తం!

- 50 శాతం సీట్ల రుసుములు నిర్ణయాధికారం వారికే
- వైద్యకళాశాల స్థాపనలో నిబంధనలకు నీళ్లు
- జాతీయ వైద్య కమిషన్ బిల్లుపై వెల్లువెత్తుతున్న నిరసనలు
- నేటి నుంచి దేశవ్యాప్తంగా ఐఎంఏ, జూడాల ఆధ్వర్యంలో ఆందోళనలు

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా మంగళవారం నిమ్స్‌లో నిరసన తెలుపుతున్న జూడాలు

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో కొత్తగా ప్రవేశపెట్టిన 'జాతీయ వైద్య కమిషన్(ఎన్‌ఎంసీ)' బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వైద్యులు, వైద్యవిద్యార్థులు ఆందోళన చేపట్టారు. కొత్త బిల్లులో వైద్యవిద్యను ప్రైవేటు వైద్యకళాశాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకూ ప్రైవేటు వైద్యకళాశాలల్లోని అన్ని సీట్ల రుసుములపై నిర్ణయంపైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారమే కొనసాగుతుండగా.. కొత్త బిల్లులో 50 శాతం సీట్ల రుసుములు నిర్ణయాధికారం ప్రభుత్వానికి, మిగిలిన 50 శాతం ప్రైవేటు వైద్యకళాశాలకు ఇచ్చింది. వీటన్నింటి దృష్ట్యా ఎన్‌ఎంసీ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 24 నుంచి 28 వరకూ నిరసనలు, అందోళనలు, నిరాహారదీక్షలు చేపట్టనున్నట్లు ఐఎంఏ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.నరేంద్రరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో జూడాలు ప్రభుత్వ వైద్యకళాశాలల్లో అందోళన నిర్వహిస్తున్నారు.

ఐఎంఏ, జూడాల ప్రధాన అభ్యంతరాలు

- ప్రస్తుతమున్న భారతీయ వైద్యమండలి(ఎంసీఐ)లో మూడింట రెండొంతుల మంది రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వైద్యులే సభ్యులుగా ఉండగా.. కొత్తగా రానున్న ఎన్‌ఎంసీలో 80 శాతం మంది వేరేగా ప్రభుత్వ వైద్య పరిశోధన సంస్థలకు చెందిన.. కేంద్రం ఎంపిక చేసిన ప్రతినిధులుంటారు. వైద్యులకు ప్రాతినిధ్యం తగ్గిపోతుంది.
- జాతీయ వైద్యకమిషన్‌లో ప్రతిపాదిత సభ్యులే ఉండటంతో రాజకీయ జోక్యం పెరిగి ప్రైవేటు వైద్య కళాశాలకు అనుకూలంగా మారుతుంది.
- ఎన్‌ఎంసీ సలహామండలిలో ఆయుష్, వైద్యేతర సభ్యులు ఉంటారు. ఆయుష్, నర్సింగ్ సిబ్బంది వైద్యవృత్తిలోకి ప్రవేశించేందుకు ప్రత్యామ్నాయ పార్శ్వ ద్వారాలను రూపొందించడం దీని వెనుక ఆలోచన అని ఐఎంఏ ఆరోపిస్తోంది.
- కొత్త బిల్లులో వైద్య కళాశాలను స్థాపించిన మూడేళ్ల తర్వాత నిబంధనలపై తనిఖీలు చేస్తారు. దీనివల్ల వైద్యవిద్యలో నాణ్యత ప్రమాణాలు దెబ్బతినితాయన నేది అందోళన. ఇక నుంచి ఎన్‌ఎంసీలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి.

నెక్స్ట్ పై గందరగోళం

ఎంబీబీఎస్ తుది సంవత్సరం విద్యార్థులు నేషనల్ ఎగ్జిట్ ఎగ్జామ్(నెక్స్ట్)లో ఉత్తీర్ణులవ్వడం ద్వారా.. పీజీ సీట్ రాయాల్సిన అవసరంలేదని కేంద్రం ఎన్‌ఎంసీ బిల్లులో పేర్కొంది. దీనిపై పలు సందేహాలున్నాయి.

- సాధారణంగా ఎంబీబీఎస్ తుది సంవత్సరం పరీక్షల్లో కొన్ని పాఠ్యాంశాలనే చదువుకుంటారు. ఇప్పుడు 'నెక్స్ట్' పరీక్షలో ఏ పాఠ్యాంశాలుంటాయి? పీజీలో సీటు కోసం.. తుది పరీక్షను పరిగణనలోకి తీసుకుంటారు కాబట్టి.. ఎక్కడ ఎంబీబీఎస్ కోర్సు నుంచి ప్రశ్నలిస్తే.. విద్యార్థి తుది సంవత్సరం పరీక్షల్లో నాలుగేళ్ల పాఠ్యాంశాలూ చదవాలి. ఇది కఠినతరమే.
- వైద్యవిద్యను రాష్ట్రంలో ఆరోగ్య విశ్వవిద్యాలయాలు పర్యవేక్షిస్తుంటాయి. భారతీయ వైద్యమండలి నిబంధనలనుసరించి ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షల నిర్వహణ చేపడుతుంటాయి. తాజాగా తెచ్చిన మార్పుల ప్రకారం నాలుగేళ్ల పరీక్షలను ఆరోగ్య విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. ఈ ప్రశ్నపత్రాలన్నీ వ్యాసరూప సమాధానాలతో కూడినవే. తుది పరీక్షను ఎన్‌ఎంసీ నిర్వహిస్తుంది. ఇప్పుడు బహుళైచ్ఛిక ప్రశ్నలకు సున్నత్వమవ్వడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
- ఎంబీబీఎస్ తుది సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు 'నెక్స్ట్' రాస్తే.. ఆదే ఏడాది పీజీ వైద్యవిద్యలో ప్రవేశాలు కల్పిస్తారా? ఎంబీబీఎస్ తర్వాత చేయాల్సిన అంతరగత శిక్షణ(ఇంటర్న్‌షిప్) ఆటకెక్కిపోయినట్లేనా?
- అంతర్గత శిక్షణ తర్వాతే పీజీ వైద్యవిద్యలో ప్రవేశాలు కల్పిస్తే.. ఈ ఏడాది 'నెక్స్ట్'లో అర్హత సాధించిన అభ్యర్థికి వచ్చే ఏడాది పీజీలో సీటు పొందే అవకాశం ఉంటుంది. ఇది ఆచరణలో ఎలా సాధ్యం?
- ఎంబీబీఎస్ తుది సంవత్సరం విద్యార్థులు 'నెక్స్ట్' రాస్తారు. అందులో కొందరు అర్హత సాధిస్తారు. మిగిలినవారు, మరుసటి ఏడాది పీజీ సీటు కోసం యత్నించేవారు 'నెక్స్ట్' రాయడానికి అర్హులా? కాదా?
- విదేశాల్లో వైద్యవిద్యను పూర్తిచేసుకున్న వారి కోసం మనదేశంలో ప్రత్యేక అర్హత పరీక్షను నిర్వహిస్తుండగా.. ఇకనుంచి వారు 'నెక్స్ట్' రాస్తే సరిపోతుంది. దీనిపై జూడాలు అభ్యంతరం చెబుతున్నారు.

ఎన్‌ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తున్నాం

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల వెల్లడి

నుంకుఐజర్, నూన్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ) బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఐడియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా. ప్రతాప్‌రెడ్డి, డా.సంజీవ్‌సింగ్ యాదవ్ పేర్కొన్నారు. వైద్య విద్య, ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఐఎంఏ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైద్యరంగానికి సంబంధంలేని వ్యక్తులు ఎన్‌ఎంసీ ఛైర్మన్, సభ్యులుగా ఉన్నారని, ఇది వైద్యరంగాన్ని కుంటువడేలా చేస్తుందన్నారు. ఈనెల 26న వైద్య విద్యార్థులు చేపట్టే నిరసన కార్యక్రమానికి, దిల్లీ నిర్మాణ్‌భవన్ వద్ద చేపట్టనున్న ఆందోళనకు ఐఎంఏ మద్దతు ప్రకటిస్తుందన్నారు. సివిల్ సొసైటెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఎంసెట్ తుది విడత కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: ఎంసెట్ చివరి విడత కౌన్సెలింగ్‌కు అందుబాటులో ఉండే సీట్లు పెరిగాయి. మొదటి విడత హర్తసుని తర్వాత 26,500 వరకు ఉండొచ్చని అంచనాకు వచ్చిన కొత్త కోర్సులతో పాటు సీట్లు వచ్చిన విద్యార్థులు ఎంసెట్ సీట్లు 28,187కి పెరిగింది. చివరి విడత కౌన్సెలింగ్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. అత్యధిక డిమాండ్ ఉన్న సీఎస్‌ఈ 4,952, ఐటీలో 765 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

ప్రధాన బ్రాంచీలు	అందుబాటులో ఉన్న సీట్లు
సీఎస్‌ఈ	4,952
ఐటీ	765
ఈసీఈ	6,232
ఈఈఈ	4,880
మెకానికల్	5,871

అందుబాటులోని సీట్ల పరిస్థితి

- మొదటి విడతలో ఎవరికీ కేటాయించని సీట్లు: 16,432
- సీట్లు దక్కినా చేరని/ సీట్లు పొందినా రద్దు చేసుకున్నవారు: 11,755
- చివరి విడత కౌన్సెలింగ్‌కు అందుబాటులో ఉండే సీట్లు: 28,187
- మొదటి విడతలో చేరినవారు: 37,257

93.04% మందికి డిస్టింక్షన్

బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల రికార్డు

ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో.. బీసీ గురుకులాల సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏకైక మహిళా డిగ్రీ కళాశాల వరుసగా రెండో ఏడాది రికార్డుస్థాయి ఫలితాలు నమోదు చేసింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో మొత్తం 115 మంది విద్యార్థినులకు గానూ 107 మంది 'ఓ' గ్రేడ్ (ఆపర్ స్టాండింగ్) సాధించారు. మరో నలుగురు విద్యార్థినులు 'ఏ' గ్రేడ్ పొందారు. నలుగురు విద్యార్థినులు ఫెయిలయ్యారు. కళాశాల ప్రారంభమైన తరువాత.. గత ఏడాది తొలి బ్యాచ్ డిగ్రీ ఫలితాల్లో విద్యార్థినులందరూ డిస్టింక్షన్, మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులైన విషయం తెలిసిందే.

అమిత్ షాకు మంగళవారం దిల్లీలో వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎంపీ వివేక్. చిత్రంలో భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్

అమిత్‌షాతో వివేక్ భేటీ

ఈనాడు, దిల్లీ: భాజపా జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హోంమంత్రితో మాజీ ఎంపీ వివేక్ మంగళవారం దిల్లీలో భేటీ అయ్యారు. తెలంగాణలో సభ్యత్వం, అసెంబ్లీ భవనాలు మున్ముందుకాని ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పునర్నిర్మిస్తున్న తీరు యాదిలోనే ఉందని ఈ సందర్భంగా అయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాదరణ దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాధనం ఆదా చేయాల్సిన అవసరంఉందని వివేక్ అన్నారు. సమయం ఇస్తే దీనిపై ఆలీలపత్రం వచ్చి వివరిస్తామని అమిత్‌షా తెలిపారు.

కాంగ్రెస్‌తో ఎక్కువ లబ్ధి పొందింది వెంకటస్వామి కుటుంబమే: వీహెచ్

హైదరాబాద్, నూన్‌టుడే: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో ఎక్కువగా లాభపడ్డది వెంకటస్వామి కుటుంబమేనని ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు బయటికి వెళ్లిన మాజీ ఎంపీ వివేక్ ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు పార్టీ నేతలు ఎలా హాజరవుతారని ప్రశ్నించారు.

ప్రపంచ పర్యావరణ, నీటి సదస్సుకు కేటీఆర్‌కు ఆహ్వానం

వచ్చే ఏడాది మే 17 నుంచి 21 వరకు అమెరికాలో నిర్వహణ

ఈనాడు, హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక ప్రపంచ పర్యావరణ, నీటి వనరుల సదస్సు (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్, వాటర్ రిసోర్సెస్ కాంగ్రెస్)లో పాల్గొనాలంటూ తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆహ్వానం లభించింది. అమెరికా సివిల్ ఇంజినీర్ల సంస్థ (అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్) ఆధ్వర్యంలో ఈ సదస్సు ఏటా నిర్వహిస్తుంది. వచ్చే ఏడాది మే 17 నుంచి 21 వరకు అమెరికాలోని నెవడాలో ఈ సదస్సు జరగనుంది. సదస్సుకు వివిధ దేశాల నుంచి సుమారు వెయ్యి మంది జల, పర్యావరణ నిపుణులు హాజరవుతారు.. అయా దేశాల్లోని సాగునీటి వ్యవస్థలు, ఆకస్మికీయ విధానాల అమలు గురించి చర్చిస్తారని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణలో పర్యావరణ సమతుల్యత, నీటి వనరుల అభివృద్ధి, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా, ఇతర చర్యలను వివరించాలని కేటీఆర్‌ను కోరారు. ప్రతిష్ఠాత్మక సదస్సుకు తనను ఆహ్వానించడంపట్ల కేటీఆర్ ఆనందం వ్యక్తంచేశారు.

'హరితహారం' ఆధారంగా పంచాయతీలకు నిధులు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఈనాడు, హైదరాబాద్: 'హరితహారం'తో ఉట్టిపడే పంచాయతీలకు సీసీ రోడ్లు, పంచాయతీ భవనాల మంజూరులో ప్రాధాన్యం ఇస్తామని.. నిధులూ ఎప్పుడూ ఇస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడించారు. మొక్కల పెంపకం ఆధారంగానే ఇక పంచాయతీలకు ప్రత్యేక గ్రాంటు ఉంటుందన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యక్రమాలను అయా శాఖల అధికారులతో మంగళవారం సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ప్రతి పంచాయతీలో తప్పనిసరిగా నర్సరీ ఏర్పాటు కావాలని.. నాటిన మొక్కల సంరక్షణకు సర్పంచులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత అర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ ఎదురైన హామీ పథకం కింద రూ.1,406 కోట్ల విలువైన పనులను చేపట్టారని.. గతేడాది కంటే ఎక్కువగా నిధులు అందేలా మరింత ఉద్ధృతంగా పనులు చేపట్టాలని అధికారులకు మంత్రి సూచించారు.

సిద్దిపేట జిల్లాకు రూ.100 కోట్ల ప్రత్యేక నిధి

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

సిద్దిపేట, నూన్‌టుడే: సిద్దిపేట జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల ప్రత్యేకనిధిని మంజూరు చేసింది. మంగళవారం పరిపాలన అనుమతులు జారీ అయ్యాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం తన పుటిగడ్డ సిద్దిపేట గ్రామీణ మండలం చింతమడకలో పర్యటించారు. ఈ సందర్భంగా చింతమడక, గతంలో ఈ గ్రామ పంచాయతీలో అంతర్భాగంగా ఉండి తర్వాత పంచాయతీలుగా మారిన సీతారాంపల్లి, మాచాహూర్‌ల శుద్ధిగతిపై మాట్లాడారు. సిద్దిపేట పట్టణం, ఈ నియోజవర్గంలోని 81 గ్రామపంచాయతీలు, తాను చదువుకున్న తొగుట, ఫుల్లూరుతో పాటు, దుబ్బాక పట్టణం అభివృద్ధిపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే తొలి విడతగా రూ.100 కోట్లు మంజూరు చేశారని, నిర్దేశిత పనులకు తగ్గరలోనే ప్రతిపాదనలు పంపిస్తామని జిల్లా కలెక్టర్ వెంకటరామరెడ్డి చెప్పారు. కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబ్‌నగర్ వైద్యకళాశాలకు మరిన్ని పీజీ సీట్లు

ఈనాడు, హైదరాబాద్: మహబూబ్‌నగర్ వైద్యకళాశాలలో 2020-21 వైద్యవిద్య సంవత్సరానికి మరో 4 కోర్సుల్లో పీజీ సీట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే కార్డియాలజీ కింద ఈ కళాశాలకు పార్మకాలజీ విభాగంలో మూడు పీజీ సీట్లకు భారతీయ వైద్యమండలి(ఎంసీఐ) అనుమతులు మంజూరు చేయగా, తాజాగా అనాటమీలో 3, ఫిజియాలజీలో 3, బయోకెమిస్ట్రీలో 3, ఫోరెన్సిక్ మెడిసిన్‌లో 2 చొప్పున పీజీ సీట్లను మంజూరు చేస్తూ అదేలా జారీ చేసింది. ప్రభుత్వ వైద్యంలో కళాశాల స్థాపించిన మూడేళ్లలోనే ఐదు పీజీ కోర్సుల్లో సీట్లను సాధించడం గొప్ప విషయమని కళాశాల సంచాలకులు డాక్టర్ షకీల్ శ్రీనివాస్ తెలిపారు.

గ్రామీణ వైద్యాన్ని బలోపేతం చేయండి

- వైద్య మంత్రి ఈటల ఆదేశాలు
- జాతీయ ఆరోగ్య మిషన్ పథకాలపై సమీక్ష

ఈనాడు, హైదరాబాద్: గ్రామీణ వైద్యాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆదేశించారు. జాతీయ ఆరోగ్యమిషన్ పథకాల అమలుపై మంగళవారం ఆరోగ్యభవన్‌లో కార్యాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ యోగితా రాణా, ఆరోగ్య మిషన్ పథకాల ముఖ్యాధికారి డాక్టర్ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచనలు చేశారు. వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల్లో ఆశించిన స్థాయిలో వైద్యసేవలు అందడం లేదని మంత్రి ఆసుపత్రిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. వైద్య శాఖ సిబ్బంది పట్ల ఆనుచితంగా ప్రవర్తించవద్దని, చిన్న చిన్న కారణాలతో వారిని ఉద్యోగాల నుంచి తొలగించవద్దని ఉన్నతాధికారులకు మంత్రి హితవు చెప్పినట్లు సమాచారం. పడేవేడే సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. వ్యక్తి చేయొద్దని, నెలకోసారి సమీక్షిస్తే సరిపోతుందని ఉన్నతాధికారులకు మంత్రి ప్రత్యేకంగా సూచించినట్లు తెలిసింది.

మంత్రి సూచనలివీ..

- ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం మెరుగుదలపై దృష్టిపెట్టాలి. బోదనాసుపత్రులు, జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో వైద్యులే పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారులుగా వ్యవహరిస్తుండడంతో పలితాలు అంతగా ఉండడం లేదు. ప్రత్యేకంగా పాలనాధికారులను నియమించి, పారిశుద్ధ్య పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలి.
- గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయడానికి ముందుకొచ్చే వైద్యులకు వేతనాలు పెంచడంతోపాటు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.
- ఆరోగ్య ఉపకేంద్రం స్థాయి నుంచి బోదనాసుపత్రుల వరకూ ఆన్ని స్థాయిల సమాచారాన్ని ఒకే గూటికి చేర్చే విధంగా సమీకృత ఐటీ విధానాన్ని వైద్య శాఖలో అమలు చేయాలి.
- ఆశాలు, ఏఎన్‌ఎంలకు అవసరమైన శిక్షణ ఇవ్వాలి. వారిలో ఆర్హులైన వారికి నర్సులుగా అవకాశాలివ్వాలి.

కీసర అభయారణ్యం దత్తత

- 2,042 ఎకరాల అటవీ ప్రాంత అభివృద్ధికి ఎంపీ సంతోష్‌కుమార్ నిర్ణయం
- కేటీఆర్ పుట్టిన రోజు సేవా కార్యక్రమాల పిలుపునకు స్పందన

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ శివారులోని 2,042 ఎకరాల కీసరగుట్ట అభయారణ్యాన్ని తెరాస రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. బుధవారం తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలకు అయన ఇచ్చిన పిలుపు మేరకు ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టినట్లు మంగళవారం ట్విటర్‌లో వెల్లడించారు. తనకు వచ్చే ఎంపీ నిధులతో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని, పర్యావరణ పర్యాటక పార్కుగా తీర్చిదిద్దుతానని, హైదరాబాద్ వాసులకు బహుమతిగా ఇస్తానని సంతోష్ వెల్లడించారు. తర్వలోనే అటవీ ప్రాంతంలో పర్యటించి, అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.

"కేటీఆర్ మా అందరికీ ఆదర్శం. ఆయన పుట్టిన రోజు సందర్భంగా 'చిరునవ్వుతో ఓ బహుమతి' అంటూ చేపట్టిన మినాత్ర కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నా. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అభివృద్ధి చేస్తున్న నగర అటవీ పార్కులు అద్భుతంగా ఉన్నాయి. పట్టణప్రాంత వాసులు వారాంతాల్లో కుటుంబంతో సేదదీరడానికి, ఆరోగ్యకర జీవన విధానం అలవర్చుకునేందుకు.. పర్యావరణం, అడవులు, జీవ వైవిధ్యం గురించి తెలుసుకునేందుకు ఇవి ఉపయోగపడుతున్నాయి. కీసర అటవీ ప్రాంతాన్ని ఆ తరహాలో అభివృద్ధి చేస్తా. కీసరగుట్ట, యాదాద్రి ఆలయాలకు వచ్చే భక్తులు, పర్యాటకులను ఆకట్టుకునేలా మారుస్తా" అని సంతోష్ తెలిపారు. అటవీ అభివృద్ధికి ఇతరులూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంపీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ తామూ భాగస్వాములం అవుతామని పలువురు ట్వీట్ చేశారు.

రూబిక్స్‌క్యూబ్‌లతో కేటీఆర్ చిత్రపటం

తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు కూకట్‌పల్లికి చెందిన ఆ పార్టీ నేత జగన్మోహన్‌రావు మినాత్ర రీతిలో ప్రయత్నం చేశారు. తన కార్యాలయంలో 2100 రూబిక్స్‌క్యూబ్‌లతో కేటీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేయించారు. ఇంత భారీ స్థాయిలో రూపొందించడం దేశంలో ఇదే మొదటిసారని.. తన మేనల్లుడు కౌశిక్, ఆతని స్నేహితుడు శరత్‌గుప్తాలు ఈ చిత్రపటాన్ని తయారుచేశారని తెలిపారు.

నీకోసం చస్తున్నా.. నీతోడై వస్తున్నా!

- రైలు కిందపడి ప్రియుడి ఆత్మహత్య

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), నూన్‌టుడే: ప్రేమించే మనసు తల్లడిల్లింది. ప్రేమికురాలు దూరం కావడంతో తట్టుకోలేకపోయింది. ప్రేమించిన యువతి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కలతచెందిన యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న విషాదమిది. మహబూబ్‌నగర్ మండలం తిమ్మసానిపల్లి గ్రామానికి చెందిన నాగరాజు (22) అదే గ్రామానికి చెందిన ఓ యువతి కొన్ని నెలలుగా ప్రేమించుకుంటున్నారు. రెండు కుటుంబాలవారికి విషయం తెలిసి వారి వివాహానికి కూడా అంగీకరించారు. హైదరాబాద్‌లో బ్యూటీషియన్‌గా పని చేస్తున్న ఆమె ఈ నెల 21న అక్కడ బస్సు డీకొన్న ప్రమాదంలో మృతి చెందింది. అప్పటి నుంచి నాగరాజు అన్యమనస్కంగా ఉంటున్నాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు, స్నేహితులు ఆతని వెంట ఉంటున్నారు. సోమవారం సాయంత్రం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఆతను రాత్రి వరకు ఇంటికి రాలేదు. రాత్రి రైలు పట్టాలపై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. రైల్వే పోలీసులు మృతదేహాన్ని జనరల్ ఆస్పత్రికి తరలించినట్లు తెలియడంతో ఉదయం వెళ్లి చూశారు. ఆ మృతదేహం నాగరాజుదేనని గుర్తించి కన్నీరుమున్నీరయ్యారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మహబూబ్‌నగర్ రైల్వే ఠాణా ఎస్‌ఐ రామువేం దర్‌గౌడ్ తెలిపారు.

నాగరాజు

భూ వివాదం.. సినీఫక్కీలో హత్యాయత్నం!

- మహిళను కారుతో ఢీకొట్టి గాయపరిచిన ఇద్దరు అరెస్టు

ముధోల్, నూన్‌టుడే: భూ వివాద విషయంలో మహిళను కారుతో ఢీకొట్టి సినీఫక్కీలో హత్యాయత్నం చేసిన ఘటన నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని చిందాల గ్రామంలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎస్ఎం రాజున్ తెలిపిన వివరాల ప్రకారం.. చిందాలలో గత్తుపల్లి రాజేశ్వర్ మధ్యవర్తిగా ఉండి తన సమీప బంధువులైన నిజామాబాద్ జిల్లాకు చెందిన విష్ణువర్ధన్, నారాయణలకు భూమిని కొనుగోలు చేయించాడు. ఈ భూమిలో రోడ్డు విషయంలో వివాదం చోటుచేసుకుంది. ఈ విషయాన్ని మాట్లాడటానికి విష్ణువర్ధన్, నారాయణ మంగళవారం చిందాలలోని రాజేశ్వర్ ఇంటికి వచ్చి గొడవకు దిగారు. వివాదాన్ని పరిష్కరించే వరకు రాజేశ్వర్ కారును తీసుకెళ్లమని పట్టుబట్టారు. కారును వాళ్ల బలవంతంగా తీసుకెళ్తుండగా రాజేశ్వర్, ఆయన భార్య సునంద అడ్డుకున్నారు. ఈ క్రమంలో సునందను కారుతో బలంగా ఢీకొట్టి హత్యాయత్నం చేశారు. ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. తొలుత బైంసా ఆసుపత్రికి.. అక్కడి నుంచి నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. వ్యవహారంపై ఫిర్యాదు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. మంగళవారం సాయంత్రం విష్ణువర్ధన్, నారాయణలను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

హైదరాబాద్-దిల్లీ విమానంలో సాంకేతిక లోపం

సర్వీసు రద్దు

శంషాబాద్ (గ్రామీణ, నూన్‌టుడే: శంషాబాద్ నుంచి దిల్లీకి వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఏటీసీ అధికారులు సర్వీసును ఆర్ధంతరంగా రద్దు చేశారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ 6ఈ-2513 విమానం మంగళవారం ఉదయం 7.30కు దిల్లీ వెళ్లడానికి ప్రయాణికులను ఎక్కించుకునేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో విమానంలో తలెత్తిన సాంకేతిక లోపాన్ని పైలట్ గుర్తించి ఏటీసీ అధికారులకు సమాచారమిచ్చారు. సిబ్బందిని ఎక్కించుకునేందుకు వెళ్లిన బస్సులను విమానాన్ని దగ్గరకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఎయిర్ లైన్స్ యాజమాన్యం 2 గంటలు ఆలస్యంగా మరో విమానంలో ప్రయాణికులను దిల్లీకి పంపింది.

అటవీ హక్కుల చట్టాన్ని మార్చేందుకు కుట్ర: బీవీ రాఘవులు

ఖమ్మం మయూరిసెంటర్, నూన్‌టుడే: దేశంలో అటవీ హక్కుల చట్టాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. ఖమ్మంలో మంగళవారం నిర్వహించిన 6 జిల్లాల సీపీఎం విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములపై హక్కు పత్రాలు ఇచ్చి, వారిపై దాడులు నివారించేందుకు రూపొందించిన అటవీ హక్కుల చట్టాన్ని మార్చే గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. 2లక్షల ఎకరాలకు హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజనులు దరఖాస్తు చేసుకోగా.. ప్రభుత్వాలు 86 వేల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇచ్చాయని అన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోరెడ్డి సుదర్శన్‌రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను అణచివేస్తున్నారు

మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ విమర్శ

ఈనాడు, హైదరాబాద్: కేంద్రంలో మోదీ, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాలు మావోయిస్టు పోరాటంపై గతంలో ఎన్నడూ లేని విధంగా బహుముఖ దాడి కొనసాగిస్తున్నాయని సీపీఐ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ అన్నారు. సమాదాన్ పేరుతో 2022 నాటికి దేశంలో విప్లవోద్యమాన్ని అంతమొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని పేర్కొన్నారు. "మోదీ ప్రభుత్వం గోరక్షణ పేరుతో మూక దాడులకు పాల్పడుతోంది

ఐఓసీని వెనక్కి నెట్టిన ఆర్‌ఐఎల్

ఫార్చ్యూన్ గ్లోబల్ 500 జాబితాలో దేశీయంగా అగ్రస్థానం

దిల్లీ: ఫార్చ్యూన్ గ్లోబల్ 500 కంపెనీల్లో, దేశీయంగా అగ్రస్థానాన్ని ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) దక్కించుకుంది. గతేడాదితో పోలిస్తే ఈ జాబితాలో రిలయన్స్ 42 స్థానాలు పైకి వచ్చి, 106వ స్థానంలో నిలిచింది. ప్రభుత్వరంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ)ను 117వ స్థానం మాత్రమే లభించింది. 2010 నుంచి రూపొందిస్తున్న ఈ జాబితాలో ఇప్పటివరకు దేశీయంగా అగ్రస్థానంలో నిలిచిన ఐఓసీ ఈసారి ఆర్‌ఐఎల్ కంటే వెనుకబడిందని ఫార్చ్యూన్ తెలిపింది. ఈ జాబితాలో దేశీయ సంస్థలైన ఓఎన్‌జీసీ, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), టాటా మోటార్స్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లూ చోటు దక్కించుకున్నాయి.

★ అంతర్జాతీయ జాబితాలో ఓఎన్‌జీసీ 37 స్థానాలు పైకి లేచి, 160కి, బీపీసీఎల్ 39 స్థానాలు ఎగబాకి 275కు చేరాయి. ఎస్‌బీఐ 20 స్థానాలు దిగజారి 236కు, టాటా మోటార్స్ 33 స్థానాలు జారి 265కు, రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ 90 స్థానాలు క్షీణించి 495కు పరిమితమయ్యాయి.

అగ్రస్థానం వాల్‌మార్ట్‌దే

ఫార్చ్యూన్ 500 జాబితాలో అమెరికా దిగ్గజం వాల్‌మార్ట్ ప్రథమస్థానంలో, చైనా ప్రభుత్వరంగ చమురు-సహజవాయువు కంపెనీ సినోపెక్ గ్రూప్ రెండో స్థానంలో, దవ్ కంపెనీ రాయల్ దవ్ షెల్ మూడో స్థానంలో, చైనా నేషనల్ పెట్రోలియం నాలుగో స్థానంలో, స్టేట్‌గ్రిడ్ అయిదో స్థానంలో నిలిచాయి. సౌదీచమురు సంస్థ సౌదీ అరామ్‌కో (6), బీపీ (7), ఎక్సాన్ మొబిల్ (8), ఫోక్స్‌వ్యాగన్ (9), టయోటా మోటార్ 10వ స్థానాల్లో నిలిచాయి.

ఇదీ లెక్క

★ రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆదాయం 2018 నాటి 62.3 బిలియన్ డాలర్ల నుంచి 32.1 శాతం పెరిగి 2019లో 82.3 బిలియన్ డాలర్లకు పెరిగింది.

★ ఇదే సమయంలో ఐఓసీ ఆదాయం మాత్రం 65.9 బిలియన్ డాలర్ల నుంచి 17.7 శాతం మాత్రమే పెరిగి 77.6 బి.డా.కు చేరింది.

★ గత పదేళ్లుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆదాయం 7.2 శాతం వార్షిక వృద్ధిని సాధించింది. 2010లో ఆర్‌ఐఎల్ ఆదాయం 41.1 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం. ఇదే కాలంలో ఐఓసీ ఆదాయం 3.64 శాతం వార్షిక వృద్ధిని సాధించింది. 2010లో ఐఓసీ ఆదాయం 54.3 బి.డాలర్లు.

సెన్సెక్స్	48	నిఫ్టీ	15
37983		11331	
డోజోన్స్	160	నాస్‌డాక్	31
27332		8235	

(అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 గంటలకు).

రూపాయి		ముడిచమురు	
68.94	2 పైసలు	63.64	
(ఒక అమెరికా డాలరుకు)		(బ్రెంట్ ధర డాలర్లలో)	

ఘనం (+)			గ్రహణం (-)		
నిఫ్టీ	236	మార్కు%	నిఫ్టీ	236	మార్కు%
POWER GRID	210.45	3.11	SBI	342.20	-2.47
HERO MOTO	2469.30	2.73	INDIABULLS HSG	640.55	-2.34
KOTAK BANK	1494.00	2.73	HDFC	2138.50	-2.21
ITC LTD	270.65	2.36	ADANI PORT	399.75	-1.83
ASIAN PAINTS	1429.35	1.79	BAJAJ AUTO	2523.85	-1.52
NTPC	133.05	1.68	COAL INDIA	218.05	-1.51
BPCL	359.05	1.57	HDFC BANK	2263.50	-1.47

కోడిగుడ్లు 23న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

హైదరాబాద్	305	పరంగల్	308
చిల్లకూరు(ఒక గుడ్డు)	3.65	విశాఖపట్నం	340
బెంగళూరు	345	చెన్నై	365
24న తేదీకి...		చిత్తూరు	358
విజయవాడ/గోదరు	320	నమక్కల్	355

ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలు

(రూ.కోట్లలో)

కంపెనీ	నికర లాభం(నష్టం)		మొత్తం ఆదాయం	
	2019-20	2018-19	2019-20	2018-19
జీ ఎంటర్‌టైన్‌మెంట్	529.76	325.88	2112.03	1821.78
హెచ్‌డీఎఫ్‌సీ బ్రెడ్	425.00	380.00	6536.00	5058.00
దీపీసీ శ్రీరాము	221.07	218.34	1926.60	2077.66
జ్యోతి ల్యాబ్స్	37.38	33.49	427.42	418.22
ఐటీసీ	(342.08)	(919.44)	5006.48	5326.71
బీయర్ ఫ్రడ్‌స్పెన్స్	59.30	147.20	670.80	842.90
హెచ్‌టీ మీడియా	148.07	176.28	588.27	573.20
జీత పవర్	8.76	2.37	467.04	451.57
టొరెంట్ ఫార్మా	216.00	163.00	2022.00	1872.00
ఎన్‌వీజీ విశ్వాలజీస్	89.00	84.00	959.70	800.50
జేకే సీమర్	123.45	95.19	732.32	801.03
ఎన్‌వీడి శైప్	371.90	354.31	6690.00	4760.00
మహీంద్రా హైనాన్స్	108.50	322.30	2838.40	2302.00

ఎల్ అండ్ టీకి ఆర్డర్ల దన్ను

నికర లాభంలో 21% వృద్ధి ● రూ.38,700 కోట్ల కొత్త ఆర్డర్లు

ముంబయి: ఎల్ అండ్ టీకి ఆర్డర్లు కలిసివచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 21.22 శాతం వృద్ధి చెంది రూ.1,472.58 కోట్లకు చేరింది. ఆర్డర్లను పూర్తి చేయడంలో కంపెనీ రాణించడంతో పాటు కొత్త ఆర్డర్లు రావడం ఇందుకు దోహదపడిందని చెప్పాయి. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ లాభం రూ.1214.78 కోట్లుగా నమోదైంది.

ఆదాయంలో 10% వృద్ధి

కార్యకలాపాల ద్వారా కంపెనీకి వచ్చిన ఏకీకృత స్థూల ఆదాయం రూ.29,635.95 కోట్లకు చేరుకుంది. అంతక్రితం ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 9.74 శాతం అధికం కావడం గమనార్హం. మొత్తం ఆదాయాల్లో 31 శాతం వాటా ఉన్న అంతర్జాతీయ ఆదాయాలు రూ.9,268 కోట్లుగా నమోదయ్యాయని ఎల్ అండ్ టీ ఒక ప్రకటనలో పేర్కొంది.

'స్థిరమైన త్రైమాసికం'

కార్యకలాపాల విషయంలో ఇది మాకు చాలా స్థిరమైన త్రైమాసికమని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఆర్. శంకర్ రామన్ కంపెనీ వలితిల విదుదల సంద్భంగా మంగళవారమిక్కడి విలేకర్లతో పేర్కొన్నారు. మా విద్యుత్, ఆటోమేషన్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అనుమతి ఇచ్చింది. కాబట్టి మేం మా వలితిల్లో విద్యుత్ వ్యాపారాన్ని 'నలిపివేసిన కార్యకలాప' విభాగంలో చూపించామ'ని ఆయన వివరించారు.

షేరు వారీ ఆర్జన(ఈపీఎస్) నైతం రూ.8.67 నుంచి రూ.10.50కు పెరిగింది. ఇక ఏకీకృత లాభం 20.5 శాతం పెరిగి రూ.1129 కోట్ల నుంచి రూ.1,361 కోట్లకు చేరుకోవడం విశేషం.

ఆర్డర్లు: సమీక్షిస్తున్న త్రైమాసికంలో కంపెనీ ఆర్డర్లు 11% వృద్ధితో రూ.38,700 కోట్లకు చేరుకున్నాయి. ఇందులో అంతర్జాతీయ ఆర్డర్లు రూ.9,005 కోట్లు(23%) కావడం గమనార్హం. 'హౌరిక, విద్యుత్ విభాగాల్లో ఆర్డర్లు రావడం ఈ త్రైమాసికంలో మాకు కలిసివచ్చింది. అయితే కొన్ని వస్తుయనుకున్న ఆర్డర్లు వాయిదా పడ్డాయి. రాబోయే రోజుల్లో వాటిని అందుకుంటాం. ఎన్నికల త్రైమాసికం ఆయినప్పటికీ.. ఆర్డర్లను రాబట్టుకోగలిగామ'ని రామన్ వెల్లడించారు. 'ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు రంగ సంస్థల నుంచి వచ్చిన ఆర్డర్లు వృద్ధికి ఊతమిచ్చాయి. ప్రైవేటు రంగం నుంచి సగ భాగం ఆర్డర్లు వచ్చాయ'ని ఆయన వివరించారు. జూన్ 30 నాటికి ఏకీకృత ఆర్డర్ పుస్తకం రూ.2.94 లక్షల కోట్లు ఉన్నాయి. ఇందులో అంతర్జాతీయ ఆర్డర్ల వాటా 21 శాతంగా ఉంది.

మైండ్ ట్రీలో వాటా 60.59%

జూన్ 30 నాటికి మైండ్ ట్రీలో వాటా 28.86 శాతం వాటా ఉన్నప్పటికీ.. ఆ తర్వాత ఆ వాటాను 60.59 శాతానికి పెంచుకున్నట్లు రామన్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఈ కంపెనీని అనుబంద కంపెనీగా చూపించగలమని తెలిపారు. ఇక ఎల్ అండ్ టీ సీతఈ, ఎండీ ఎస్.ఎన్. సుబ్రమణ్యన్ మాట్లాడుతూ 'ఎగ్జిక్యూటివ్ వైర్మన్, సీతఈలు వైదొలగిన నేపథ్యంలో మేం కొత్త వారిని ఎంపిక చేశాం. త్వరలోనే ఆ వివరాలను ప్రకటిస్తామని అన్నారు. అయితే మరిన్ని వివరాలను వెల్లడించడానికి అయన నిరాకరించారు. జులైలో మైండ్ ట్రీ కొత్త సీఈవో ఎగ్జిక్యూటివ్ వైర్మన్‌గా ఎ.ఎం. నాయక్‌ను కంపెనీ నియమించిన విషయం విదితమే.

మంగళవారం బీఎస్‌ఈలో కంపెనీ షేరు ధర 0.44% లాభంతో రూ.1410 వద్ద స్థిరపడింది. మార్కెట్ ముగిసిన అనంతరం ఫలితాలు వెలువడడం గమనార్హం.

హెచ్‌యూఎల్ లాభం రూ.1,795 కోట్లు

దిల్లీ: ఎఫ్‌ఎంసీజీ దిగ్గజం హిందుస్థాన్ యునిలీవర్ (హెచ్‌యూఎల్) ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.1,795 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సంస్థ ఆర్జించిన నికర లాభం రూ.1,569 కోట్లతో పోలిస్తే ఇది 14.40 శాతం ఎక్కువ. విక్రయాల పరిమాణం పెరగడం, మార్జిన్‌లు మెరుగుపడతో లాభం కూడా పెరిగిందని సంస్థ పేర్కొంది. నికర విక్రయాలు రూ.9,616 కోట్ల నుంచి 6.04 శాతం పెరిగి, రూ.10,197 కోట్లకు చేరాయి. మొత్తం వ్యయాలు రూ.7,604 కోట్ల నుంచి 3.84 శాతం పెరిగి, రూ.7,896 కోట్లకు చేరాయి. 'దేశీయ వినియోగదారుల వృద్ధి 7 శాతం, పరిమాణ వృద్ధి 5 శాతం చొప్పున నమోదైంది. మార్కెట్‌లో వృద్ధి మితంగా ఉన్నప్పటికీ, హెచ్‌యూఎల్ మెరుగైన పని తీరును కనబరిచింది. భవిష్యత్తులో ప్రధాన వ్యాపారంపై దృష్టి కొనసాగించడమే కాకుండా కొత్త బ్రాండ్లను పరిచయం చేసి వినియోగదారులకు మరింత చేరువ అవుతామ'ని హెచ్‌యూఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ మెహతా వెల్లడించారు. వివిధ విభాగాల నుంచి హెచ్‌యూఎల్ ఆదాయం ఇలా ఉంది.

గృహ సంరక్షణ విభాగం - రూ.3,464 కోట్లు

సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ విభాగం - రూ.4,626 కోట్లు

ఆహార పదార్థాలు, ఉపాహారాల విభాగం - రూ.1,950 కోట్లు

ఇతర విభాగాలు - రూ.324 కోట్లు

నష్టాలు కొనసాగుతున్నాయ్!

సమీక్ష

- చివరి గంటలో సూచీలు డీలా
- వెల్లువెత్తిన విదేశీ మదుపర్ల విక్రయాలు

సూచీలు వరుసగా నాలుగో రోజూ నష్టపోయాయి. విదేశీ మదుపర్ల షేర్ల విక్రయాలకి మొగ్గు చూపారు. అధికాదాయ వర్గంపై సర్‌చార్జీ పెంపు ప్రభావం కొనసాగింది. దీనికితోడు దేశీయ కార్పొరేట్ వలితాలు నిరుత్సాహకరంగా ఉండటం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సెన్సెక్స్ 48 పాయింట్లు, నిఫ్టీ 15 పాయింట్ల మేర నష్టపోయాయి. అంతర్జాతీయ సూచీలు కూడా నామమాత్ర లాభాల్లో ముగియగా, ఐరోపా మార్కెట్లు కూడా ఇదే బాటలో నడిచాయి. దలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 2 పైసలు నష్టపోయి 68.94 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 38,138.56 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ ఆ తర్వాత వచ్చిన స్వల్ప కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి వచ్చింది. అధుంతం ఒడుదొడుకుల మధ్య సాగినా, మధ్యాహ్నం తర్వాత ఒక దశలో 38,217.81 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరి గంటలో విక్రయాల ఒత్తిడి తలెత్తడంతో 37,898.90 పాయింట్ల కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 48.39 పాయింట్ల నష్టంతో 37,982.74 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సైతం 15.15 పాయింట్ల కోల్పోయి 11331.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 11,398.20-11,302.80 పాయింట్ల మధ్య కదలాడింది.

★ కోటక్ బ్యాంక్ తొలి త్రైమాసిక నికర లాభం 23 శాతం మేర పెరగడంతో షేరు బీఎస్‌ఈలో 3 శాతం వరకు లాభపడి రూ.1,493.70 వద్ద స్థిరపడింది.

★ హెచ్‌డీఎఫ్‌సీ బ్రెడ్ ఇన్యూరెన్స్ కంపెనీ ఆకర్షణీయ ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో షేరు బీఎస్‌ఈలో 4 శాతం వరకు లాభపడి రూ.508.60 వద్ద ముగిసింది.

★ డీహెచ్‌ఎఫ్‌ఎల్ పరిస్థార ప్రణాళికకు ఈ నెలాఖరులోపు రుణదాతల అంగీకారం పస్తుందన్న అంచనాలతో షేరు దూసుకెళ్లింది. బీఎస్‌ఈలో 14.16 శాతం లాభంతో రూ.60.05 వద్ద ముగిసింది.

★ నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించినందున, టీవీఎస్ మోటార్ షేరు బీఎస్‌ఈలో 2.52 శాతం కోల్పోయి రూ.370.10 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 15 లాభాల్లో ముగియాయి. పవర్‌గ్రిడ్ అత్యధికంగా 3.14 శాతం లాభపడింది. కోటక్ బ్యాంక్ 2.76%, హీరో మోటోకార్ప్ 2.68%, ఐటీసీ 2.38%, ఏషియన్ పెయింట్స్ 1.78%, ఎన్‌టీపీసీ 1.60%, హెచ్‌యూఎల్ 0.86%, బజాజ్ ఫైనాన్స్ 0.83%, ఇన్ఫోసిస్ 0.60% చొప్పున లాభపడ్డాయి. ఎస్‌బీఐ అత్యధికంగా 2.49 శాతం నష్టపోయింది. హెచ్‌డీఎఫ్‌సీ 2.24%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.44%, బజాజ్ ఆటో 1.43%, ఓఎన్‌జీసీ 1.36%, టాటా స్టీల్ 1.10%, హెచ్‌సీఎల్ టెక్ 0.70%, మారుతీ సుజుకీ 0.62%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.60% మేర నష్టపోయాయి.

నేటి బోర్డు సమావేశాలు

ఏషియన్ పెయింట్స్, భారతీ ఇన్‌ఫ్రాటెల్, బీగర్ట్, జుబిలెంట్ ఫుడ్ వర్క్స్, కరూర్ వైశ్యా బ్యాంక్, కెనరా బ్యాంక్, సిగ్నిటీ టెక్నాలజీస్, క్రాప్టన్ గ్రీన్ కుమార్ ఎలక్ట్రికల్స్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్, వసీనేవ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్యూరెన్స్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, లిబర్టీ హూస్, మాన్‌శాంటో ఇండియా, నెల్కో, ఒబెరాయ్ రియాల్టీ, కెన్స్ కార్ప్, రిలయన్స్ నిప్పన్ లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్, సాగర్ సిమెంట్స్, సిండికేట్ బ్యాంక్

మార్కెట్ కబురు

★ ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ నుంచి రూ.253 కోట్ల ఆర్డరు దక్కించుకున్నట్లు **ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా** వెల్లడించింది.

★ ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో బాండ్లను జారీ చేయడం ద్వారా రూ.20,000 కోట్ల వరకు సమీకరించడానికి **ఇండస్‌ఇండ్ బ్యాంక్** సన్నాహాలు చేస్తోంది.

★ బెంగళూరులోని పార్కులేమన్ష్ షాండ్‌కు యూఎస్‌ఎఫ్‌డీఏ జారీ చేసిన తయారీ అందుకున్నట్లు **స్ట్రైడ్స్ ఫార్మా** తెలిపింది.

★ ఇ-కామర్స్ సంస్థ స్నాప్‌డీల్‌లో **పిరమల్ గ్రూప్** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ పిరమల్ పెట్టుబడులు పెట్టారు.

★ ఇన్‌ఫోమ్యురా చికిత్సలో వినియోగించే రామెల్టియాన్ జనరిక్ మార్తలను అమెరికా విపణిలో ప్రవేశపెట్టినట్లు **డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్** ప్రకటించింది.

★ వేదాంత అనుబంద సంస్థ **కెయిర్న్ ఇండియా** మార్కెట్ నిబంధనలు ఉల్లంఘించిందన్న ఆరోపణపై విచారణ చేపట్టాల్సిందిగా సెబీని శాట్ ఆదేశించింది.

★ **భారతీ ఎయిర్‌టెల్**లో టాటా టెలిసర్వీసెస్ కుమ్మక్కు వ్యాపారం దలీనంపై వచ్చే నెలలో సుప్రీం కోర్టులో సవాలే చేయడానికి టెలికాం విభాగం (డాట్) సన్నాహాలు చేస్తోంది.

★ ఫ్లడ్ గ్యూరెట్ స్థాయిలను తగ్గించడానికి వినియోగించే డావగ్రిపోజ్ మాత్రలకు యూఎస్‌ఎఫ్‌డీఏ తాత్కాలిక ఆనుమతి లభించిందని **అరెబిందో ఫార్మా** తెలిపింది.

నిబంధనలు పాటించని బిల్డర్లకు వణుకే

- సమయానికి పూర్తిచేయకుంటే చర్యలు
- కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

దిల్లీ: కొనుగోలుదారులకు చెప్పిన సమయానికి ఇళ్ల/ప్లాట్లు అప్పగించకుండా ముప్పుతిప్పలు పెడుతున్న స్థిరాస్తి అభివృద్ధిదారుల వెన్నులో వణుకు తెప్పించే ఆదేశాలను సుప్రీంకోర్టు జారీ చేసింది. వేలమంది ఫ్లాట్ కొనుగోలుదారుల ఖ్యాతిని పెడుతున్న ఆమ్రపాలి గ్రూప్ రిజిస్ట్రేషన్‌ను స్థిరాస్తి చట్టం రెరా కింద రద్దు చేసింది. అంతేకాదు రాజధాని దిల్లీ, చుట్టు పక్కల (ఎన్‌సీఆర్) ప్రాంతాల్లో ఆ సంస్థకు ఉన్న కీలక భూమి లీజ్‌లను రద్దు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చట్టప్రకారం వ్యవహరించని భవన నిర్మాణదార్లపై కఠిననిర్ణయాలు తీసుకోవాలని న్యాయమూర్తులు జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ యు.యు.లలిత్‌లతో కూడిన బెంచ్ ఆదేశించింది. స్థిరాస్తి సంస్థలు మనీ లాండరింగ్‌కు పాల్పడుతున్నాయనే ఆరోపణలపై విచారణ జరపాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ను ఆదేశించింది. ఆమ్రపాలి గ్రూప్ ఇంత పెద్దఎత్తున మోసపూరితంగా వ్యవహరించడంతో, వేలమంది సామాన్యులు ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. నిలిచిపోయిన ఆమ్రపాలి గ్రూప్ ప్రాజెక్టులను చేపట్టాల్సిందిగా ప్రభుత్వరంగ నేవెనల్ బిల్డింగ్

ఆమ్రపాలి రిజిస్ట్రేషన్ రద్దు

కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్‌బీసీసీ)ను అదేశించింది. కమిషన్‌గా 10 శాతం బదులు 8 శాతాన్నే తీసుకోవాలని ఎన్‌బీసీసీకి తెలిపింది. ఆమ్రపాలి గ్రూప్‌నకు ప్లాట్ల కోసం నిధులు చెల్లించిన 42,000 మందికి ఈ తీర్పు వారి ఉపశమనం కలిగించనుంది. ఆ గ్రూప్ డైరెక్టర్లు అనిల్‌కుమార్ శర్మ, శివ ప్రియ, అజయ్‌కుమార్‌లను జైలు పేశారు. తాజాగాలో ఇంత కఠినంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభావం యునిటెక్, జేపీ వంటి కార్పొరేట్ నిర్మాణసంస్థలపైనా పడుతుంది. ఈ సంస్థలకు కూడా దబ్బు చెల్లించినా, ఇప్పటివరకు ప్లాట్లు అప్పగించకపోవడంతో వేలువురు కొనుగోలుదార్లు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి విదితమే. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం..

- రెరా చట్టం ప్రకారం నిర్దేశించిన సమయంలో గృహ సముదాయాల నిర్మాణం పూర్తికావాల్సి ఉంది. ఇది అమలయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యవేక్షించాలి.
- ఎన్‌సీఆర్, నోయిడా ప్రాంతాల్లో ఆమ్రపాలి గ్రూప్‌నకు కేటాయించిన భూములు లీజులను రద్దు చేసి, ఈ పాత్యులను కోర్టు నియమించిన రిసీవర్ ఆర్.వెంకటరత్నం మణికి దఖలు పరిచింది. ఆ సంస్థ నోయిడా పాలనా సంస్థలకు చెల్లించాల్సిన రూ.5,500 కోట్లను, ఆస్తుల విక్రయం ద్వారా జమ చేసుకోవాలని సూచించింది.
- కోర్టుకు అఫార్ అయిన ఆస్తులను విక్రయించడం ద్వారా, బ్యాంకులు బకాయిలు వసూలు చేసుకోవచ్చని తెలిపింది.
- కొనుగోలుదార్లు తాము ఆమ్రపాలి గ్రూప్‌నకు చెల్లించిన నిధులను 3 నెలల్లోగా డిపాజిట్ చేయాలి. ఈ నిధులను కాలావధి డిపాజిట్‌గా వేసి, నిర్మాణాలను చేపట్టేందుకు ఎన్‌బీసీసీకి విడతలుగా అప్పగిస్తారు.
- కొనుగోలుదార్లు చెల్లించిన దబ్బును వాపసు ఇచ్చేందుకు ఆమ్రపాలి గ్రూప్ డైరెక్టర్లకు ఆఖరి అవకాశం కల్పించారు. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

హైదరాబాద్‌లో పేపాల్ కార్యాలయం

ఈనాడు, హైదరాబాద్: డిజిటల్ చెల్లింపుల కంపెనీ పేపాల్ హైదరాబాద్‌లో తన గ్లోబల్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఇప్పటికే చెన్నై, బెంగళూరులలో కేంద్రాలను ఏర్పాటు చేసిన పేపాల్ సైబర్ మాసాల నిరాణ సంస్థ సిమిలిటీని 2018లో స్వాధీనం చేసుకోవడం ద్వారా ఇప్పుడ కార్యక్రమాలను ప్రారంభించింది. ఆ తర్వాత సంస్థ విస్తరణలో భాగంగా.. మంగళవారం తెలంగాణ రాష్ట్ర పట్టి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ ముఖ్య అతిథిగా హాజరై ఈ నూతన కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడ మొత్తం 100 మంది సాంకేతిక నిపుణులు పనిచేయనున్నారు. ప్రస్తుతం 60 మందిని తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. చిన్న, మధ్య తరహా సంస్థలు మోసాల బారిన పడకుండా.. డేటా సైన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, మెషిన్ లెర్నింగ్‌ల ఆధారంగా వారిని అప్రమత్తం చేసేందుకు హైదరాబాద్ కేంద్రం ఉపయోగపడుతుందని పేపాల్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తుషార్ షా తెలిపారు. గత దశాబ్ద కాలంగా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, పార్మా, ఐటీబీపీ రంగాలలో సంస్థలు ఇప్పుడ మంచి వృద్ధి సాధించాయన్నారు. ఫిన్‌టెక్ రంగంలో పనిచేస్తున్న అంకురాలకు తాము తోద్పడతామనీ, దీనికోసం ఇక ఇన్నోవేషన్ హబ్‌నూ ఏర్పాటు చేసినట్లు వెల్ల డించారు. పేపాల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఇంజినీరింగ్ హెడ్ గురు భట్ మాట్లాడుతూ.. ఆర్‌బీఐ నిబంధనల మేరకు స్థానికంగానే డేటాను నిర్వహించే విషయంలో తమ భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నట్లు, ఈ దిశగా ఏం చేయాలన్న విషయాన్ని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. అమెరికా వెలుపల అతిపెద్ద టెక్నాలజీ కేంద్రాలు భారతీలోనే ఉన్నాయని పేర్కొన్నారు. మూడు కేంద్రాల్లో 3,500 మంది పనిచేస్తున్నారని, ఇందులో 2,500 మంది సాంకేతిక నిపుణులని తెలిపారు. అనసరాన్ని బట్టి హైదరాబాద్ కేంద్రాన్ని మరింత విస్తరించే వీలుందని పేర్కొన్నారు.

పేపాల్ హైదరాబాద్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జయేశ్ రంజన్. చిత్రంలో సంస్థ ప్రతినిధులు

ఈనాడు బిజినెస్

మళ్లీ డివిడెండ్ల గూటికి..!

- తగ్గనున్న షేర్ల బైబ్యాక్‌లు
- 20% పన్నే ప్రధాన అవరోధం
- ప్రత్యామ్నాయాలపై కంపెనీల దృష్టి

ఈనాడు - హైదరాబాద్

కంపెనీల యాజమాన్యాలు తమ వాటాదారుల లబ్ధి చేకూర్చేందుకు ఉన్న మార్గాలు తక్కువ. ప్రధానమైన అవకాశం డివిడెండ్ చెల్లించటమే. బాగా ఆదాయాలు, లాభాలు ఆర్జించిన పక్షంలో కంపెనీలు తమ వాటాదారుల ఆకర్షణీయ డివిడెండ్లు చెల్లిస్తుంటాయి. ఇక షేరు ధర పెరిగి వాటిని మించి ధరలో మార్కెట్లో విక్రయిస్తే మూలధన లాభం వస్తుంది. ఇంతకు మించి వాటాదారు లాభపడే మార్గం లేదు. బోనస్ షేర్లు జారీ చేయటం, మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రైట్స్ షేర్లు ఇవ్వటం, ప్రత్యేక డివిడెండ్లు ప్రకటించటం, షేర్ల బైబ్యాక్... ఇతర మార్గాలు. వీటన్నింటి కంటే డివిడెండ్ చెల్లించటమే వాటాదారుకు లాభదాయకం. కంపెనీలు చెల్లించే డివిడెండ్లపై కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం డివిడెండ్ పంపిణీ పన్ను (డీడీటీ) విధించింది. అంతేగాక 2016-17 తర్వాత వాటాదారు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షల కంటే ఎక్కువ డివిడెండ్ తీసుకుంటే 10 శాతం పన్ను చెల్లించాలనే నిబంధన అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి షేర్ బైబ్యాక్ వైపు కంపెనీల యాజమాన్యాలు మొగ్గు చూపాయి. అంతేగాక గత ఏడాది బడ్జెట్‌లో దీర్ఘకాలిక లాభాలపై 10 శాతం పన్ను చెల్లించాలనే నిబంధన కూడా విధించారు. దీంతో బైబ్యాక్ మరింత గైర మార్గంగా కంపెనీలకు కనిపించింది. షేర్ల బైబ్యాక్ వల్ల నేరుగా వాటాదారుకు లాభం లేకపోయినా పరోక్షంగా వాటాల విలువ పెరిగి మేలు చేకూరుతుంది. అందువల్ల కంపెనీలు ఇారీగా డివిడెండ్ ఇవ్వటానికి బదులు నామమాత్రంగా డివిడెండ్ చెల్లిస్తూ తమ వద్ద ఉన్న మిగులు నిధులను షేర్ల బైబ్యాక్‌కు వెచ్చిస్తూ వచ్చాయి. గత రెండేళ్ల నుంచి ఎన్నో కంపెనీలు షేర్ల బైబ్యాక్‌కు అమలు చేశాయి. కానీ ఇకపై ఈ పరిస్థితి ఉండబోవచ్చని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. షేర్ల బైబ్యాక్‌పై కేంద్ర ప్రభుత్వం తాజాగా బడ్జెట్‌లో 20 శాతం పన్ను విధించటమే దీనికి కారణం. దీనివల్ల కంపెనీల యాజమాన్యాలు ఈక్విటీ షేర్ల బైబ్యాక్ చేయాలంటే... ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవలసిన అవసరం ఏర్పడినట్లు చెబుతున్నారు.

ఇంతకు ముందు అన్ లిస్టెడ్ కంపెనీలకే...

స్టాక్ మార్కెట్లో నమోదు కాని (అన్ లిస్టెడ్) కంపెనీలే షేర్ల బైబ్యాక్‌కు 20 శాతం పన్ను అమల్లో ఉంది. ఇకపై ఇది స్టాక్ మార్కెట్లో నమోదైన కంపెనీలకు కూడా అమలు కానుంది. దీని ప్రకారం ఈక్విటీ షేర్ల జారీ ధరకు, తిరిగి కొనుగోలు చేసిన ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకొని ఆ లాభంపై పన్ను చెలించాల్సి వస్తుంది.

ఎన్ని కంపెనీలో...

- గత ఏడాదిలో పలు కంపెనీలు షేర్ల బైబ్యాక్ చేపట్టాయి. దాదాపు రూ.55,000 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కంపెనీలు వెనక్కి కొనుగోలు చేశాయి.
- ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో 70 కంపెనీలు బైబ్యాక్ చేపట్టాయి. ఇందులో సాఫ్ట్‌వేర్ దిగ్గజాలైన విప్రో, ఇన్ఫోసిస్ తదితర కంపెనీలు ఉన్నాయి. దాదాపు రూ.35,000 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఆయా కంపెనీలు వెనక్కి కొనుగోలు చేశాయి. కొన్ని ఇంకా కొనసాగుతున్నాయి.
- అదానీ గ్రూపునకు చెందిన అదానీ ఎస్‌ఈజ్ రూ.1960 కోట్ల విలువైన బైబ్యాక్‌ను అమలు చేయబోతోంది.

వాటాదారుడికి ప్రయోజనం ఎలా?

సాధారణంగా డివిడెండ్ చెల్లిస్తే వాటాదారుకు లబ్ధి చేకూరుతుంది. కానీ షేర్ల బైబ్యాక్‌తో ప్రయోజనం ఉంటుందా.... అదెలా అనేది పెద్ద సందేహం. వాస్తవానికి షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనడంతో వాటాదార్లుగా కొనసాగిన వారికే ఎక్కువగా లాభం కలుగుతుంది. సాధారణంగా ఏదైనా కంపెనీ బైబ్యాక్ ప్రకటించినప్పుడు అందుకు రిజర్వులు/ మిగులు నిధుల నుంచి కొంత సొమ్ము కేటాయిస్తారు. ఆ సొమ్ముకు ఎన్ని షేర్లు వస్తే అన్ని షేర్లను వెనక్కి కొనుగోలు చేస్తారు. కొనుగోలు ధర ఆ షేర్ స్టాక్ మార్కెట్ ధరకు దగ్గరగా ఉంటుంది. టెండర్ పద్ధతిలో గానీ, స్టాక్‌మార్కెట్ ద్వారా గానీ బైబ్యాక్‌ను అమలు చేసే వీలుంది. కంపెనీ యాజమాన్యం బైబ్యాక్‌ను ప్రకటించినప్పుడు ఆ కంపెనీ వాటాదార్లలో విశ్వాసం పెరుగుతుంది. అదొక సానుకూలత. అంతేగాక బైబ్యాక్ తర్వాత జారీ మూలధనం తగ్గిపోతుంది. ఉదాహరణకు ఏ అనే బీ కంపెనీ జారీ మూలధనం ఒక్కొక్కటీ రూ.10 ముఖ విలువ కల ఒక కోటి షేర్లు ఉనుకుందాం. ఆ కంపెనీ ఏడాదికి రూ.10 కోట్ల లాభం సంపాదిస్తే, ఒక్కో షేరుకు ఆర్జన రూ.10 అవుతుంది. బీ కంపెనీకు స్టాక్‌మార్కెట్లో 10 రెట్లు (ప్రైస్ ఎర్నింగ్- పీఈ) అధిక ధర లభిస్తుంది. అంటే ఈ షేర్ ధర రూ.100 ఉండవచ్చు. కంపెనీ యాజమాన్యం బైబ్యాక్ ప్రకటించి 10 లక్షల షేర్లను వెనక్కి కొనుగోలు చేసిందనుకుంటే... ఆ 10 లక్షల షేర్లు రద్దవుతాయి. ఇక మిగిలేది 90 లక్షల షేర్లే. అప్పుడు ఒక్కో షేరుకు లాభం రూ.11.11. పీఈ 10 ప్రకారం చూస్తే మార్కెట్ ధర రూ.110 లభించే అవకాశం ఉంటుంది. అంటే బైబ్యాక్ తర్వాత జారీ మూలధనం తగ్గిపోయి, ఒక్కో షేరుకు లాభం పెరిగి ఆమేరకు స్టాక్‌మార్కెట్ షేర్ ధర పెరిగే అవకాశం వస్తుంది. అంటే కంపెనీ యాజమాన్యం షేర్ల బైబ్యాక్ చేయటం ద్వారా వాటాదారుకి లాభం చేసినట్లే కదా. అందుకే ఈ పద్ధతిని గత రెండేళ్లలో ఎన్నో కంపెనీలు అనుసరించాయి. డివిడెండ్ చెల్లించి పన్ను భారాన్ని మోసే బదులు బైబ్యాక్ మార్గాన్ని ఎంచుకున్నాయి. ఇప్పుడు బైబ్యాక్‌పై కూడా పన్ను భారాన్ని మోపటంతో ఎన్నో కంపెనీలు పునరాలోచనలో పడ్డాయి.

స్థానికంగా...

షేర్ల బైబ్యాక్‌ను ఇటీవలి కాలంలో ఇళ్కడి పలు కంపెనీలు చేపట్టాయి. ఐటీ రంగానికి చెందిన సంస్థ అయిన సైయెంట్ లిమిటెడ్ రూ.200 కోట్ల షేర్ల బైబ్యాక్ చేపట్టింది. ఆటోరంగ విడిభాగాల తయారీ సంస్థ అయిన సుప్రజిత్ ఇంజినీరింగ్ రూ.100 కోట్ల షేర్ల బైబ్యాక్‌ను ప్రకటించి పూర్తి చేసింది. విద్యుత్తు, మౌగర్, షెల్టర్ ఆర్టాయ్ రంగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న నవ భారత్ వెంచర్స్ చేపట్టిన బైబ్యాక్ ప్రస్తుతం కొనసాగుతోంది. విత్తన సంస్థ అయిన కావేరీ సీడ్ కంపెనీ వాటాదార్లకు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో గత రెండేళ్లుగా షేర్లను వెనక్కి కొనుగోలు చేస్తూ వస్తోంది. మిగులు నిధులతో మరో దఫా కూడా బైబ్యాక్ చేపట్టేందుకు సిద్ధపడుతున్నట్లు ఇటీవల పలు సందర్భాల్లో కంపెనీ యాజమాన్యం సంకేతాలు ఇచ్చింది. కానీ తాజాగా పన్ను భారం మోయాల్సి వస్తున్నట్లు పరిశీలిస్తూ ఈ కంపెనీ ఏం చేస్తుందో చూడాల్సి ఉంది.

డివిడెండ్ చెల్లింపే మార్గం

ప్రస్తుత పరిస్థితిలో కంపెనీలు మళ్లీ డివిడెండ్ చెల్లింపు వైపు మొగ్గు చూపొచ్చిన పరిస్థితి కనిపిస్తోంది. ఇకపై బైబ్యాక్ చేపట్టేందుకు కంపెనీలు కొంత ఆలోచిస్తాయని, అందువల్ల గతంలో ఉన్నంత అధికంగా బైబ్యాక్‌లు ఉండకపోవచ్చని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. జారీ మూలధనాన్ని తగ్గించుకోవాలనే ఉద్దేశం ఉన్న కంపెనీలు మాత్రమే ఇందుకు మొగ్గు చూపుతాయని, కేవలం పన్ను భారాన్ని తప్పించుకోవాలనే ఆలోచన ఉన్న కంపెనీలు బైబ్యాక్ వైపు రాజోవచ్చని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఉద్యోగాలా.. లేవ్ లేవ్!

- కొత్త కొలువుల కోలాహలం అంతంతే
- కీలక రంగాల్లో ఆటోమేషన్ ప్రభావం
- 2019-23పై టీమ్‌లీజ్ నివేదిక



దిల్లీ

రానున్న రోజుల్లో ఉద్యోగాల సృష్టికి ఆశాజనక పరిస్థితులేవీ కనిపించడం లేదని ఓ నివేదిక పేర్కొంది. కీలక రంగాల్లోనూ ఉద్యోగాల కల్పన జాగా తగ్గిపోయే ఆవకాశం ఉందని టీమ్‌లీజ్ సర్వీసెస్ నివేదికను ఉటంకిస్తూ ఎకనమిక్ టైమ్స్ వార్త కథనం వెల్లడించింది. 2019- 23లో వీఏఏసీఈ (బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా), వీఐఈ, ఐటీ ఆధారిత సేవల రంగాల్లో ఉద్యోగాల సృష్టి 37 శాతం వరకు పడిపోవచ్చని పేర్కొంది. ఉద్యోగాల సృష్టికి ఆటోమేషన్ ప్రధాన ప్రతిబంధకంగా నిలుస్తుందని అభిప్రాయపడింది. మార్కెటింగ్, అడ్వర్టయిజింగ్, వ్యవసాయం, వ్యవసాయ రసాయనాలు, టెలికాం, మీడియా, వినోదం, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో కూడా ఉద్యోగ సృష్టి గణనీయంగా తగ్గిపోయే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు వాహన, వాహన సంబంధిత రంగాలు, నిర్మాణ, స్థిరాస్తి, ఎఫ్‌ఎమ్‌సీజీ, ఎఫ్‌ఎమ్‌సీజీ రంగాల్లో ఉద్యోగావకాశాలు పెరుగొచ్చని పేర్కొంది. జాబ్స్ అండ్ శాలరీస్ ప్రైమర్- 2019, ఎంప్లాయ్‌మెంట్ అవుట్‌లుక్ నివేదికలను క్రోడీకరించి ఈ విషయాలను టీమ్‌లీజ్ సర్వీసెస్ వెల్లడించింది. అందులో శాశ్వత, తాత్కాలిక ఉద్యోగాలను కూడా లెక్కలోకి తీసుకుంది. 'నాలుగేళ్ల కాలానికి ఉద్యోగ సృష్టి అంచనాలను పరిశీలిస్తే, ముఖ్యంగా చాలా రంగాల్లో ఉద్యోగాల కల్పన తగ్గిపోయే అవకాశం ఉందని భావించవచ్చు. ఈ పరిస్థితి మారాలంటే ఉద్యోగ సృష్టిపై ఆటోమేషన్ ప్రభావాన్ని నియంత్రించే దిశగా యాజమాన్య సంస్థలు, విధానకర్తలు తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది' టీమ్ లీజ్ సర్వీసెస్ సహ వ్యవస్థాపకురాలు, ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంటు రితుపర్ణ చక్రవర్తి వెల్లడించారు. అయితే ఏప్రిల్- సెప్టెంబరు వరకు చూస్తే నియామకాలపరంగా కొంత ఆశావహ పరిస్థితి నెలకొందని తెలిపారు. సర్వేలో పాల్గొన్న సంస్థల్లో 95 శాతం సంస్థలు ఈ ఆరు నెలలో నియామకాలు పెరుగుతాయనే సంకేతాలు ఇచ్చాయని పేర్కొంది.

ఎన్నెన్ని ఉద్యోగాలు రావచ్చంటే..

రంగం	2019-23లో ఉద్యోగ సృష్టి అంచనా	2018-22 అంచనాతో పోలిస్తే
వ్యవసాయం, వ్యవసాయ రసాయనాలు	1,89,000	-70%
వాహన, వాహన సంబంధిత రంగాలు	16,50,000	+10%
బ్యాంకింగ్, ఆర్థిక సేవలు	5,68,000	-37%
బీపీఓ, ఐటీ ఉత్పత్తుల రంగం	2,93,900	-33%
నిర్మాణ, స్థిరాస్తి	3,60,000	+44%
ఇ-కామర్స్	5,65,000	-29%
ఎఫ్‌ఎమ్‌సీడీ	6,39,000	+65%
ఎఫ్‌ఎమ్‌సీజీ	9,22,000	+23%
ఆరోగ్య సంరక్షణ, సంబంధిత రంగాలు	7,28,000	-9%
ఆతిథ్యం	4,13,000	-25%
తయారీ, సంబంధిత రంగాలు	3,36,000	-44%
సమాచార సాంకేతికత, విజ్ఞాన సేవలు	2,23,000	-26%
మీడియా, వినోదం	5,78,000	-17%
విద్యుత్, ఇంధనం	3,79,000	-5%
రిటైల్	9,34,000	-22%
టెలికమ్యూనికేషన్స్	6,88,000	-31%

వేతనాల్లో రెండంకెల వృద్ధి!

ప్రస్తుత సంవత్సరంలో కార్పొరేట్ కంపెనీల వేతనాల్లో రెండంకెల వృద్ధి ఉండొచ్చని టీమ్‌లీజ్ సర్వీసెస్ తన జాబ్స్ అండ్ సాలరీస్ ప్రైమర్- 2019 నివేదికలో పేర్కొంది. సగటున 10.95 శాతం మేర పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అయితే కీలక రంగాలకు మాత్రమే ఈ వేతనాల పెంపు పరిమితమయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. మొత్తం 17 రంగాలు, తొమ్మిది నగరాల్లో టీమ్‌లీజ్ ఈ సర్వేని నిర్వహించింది. ఇందుకుగాను 2,00,000 వేతన రికార్డులను కూడా విశ్లేషణ చేసింది.వేతనాల వృద్ధి అత్యధికంగా ఉండే రంగాల్లో బ్యాంకింగ్- ఆర్థిక సేవలు- బీమా (బీఎఫ్ఎస్ఐ), బీపీఓ, ఐటీ ఆధారిత సేవలు, ఇ-కామర్స్, సాంకేతిక అంకురాలు, విద్యా సేవలు, ఎఫ్‌ఎమ్‌సీజీ, ఎఫ్‌ఎమ్‌సీజీ, ఆరోగ్య సంరక్షణ ముందు వరుసలో ఉంటాయని నివేదిక పేర్కొంది. ఈ రంగాల్లో వేతనాల పెంపు 13 శాతానికి పైగా ఉండే అవకాశం ఉంది.

- వ్యవసాయం, వ్యవసాయ రసాయనాలు, వాహన, స్థిరాస్తి, ఆతిథ్యం, తయారీ, మీడియా, వినోదం, విద్యుత్, ఇంధనం, రిటైల్, టెలికాం రంగాల్లో వేతనాల వృద్ధి 13% లోపే ఉండొచ్చు.

ఏటా కోటి చదరపు అడుగులు!

- హైదరాబాద్‌లో కార్యాలయాల నిర్మాణాల విస్తీర్ణం అంచనా
- అంతా ఐటీ కారిడార్‌లోనే..
- మౌలిక వసతులపై ఒత్తిడి
- ఇతర ప్రాంతాల్లో ఐటీ సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి
- ప్రభుత్వానికి క్రెడాయ్ హైదరాబాద్ సూచన

హైదరాబాద్‌లోని మాదాపూర్ మైండ్‌స్పేస్ పద్ద నిర్మాణంలో ఉన్న కార్యాలయ భవనాలు

ఈనాడు, హైదరాబాద్: కార్యాలయాల నిర్మాణాల(ఆఫీస్ స్పేస్)కు సంబంధించి హైదరాబాద్‌లో ఒకవుడు పది లక్షల చదరపు అడుగులు దాటితే గొప్ప అనుకున్నారు. అలాంటిది ప్రస్తుతం ఏటా కోటి చదరపు అడుగుల విస్తీర్ణానికి చేరువైంది. ఏటా 70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయాల నిర్మాణాలు జరుగుతున్నాయని తర్వాతనే కోటి మార్కును హైదరాబాద్ మార్కెట్ దాటుతుందని క్రెడాయ్ హైదరాబాద్ వర్గాలు అంటున్నాయి. కాగా ఈ నిర్మాణాల్లో పశ్చిమ హైదరాబాద్‌లోనే వస్తుండటంతో రాబోయే రోజుల్లో మౌలిక వసతులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని చెబుతున్నారు. ఇటీవల ఒళ్ళ వర్షానికే హైటెక్‌సిటీ ప్రాంతం ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన విషయాన్ని గుర్తు చేస్తూ.. తూర్పు, పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లోనూ ఐటీ విస్తరించేలా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తే హైదరాబాద్ ఒకవైపే కాకుండా నలువైపులా అభివృద్ధి చెందుతుందని సూచిస్తున్నారు.

బెంగళూరులో కార్యాలయాల నిర్మాణం ఏటా కోటి చదరపు అడుగుల మార్కును ఇదివరకే చేరుకుంది. ఇక్కడ నగరానికి నాలుగువైపుల కలిపి కోటి చదరపు అడుగుల్లో నిర్మాణాలు వస్తున్నాయి. మన దగ్గర దీనికి భిన్నమైన పరిస్థితి. ఏటా కదుగున్న 70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోని కార్యాలయాల్లో పశ్చిమ హైదరాబాద్‌లోని మాదాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ చుట్టుపక్కలనే వస్తున్నాయి. నిర్మాణాలకు తగ్గట్టుగా మౌలిక వసతుల అభివృద్ధి మాత్రం జరగడం లేదు.

అద్దె ధరలు పైపైకి..

ఏ గ్రేడ్ కార్యాలయం అద్దె బీ కారిడార్‌లో కొన్ని చోట్ల చదరపు అడుగు రూ.75కు చేరింది. ఇది దాదా ఎక్కువ అని, ముఖ్యంగా ఐటీ ఆధారిత టీసీఎస్ సంస్థలు మనుగడ సాగించలేవని క్రెడాయ్ అంటోంది. అద్దెలు ఎక్కువగా ఉంటే ఈ సంస్థలు ద్వితీయ శ్రేణి నగరాలకు తరలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక దశకు పద్నాక నగరాలతో నగరాలు పోటీ పడాల్సి ఉంటుందని.. మనం ఇతర నగరాలతో పోటీ పడాలంటే హైదరాబాద్‌లో పశ్చిమానికి ప్రత్యామ్నాయంగా తూర్పు, ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఐటీ అభివృద్ధి చేయాలని సూచిస్తోంది.

తూర్పు ప్రాంతానికి సానుకూలాంశాలు

హైదరాబాద్ తూర్పు ప్రాంతానికి ఆపరర్ రింగ్‌రోడ్డుతో మెరుగైన రవాణా అనుసంధానం ఉండటం, ఉప్పల్ వరకు మెట్రో, భూముల లభ్యత, పశ్చిమంలో పోలిస్తే తక్కువ ధరలు, ఇప్పటికే ఐటీ సంస్థలు కొలువుదీరి పదివేల మంది పనిచేస్తుండటం వంటి సానుకూలతలు ఉన్నాయని క్రెడాయ్ హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు కె రామకృష్ణారావు అన్నారు. ఒకవైపే అభివృద్ధి అనేది దీర్ఘకాలంలో నగరానికి మంచిది కదన్నారు. అలాగని బెంగళూరులో మాదిరిగా ప్రతి పాదనలో ఉన్న కొత్త నిర్మాణాల అనుమతిపై నిషేధం వంటి నిర్ణయం కాదన్నారు. ఉపయోగించని సీటిని శుద్ధి చేసి వునర్వినియోగించడం ఒక్కటే సీటి సమస్యకు పరిష్కారమన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఉప్పల్-పోచారం వైపు ఐటీని ప్రోత్సహించేందుకు లుక్‌ఆక్ట్ పాలసీని తీసుకొచ్చిందని, ఐదులో విద్యుత్తు మినహాయింపులు తప్ప ఇతరత్రా ఆకర్షణలు లేవని క్రెడాయ్ హైదరాబాద్ కోశాధికారి ఆదిత్య గౌర అన్నారు. తూర్పు ప్రాంతంలో ఏ గ్రేడ్ కార్యాలయాలు నిర్మిస్తే చదరపు అడుగు అద్దె రూ.30 నుంచి రూ.40 లోపే ఉండే అవకాశం ఉందన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని సూచించారు.

పతంజలి ప్రాచుర్యంతో విదేశీ కంపెనీలకు వణుకు

- షర్బత్‌పై అందుకే దుష్ప్రచారం
- యూఎన్ఎఫ్‌డీఏ నోటీస్ పట్టిదే

హరిద్వార్: 'మా ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రాచుర్యం పెరుగుతుండటం విదేశీ పోటీ కంపెనీలకు ఆరోకర్షంగా మారింది. అందుకే మా ఉత్పత్తులపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని, యోగా గురు రాందేవ్ కంపెనీ పతంజలి పేర్కొంది. పతంజలి షర్బత్ పాసీయం సరిగా లేదని యూఎస్ఎఫ్‌డీఏ గుర్తించిందంటూ జరుగుతున్న ప్రచారం కూడా తమ కంపెనీపై కుట్రలో భాగమేనని వివరించింది. పతంజలి బ్రాండ్ బ్రాండ్. ఉత్పత్తులను నాణ్యంగా, తక్కువ ధరల్లో అందించడం వల్ల అధికశాతం ప్రజల్లో కంపెనీపై విశ్వసనీయత పెరిగిందని. బ్రాండ్, ఉత్పత్తుల ప్రతిష్ఠను ఆదరణ చూసి, విదేశీ, స్వదేశీ వ్యతిరేక కంపెనీలకు దుర్గ ఏర్పడింది. అందువల్లే ఎటువంటి కారణం, సృష్టమైన రుజువులు లేకుండానే పతంజలిపై దుష్ప్రచారం సాగిస్తున్నారు. ఇది కచ్చితంగా కుట్ర. పతంజలి షర్బత్‌లో లోపం అన్నాయని యూఎస్ఎఫ్‌డీఏ గుర్తించిందంటూ తప్పుడు వార్తలను వాట్సప్‌తోటలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అయ్యేలా చేశారు. పతంజలి పేరును దెబ్బతీయడంతో పాటు దిని యోగదారుల్లో అయోమయం సృష్టించడమే వారి ధ్యేయం. పతంజలి మాత్రం తమ ఉత్పత్తుల ప్యాకెజింగ్, లేబులింగ్‌లో భారత్ సంబంధించి, ఆయుర్వేద నిబంధనలను పూర్తి స్థాయిలో పాటిస్తోంది. అమెరికా నిబంధనలను ఆ దేశ విభజితో అయిలు చేస్తోంది. 2018లో యూఎస్ఎఫ్‌డీఏ ఆడిట్ పూర్తయ్యాక, ఇప్పటివరకు ఆ సంస్థ నుంచి నోటీస్ ఏమీ అందలేదు. అమెరికాలో షర్బత్ అమ్మకాలపై నిషేధం విధించలేదు. అమెరికాలో 100కు పైగా ఉత్పత్తులను విక్రయిస్తున్నాం' అని పతంజలి స్పష్టం చేసింది.

హ్యుందాయ్ కార్లు ప్రియం

రూ.9200 వరకు ధరలు పెంపు

ఆగస్టు నుంచి అమలు

ముంబయి: ఆగస్టు 1 నుంచి పలు మోడళ్ల ధరలను రూ.9,200 వరకు పెంచనున్నట్లు హ్యుందాయ్ మోటార్ ఇండియా (హెచ్ఎంఐఎల్) ప్రకటించింది. కొత్త మోడళ్ల వెన్యూ, ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కోనలను మాత్రం మినహాయించింది. తయారీ ఖర్చులు పెరగడమే ఇందుకు కారణమని తెలిపింది. ప్రయత్నం కొత్తగా విధించిన భద్రతా నిబంధనలతో ముడి పదార్థాల ఖర్చులు పెరిగాయని వివరించింది. వివిధ విభాగాల్లో 10 కారు మోడళ్లను హ్యుందాయ్ విక్రయిస్తోంది. హ్యుందాయ్ పోర్ట్‌ఫోలియోలో శాంట్రో, గ్రాండ్ ఐ10, యాక్సెంట్, వెర్నా, క్రెటా, టక్సన్ వంటి మోడళ్లు ఉన్నాయి. వీటి ధరలు రూ.3.9-26.95 లక్షల శ్రేణిలో ఉన్నాయి.

డాక్టర్ రెడ్డీస్, హెటెరోకు డిమాండ్ నోటీసులు

ఈనాడు, దిల్లీ: నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ముందస్తు అనుమతి లేకుండా మార్కెట్‌లోకి 22 మందులు ప్రవేశపెట్టిన సంస్థలకు డిమాండ్ నోటీసులు జారీచేసినట్లు కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ మంత్రి డి.వి.సదానందగౌడ తెలిపారు. ఇందులో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెటెరో హెల్త్‌కేర్ సంస్థలూ ఉన్నాయన్నారు. మంగళవారం లోక్‌సభలో ఓ లిఖితపూర్వక ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ కంపెనీలకు వర్తకేకంగా డ్రగ్ ప్రైసెస్ కంట్రోల్ ఆర్డర్‌లోని నిబంధనలకు అనుగుణంగా నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ రూ.101 కోట్లకు డిమాండ్ నోటీసులు జారీచేసినట్లు చెప్పారు. ఇందులో రూ.5.56 కోట్లు రికవరీ అయిందని, రూ.89.31 కోట్లు మినాదంలో ఉన్నట్లు వెల్లడించారు. డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ సంస్థకు సంబంధించి ఒక డ్రగ్, హెటెరో హెల్త్‌కేర్‌కు సంబంధించి రెండు డ్రగ్‌కు నోటీసులు జారీచేసినట్లు తెలిపారు.

కనీస నిల్వలు లేని వారినుంచి రూ.9,721 కోట్ల వసూలు

ఈనాడు, దిల్లీ: బాతాల్లో కనీస నిల్వలు లేని వినియోగదారులనుంచి గత మూడేళ్లలో బ్యాంకులు చార్జీల రూపంలో రూ.9,721.94 కోట్లు వసూలు చేశాయి. ఇందులో నాలుగు ప్రైవేటు బ్యాంకులు కలిపి రూ.3,566.84 కోట్లు, 18 ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిపి రూ.6,155 కోట్లు వసూలుచేశాయి. మంగళవారం రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు దిగ్విజయ్ సింగ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ ఈమేరకు సమాధానం ఇచ్చారు. కనీస నిల్వలు నిర్వహించని కారణంగా ఈ బ్యాంకులు గత మూడేళ్లలో ఈ మొత్తాన్ని వసూలుచేశాయని చెప్పారు.

క్రీడా కుంభమేళా 366 రోజుల్లో...

క్రీడా కుంభమేళా ఒలింపిక్స్ (టోక్యోకు ఇంకొక్క ఏడాదే (2020 జులై 24). విశ్వక్రీడా పండగలో సత్తా చాటడానికి ప్రతిదేశమూ పట్టుదలగా సన్నద్ధమవుతోంది. స్పాన్సరుల సాకారం చేసుకోవడానికి, ఒలింపిక్ చరిత్రలో తనకంటూ ఓ స్థానాన్ని సృష్టించుకోవడానికి ప్రతి అథ్లెటూ ముమ్మరంగా సాధన చేస్తున్నాడు. ఎన్నో అంచనాలతో రియోలో అడుగుపెట్టి, తీవ్ర నిరాశకు గురైన భారత్ కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని తపిస్తోంది. అత్యాధునిక హంగులు, అత్యుత్తమ సదుపాయాలతో ప్రపంచాన్ని అబ్బురపరిచేందుకు ముస్తాబవుతోంది జపాన్ రాజధాని నగరం టోక్యో. ఈ ఒలింపిక్స్‌ను ప్రత్యేకంగా నిలిపే విశేషాలు కొన్ని మీకోసం..

అంతా టెక్నాలజీ మయం

జపాన్ టెక్నాలజీ వినియోగంలో ఎంత ముందో వేరే చెప్పక్కర్లేదు. ఒలింపిక్స్ సందర్భంగా కూడా అత్యాధునిక టెక్నాలజీతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేయడానికి ఏర్పాట్లు చేస్తోంది. డ్రైవర్ రహిత కార్లు, విమానాశ్రయాల్లో సామగ్రిని తీసుకెళ్లడానికి సహకరించే రోబోట్లు.. లక్షల మెమెరాలు, మైక్రో హోస్టతో భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఆటల పోటీల్లోనూ రోబోట్లను వాడుకోనున్నారు. మైదానంలో క్రీడాకారులు విసిరిన జావెలిన్స్, డిస్కస్‌లను రోబోట్లు వెనక్కి తీసుకురావడం చూస్తే మీరు ఆశ్చర్యపోవడం ఖాయం.

కొత్త ఆటలు..

ఐదు కొత్త క్రీడలను టోక్యో ఒలింపిక్స్‌లో చూడొచ్చు బాస్కెట్‌బాల్/సాఫ్ట్‌బాల్, కరాటె, స్కేట్‌బోర్డింగ్, సర్ఫ్ స్కైటింగ్, సర్ఫింగ్ తాజాగా పోటీల్లో చేర్చారు. ఈ ఆటల్లో మొత్తం 18 లవంటెల్లు ఉంటాయి. బేస్‌బాల్/సాఫ్ట్ బాల్ గతంలో ఒలింపిక్స్‌లో ఉండేవి. కానీ గత రెండు క్రీడల్లో వాటిని తప్పించారు. మిగతా నాలుగింటికి ఇవే తొలి ఒలింపిక్స్. ఈ క్రీడల నుంచి మొదట రెజ్లింగ్‌ను తప్పించారు. తీవ్ర విమర్శల నేపథ్యంలో తిరిగి చేర్చారు.

ఫోన్లతో పతకాలు

ఒలింపిక్ పతకాల తయారీలో తమ దేశ పౌరులను భాగస్వాములను చేస్తోంది జపాన్. పర్యావరణానికి మేలు చేసేలా.. ప్రజలు వాడేసిన మొబైల్ ఫోన్లు, ఇతర చిన్న చిన్న ఎలక్ట్రానిక్ పరికరాలను పునర్వినియోగించి పతకాలు తయారు చేస్తోంది. దాదాపు 5 వేల పతకాల తయారీకి అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను దేశవ్యాప్తంగా ప్రజల నుంచి సేకరించడానికి టోక్యో ఒలింపిక్ క్రీడల నిర్వహణ కమిటీ.. 'టోక్యో 2020 మెడల్ ప్రాజెక్ట్'కు ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్ వల్ల దేశ ప్రజలకు ఒలింపిక్స్‌తో బాంధవ్యం ఏర్పడుతుందన్నది కూడా నిర్వాహకుల భావన.

ఖర్చు తక్కువా..?

టోక్యో ఒలింపిక్స్‌ను వీలైనంత తక్కువ ఖర్చుతో నిర్వహించాలని జపాన్ భావించింది. క్రీడలకు సంబంధించి మొత్తం ఖర్చు మొదట్లో 6.8 బిలియన్ డాలర్లు అనుకున్నారు. కానీ అది 20 బిలియన్ డాలర్లు దాటుతుందని ఐటీపీ అంచనా. అయితే ఇంత ఖరీదైన ఒలింపిక్స్ కూడా.. ఖర్చులో 2014 వింటర్ ఒలింపిక్స్ (50 బిలియన్ డాలర్లు), 2008 ఒలింపిక్స్ (40 బిలియన్ డాలర్లు)కు దగ్గరకైనా కూడా వెళ్లలేవు.

అదే వేదికలో

స్కూ నేషనల్ స్టేడియం టోక్యో ఒలింపిక్ క్రీడలకు ప్రధాన స్టేడియంగా పనిచేస్తుంది. ఆరంభ, ముగింపు వేడుకలతో పాటు ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లకు ఆతిథ్యమిస్తుంది. 1964 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యమిచ్చిన జపాన్ నేషనల్ స్టేడియాన్ని పడగొట్టి ఈ స్టేడియాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబరుకు పూర్తవుతుందని భావిస్తున్నారు. ఎక్కువ ఖర్చు పెడుతున్నారన్న విమర్శలు రావడంతో ముందు అనుకున్న నమూనాను 2015లో పక్కన పెట్టి.. కొత్త నమూనాతో స్టేడియం నిర్మాణాన్ని ఆరంభించారు.

సాయిప్రణీత్ శుభారంభం

సాత్విక్ జోడీ ముందంజ

టోక్యో: జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత ఆటగాడు సాయిప్రణీత్ శుభారంభం చేశాడు. మంగళవారం పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో సాయిప్రణీత్ 21-17, 21-13తో కెంట నిషిమోటో (జపాన్)పై విజయం సాధించాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్, అశ్విని పొన్నప్ప జోడీ ముందంజ వేసింది. తొలి రౌండ్ సాత్విక్- అశ్విని 21-14, 21-19తో మెర్సిన్ సీజెల్- లిండా ఎఫ్లర్ (జర్మనీ)పై గెలిచారు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సుమీత్‌రెడ్డి- మను అత్రి 12-21, 16-21తో గో పెయ్- నూర్ ఐజుద్దీన్ (మలేసియా) చేతిలో ఓడారు. పి.వి.సింధు, కిదాంబి శ్రీకాంత్‌లు బుధవారం తమ పోరాటం ప్రారంభిస్తారు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని సైనా టోర్నీ నుంచి వైదొలిగింది.

క్రికెటర్ల సంఘానికి బీసీసీఐ ఆమోదం

దిల్లీ: కొత్త రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ)ను బీసీసీఐ ఆమోదించింది. మాజీ క్రికెటర్లు (పురుషులు, మహిళలు) మాత్రమే ఈ సంఘంలో సభ్యత్వానికి అర్హులు. బీసీసీఐతో సంబంధం లేకుండా.. ఐసీఏ స్వతంత్రంగా పని చేస్తుంది. తన నిధులను తానే సమకూర్చుకోవాలి. ఆరంభంలో బీసీసీఐ నుంచి కాస్త ఆర్థిక సహాయం అందుతుంది. భారత మాజీ క్రికెటర్లు కపిల్‌దేవ్, అజిత్ అగార్కర్, శాంత రంగస్వామి ఐసీఏకి డైరెక్టర్లుగా ఉన్నారు.

బీసీసీ కమిటీ ఛైర్మన్‌గా ఎడిసాన్ మది: బీసీసీ ఆర్థిక, వాణిజ్య వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అధ్యక్షుడు ఎహసాన్ మని నియమితుడయ్యాడు. ఇంద్ర నూయి, బీసీసీఐ కార్యదర్శి అమితాబ్ చౌదరి తదితరులు ఈ సంఘంలో సభ్యులు.

నరైన్, పొలార్డ్‌లకు పిలుపు

విండీస్ టీ20 జట్టు ఎంపిక

సెయింట్ జాన్స్ (ఆంటిగ్వా): స్పిన్నర్ సునీల్ నరైన్, ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్‌లకు వెస్టిండీస్ సెలెక్షన్ నుంచి పిలుపొచ్చింది. భారత్‌తో మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి 2 మ్యాచ్‌ల కోసం విండీస్ జట్టులో నరైన్, పొలార్డ్‌లకు చోటు దక్కింది. కెరీర్‌లో 385 టీ20 లీగ్‌లతో ఒప్పందం కారణంగా తాను అందుబాటులో ఉండనని సెలెక్టర్లకు క్రిస్ గేల్ తెలపడంతో అతడి స్థానంలో జాన్ క్యాంప్‌బెల్‌ను ఎంపిక చేశారు. ఆండ్రే రసెల్‌కు జట్టులో స్థానం కల్పించారు. ఆగస్టు 3, 4 తేదీల్లో తొలి 2 టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి.

విండీస్ టీ20 జట్టు: బ్రాత్‌వైట్ (కెప్టెన్), నరైన్, కీమో పాల్, జాన్ కీర్, పొలార్డ్, హూసన్, లోవిమన్, రసెల్, థామస్, ఆంథోనీ, క్యాంప్‌బెల్, కాట్రెల్, హెట్‌మయర్, ఖవిన్ లూయిస్

ధోనీని ఆపిన కోహ్లి!

దిల్లీ: క్రికెట్‌కు గుడ్‌బై చెప్పకుండా మాజీ కెప్టెన్ ధోనీని ప్రస్తుత సారథి కోహ్లినే ఆపాడా..? వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ ఇండియా కారణమా కోహ్లి సస్పెన్షన్ వార్తలు ఔననే అంటున్నాయి. వన్డే ప్రపంచకప్ ముగిసిన వెంటనే వీడ్కోలు పలికే అంశంపై కొందరు సహచరులతో ధోనీ చర్చించాడట. అయితే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఆలోచనను విరమించుకోవాలని కోహ్లి సూచించడంతో ధోనీ వెనక్కి తగ్గినట్లు సమాచారం. "ఇప్పటికిప్పుడు రిటైర్మెంట్ వద్దని కోహ్లి కోరిన తర్వాతే ధోనీ మనసు మార్చుకున్నాడు. ధోనీ టీ20 ప్రపంచకప్ వరకు అందుబాటులో ఉంటే బాగుంటుందని అనుకుంటున్నాడు. రిషబ్ పంత్‌కు గాయమైతే ధోనీని నేరుగా జట్టులోకి తీసుకోవచ్చన్నది కోహ్లి ఆలోచన" అని కోహ్లి సన్నిహిత వర్గాలు తెలిపాయి.

విరాటే నం.1

దుబాయ్: టీమ్ ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్ నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. టెస్టు బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో కోహ్లి 922 పాయింట్లతో ఆగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కేన్ విలియమ్సన్ (913) ద్వితీయ, పుజారా (881) తృతీయ స్థానాల్లో ఉన్నారు. టెస్టు జట్ల ర్యాంకింగ్స్‌లో టీమ్ఇండియా నంబర్‌వన్‌గా కొనసాగుతుంది. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

ఐసీసీకి సమాచారం ఇవ్వని కుంబ్లే!

దుబాయ్: యూఏఈ టీ20 సూపర్ లీగ్‌కు సంబంధించిన బీసీసీఐ అవినీతి నిరోధక విభాగానికి సమాచారం ఇవ్వని టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే ఒప్పందం కుదుర్చుకోవడంపై బీసీసీఐ మిస్సయిం చర్యకుజీ స్పందించింది. బీసీసీ సాంకేతిక కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న కుంబ్లే తమకు బీసీ సమాచారం ఇవ్వలేదని బీసీసీ అంటోంది. యూఏఈ సూపర్ లీగ్‌కు తమకెలాంటి సమాచారం లేదని బీసీసీఐ కూడా పేర్కొంది. భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా జరిగే టీ20 లీగ్‌లో భారత క్రికెటర్లు పాల్గొనేలా బీసీసీఐ అనుమతిస్తే బాగుంటుందని కుంబ్లే వ్యాఖ్యానించడం విశేషం.

సాహాకు పరీక్ష

నేటి నుంచే విండీస్-ఎతో భారత్-ఎ తొలి టెస్టు

నార్త్ సౌండ్ (ఆంటిగ్వా): భుజం గాయం నుంచి కోలుకుని పునరాగమనం చేసిన భారత వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహాకు తొలి పరీక్ష! వెస్టిండీస్-ఎ, భారత్-ఎ మధ్య బుధవారం ఆరంభం కానున్న తొలి అనధికార టెస్టులో సాహా ఆడనున్నాడు. 18 నెలల విరామం తర్వాత ఆతనికిది తొలి ఫస్ట్ క్లాస్ మ్యాచ్. వెస్టిండీస్‌తో టెస్టు జట్టుకు ఎంపికైన సాహా పిటినెస్ నిరూపించుకోవడానికి ఇదే సరైన వేదిక. ఆతనితో పాటు భారత జట్టుకు ఎంపికైన నమన ఓజా కూడా ఈ టెస్టు బరిలో దిగనున్నాడు. ఈ జట్టులో ఆంధ్ర ఆటగాడు కేఎస్ భరత్ కూడా ఉన్నాడు.

టెస్టులూ రంజుగా...

- వస్తోంది ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్
- వన్డేలకు వరల్డ్‌కప్‌లా.. టెస్టులకు ఇది
- 2019-2021 ఎడిషన్ ఆగస్టు 1న ఆరంభం

ఈనాడు క్రీడాదిభాగం

వన్డేల్లో ఎప్పటి నుంచో ప్రపంచకప్ నడుస్తోంది. అత్యంత కొత్త ఫార్మాట్ టీ20లకూ ఓ కప్పు ఉంది. అది ఫార్మాట్, వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న టెస్టు క్రికెట్‌కు మాత్రం ఏ కప్పూ లేదు. ఇప్పుడు ఆ లోటును తీర్చడానికి, ఐదు రోజుల క్రికెట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చడానికి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)ను మొదలుపెడుతోంది ఐసీసీ.

ఒకేసారి సాధ్యమా..?

దీన్ని టెస్టు ప్రపంచకప్ అనుకోవచ్చు. అయితే నాలుగేళ్లకోసారి వచ్చే వన్డే ప్రపంచకప్‌లా ఏ నెలన్నరలోనో ముగిసేది కాదిది. ఆరంభ ఛాంపియన్‌షిప్ 2019 ఆగస్టు 1 నుంచి జూన్ 2021 వరకు రెండేళ్ల పాటు సాగుతుంది.

దీని ఉద్దేశమేంటి?

క్రికెట్ ప్రేమికులను విపరీతంగా ఆకర్షిస్తున్న టీ20 క్రికెట్ మ్యాచ్‌ల సంఖ్య బాగా పెరిగిపోతోంది. దీంతో పాటు, వన్డేలకు కూడా ప్రపంచకప్ ఉంది. ఈ నేపథ్యంలో టెస్టులకూ ఓ ఛాంపియన్ ఉండాలన్న ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. ద్వైపాక్షిక సిరీస్‌లు నిస్సారంగా మారి.. టెస్టు క్రికెట్ ఉళ్కోతున్న నేపథ్యంలో.. ప్రతి సిరీస్‌కు ఓ విలువ ఉండేందుకు ప్రతి మ్యాచ్‌నూ మరింత ఆర్థవంతంగా, మరింత రసవత్తరంగా మార్చాలన్న ప్రణాళికలో భాగంగానే ఈ ఛాంపియన్‌షిప్. చిన్న జట్లుతో సిరీస్ కదా అని పెద్ద జట్లు తేలిగ్గా తీసుకునే వీలుండదు. ఇష్టానుసారం రద్దు చేసుకునే అవకాశం కూడా ఉండదు. అన్ని జట్లకు ప్రతి సిరీస్ ముఖ్యమైంది. తేలిగ్గా తీసుకుంటే టైటిల్ రేసులో వెనకబడినట్లే.

ఎలా సాగుతుంది?

టాప్-9 ర్యాంకుల్లో ఉన్న టెస్టు జట్లు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో పోటీపడతాయి. ప్రతి జట్టు రెండేళ్ల కాలంలో ఇంట బయట (3+3) ప్రాతిపదికన పరస్పర అంగీకారంతో కనీసం ఆరు సిరీస్‌లు ఆడుతుంది. అంటే ప్రతి జట్టు మిగతా ఎనిమిది జట్లతో అరిడితో తలపడుతుందన్నమాట. కాబట్టి ఇది పూర్తిగా రౌండ్ రాబిన్ లీగ్ కాదు. ప్రతి సిరీస్‌లో రెండు నుంచి ఐదు మ్యాచ్‌లు ఉంటాయి. కాబట్టి ఛాంపియన్‌షిప్‌లో అన్ని జట్లు సమానంగా మ్యాచ్‌లు ఆడవు.

పాయింట్లు ఇలా..

మ్యాచ్‌ల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి సిరీస్‌కూ 120 పాయింట్లు కేటాయిస్తారు. ప్రతి మ్యాచ్‌కూ సమానంగా పాయింట్లు ఉంటాయి. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరిగే టెస్టుకు 60 పాయింట్లు ఇస్తారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగే టెస్టు మ్యాచ్‌కు 24 పాయింట్లు ఇస్తారు. గెలిచిన జట్టు ఆ మ్యాచ్‌కు కేటాయించిన మొత్తం పాయింట్లు లభిస్తాయి. డ్రా అయితే జట్లకు అందులో మూడో వంతు పాయింట్లు దక్కుతాయి. ఛాంపియన్‌షిప్‌లో ఒక జట్టు గరిష్ఠంగా 720 పాయింట్లు సంపాదించవచ్చన్నమాట. లీగ్ ముగిసేనాటికి అత్యధిక పాయింట్లు సాధించిన తొలి రెండు జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

విమర్శలు ఏమంటున్నారు?

చాలా మంది ఈ టెస్టు ఛాంపియన్‌షిప్‌ను స్వాగతిస్తున్నారు. కానీ సొంతగడ్డపై గెలిచినా, బయట గెలిచినా సమానంగా పాయింట్లు ఇవ్వడం సరికాదని అన్నారు. టాప్ ర్యాంకు జట్లతో ఆడని కొన్ని జట్లకు తేలిగ్గా షెడ్యూల్ ఉందని, సొంతగడ్డపై ఎక్కువ మ్యాచ్‌లు ఆడడం కొన్ని జట్లకు లాభిస్తుందని కూడా వాళ్లు చెబుతున్నారు.

భారత్ ఏ జట్లతో?

వెస్టిండీస్ (2 మ్యాచ్‌లు, బయట), దక్షిణాఫ్రికా (3, ఇంట), బంగ్లాదేశ్ (2, ఇంట), న్యూజిలాండ్ (2, బయట), ఆస్ట్రేలియా (4, బయట), ఇంగ్లాండ్ (5, ఇంట) జట్లతో భారత్ సిరీస్‌లు ఆడనుంది. డబ్ల్యూటీసీలో భాగంగా టీమ్ఇండియా మొత్తం 18 టెస్టు మ్యాచ్‌లు (సొంతగడ్డపై 10) ఆడుతుంది. టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధికంగా ఇంగ్లాండ్ 22 టెస్టుల్లో పోటీపడుతుంది. అత్యల్పం పాకిస్థాన్ 13 టెస్టులు మాత్రమే ఆడుతుంది. వచ్చే నెల వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌తో ఛాంపియన్‌షిప్‌లో భారత్ పోరాటం ఆరంభమవుతుంది. 2021లో స్వదేశంలో ఇంగ్లాండ్‌తో చివరగా ఐదు టెస్టుల సిరీస్ ఆడుతుంది.

ఫైనల్ ఇలా..

- 2021 జూన్‌లో ఫైనల్ జరుగుతుంది. పాయింట్లలో అగ్రస్థానంలోని రెండు జట్లు టైటిల్ కోసం పోటీపడతాయి.

డబ్ల్యూటీసీతో సంబంధం లేకుండా టెస్టు మ్యాచ్‌లు ఆడవచ్చు. ఆస్ట్రేలియాలో న్యూజిలాండ్, ఇంగ్లాండ్ మధ్య రెండు మ్యాచ్‌ల సిరీస్ అందుకు ఉదాహరణ. ఈ మ్యాచ్‌లు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఉండదు.

సిరీస్‌లో మ్యాచ్‌లు	విజయానికి పాయింట్లు	డ్రైకి పాయింట్లు	డ్రాకు పాయింట్లు
2	60	30	20
3	40	20	13.3
4	30	15	10
5	24	12	8

9

అఫ్గానిస్థాన్, జింబాబ్వే, ఐర్లాండ్ మినహా టెస్టు హోదా దేశాలు (9) ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పోటీలో ఉన్నాయి.

జెర్సీలపై ఆటగాళ్ల పేర్లు, నంబర్లు

దిల్లీ: టెస్టు క్రికెట్ అనగానే.. తెల్లని దుస్తులు వేసుకుని పోరాడే ఆటగాళ్లే కళ్ల ముందు మెదులుతారు. ఆగస్టు 1న ప్రారంభమయ్యే యాషెస్ సమరంలో క్రికెట్ర దుస్తుల్లో మార్పులు గమనించొచ్చు. పరిమిత ఓవర్ల క్రికెట్లో మాదిరిగానే ఆటగాళ్ల జెర్సీల వెనుక వారి పేర్లు నంబర్లు దర్శనమివ్వనున్నాయి. టెస్టు క్రికెట్లో ఈ కొత్త సంప్రదాయానికి యాషెస్ వేదిక కాబోతోంది. నంబర్, పేరు ఉన్న జెర్సీని ధరించిన ఇంగ్లాండ్ కెప్టెన్ రూట్ పొటోను ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ట్విటర్‌లో పోస్టు చేసింది. భారత్, వెస్టిండీస్ సిరీస్‌లోనూ ఆటగాళ్ల పేర్లు, నంబర్లున్న జెర్సీలు ధరించనున్నారు.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Aluginoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00

ప్రొ కబడ్డీలో ఈనాడు

యూపీ × బంగాల్ (రా. 7.30)
టైటాన్స్ × దిల్లీ (రా. 8.30)
(స్టార్ స్పోర్ట్స్)